Vol. I
No. 3

13th February, 1980.
(Wednesday)
24 Magh, 1901 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions ... 127

Matters Under Rule 329:

re : (1) Non-advancement of Loans by the Primary Agriculture Development Banks and Multipurpose Co-operative Societies in the Cyclone affected areas. ... 150

re : (2) Shortage of Kerosene, Diesel Oil, Sugar and Cement in the State ... 160

Laid on the Table of the House ... 163

(1) The A.P. ... Amendment) Bill, 1980 ...

... Municipal Corporations (Amendment) Bill, 1980 ...

... and Municipal Corporations (Amendment) Bill, 1980 ...

Motion of Thanks to the Governor's Address ...

Cover

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : .. Sri D. Kondaiah Chowdary

Panel of Chairmen : 1. Sri A. Eswara Reddy.

2. Smt. M. N. Vijayalakshmi Dev.

3. Sri S. Alwar Dass.

4. Sri K. B. Siddayya.

5. Sri S. Sambiah.

6. Sri K. Govinda Rao.

Secretary : .. Sri E. Sadasiva Reddy.

Joint Secretary : .. Sri D. L. Narasimhaiah.

Deputy Secretary : .. Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries : 1. Sri S. Purnananda Sastry.

2. Sri Md. Ghouse Khan.

3. Sri T. L. Balaram.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Third Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Wednesday, the 13th February, 1980.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

Continuation of the President of Yemmiganur Weavers. Co-oprative Sales Society Ltd. in the Post for Third Time

13—

*4627-Q. Sri B. Sriramamurthy (Paravada):—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the A.P. High Court set aside two appeals of State Government in the month of March, 1979 on the orders passed under the State Cooperative Societies Act, enabling Mr. M. S. Sivanna to continue as President of the Yemmiganur Weavers Co-operative Sales Society Limited, for third time; and

(b) if so, whether copies of the orders of the State Government and the relevant extracts of the High Court decision thereon will be placed on the Table of the House?

[illegible] శాఖా మంత్రి (శ్రీ సి. దాసు):—

(ఎ) ఎమ్మిగనూరు నేత పనివారుల సహకార విక్రయ సంఘం [illegible] శ్రీ ఎం.ఎస్. శివన్న రెండు దఫాలకుమించి సంఘపు డైరక్టర్ల బోర్డులో సభ్యునిగా కొనసాగేందుకు లేక ఎన్నికయ్యేందుకు వీలుకల్పిస్తూ జారీచేసిన ఈ క్రింది రెండు ఉత్తరువులను రాష్ట్ర హై కోర్టు కొట్టివేసింది.

1. 15-10-1977 తేదీగల పరిశ్రమల, వాణిజ్య శాఖ ఆర్.టి.నెం.1026 జి.ఓ.

2. 14-10-1977 తేదీగల పరిశ్రమల, వాణిజ్యశాఖ ఎం.ఎస్.నెం.1089 జి.ఓ.

ఈ ఉత్తరువులపై రాష్ట్రప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలును హైకోర్టు 31-8-79 తేదీగల ఉత్తర్వులో [illegible] తోసివేసింది.

* An asterisk before the name indicates confirmation by the Member.

(బి) జి.ఓ అర్.టి.నెం.1026 జి ఓ.ఎం.ఎస్.నెం. 1039 (పతులు మరియు 1978లోని రిట్ పిటిషను నెం.8283పై 17-8-79 తేదీనాటి హైకోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు సభాసమక్షంలో ఉంచబడ్డాయి.

Government Of Andhra Pradesh

Abstract

Handloom Industry-Exemption from section 21-C of the Andhra Pradesh Cooperative Societies Act, (Andhra Pradesh Act 7 of 1964) to the Yemmiganur Weavers' Cooperative Production and Sales Society Limited, Yemmiganur - Orders - Issued.

Industries & Commerce (HL) Department

G. O. Rt. No. 1026. Dated: 15-10-1977.

Read:

From the Director of Handlooms & Textiles, Letter Re.No. 20983 77-F1, dated 2-9-1977.

ORDER

The Director of Handlooms and Textiles in his letter read above has recommended for grant of exemption to Sri M.S. Sivanna, the present President of the Yemmiganur Weavers' Cooperative Production and Sales Society Ltd. from the operation of provision of section 21-C of Andhra Pradesh Cooperative Societies Act to enable him to continue in office for a further term. He has given the following reasons in support of his recommendation:-

(a) Yemmiganur weavers, Cooperative Production and Sales Society Ltd., Yemmiganur has been providing employment to 2.500 families of weavers and its annual production turn over is more than one crore of rupees;

(b) The Society has a net work of 47 Sales Depots both within and outside the State;

(c) Sri M.S. Sivanna, the existing President of the Society during his term of Office as President has evinced keen interest in the development of the business of the society and is doing excellent work as President ; and

(d) The continuance of Mr. M.S Sivanna as a member of the Board of as Directors of the Society will help the Society to achieve further progress;

2. The Government have carefully considered the recommondation of Director of the Handlooms & Textiles with reference to the reason sadduced by him and accept the recommendations made by him.

3. Now, therefore in exercise of the powers conferred by section 123 of Andhra Pradesh Cooperative Societies Act, 1964 (Andhra Pradesh Act. No.7 of 1964), the Governor of Andhra Pradesh hereby exempts the Yemmiganur Weavers Cooperative Production and Sales Society Ltd.., Yemmiganur from the operation of the provisions of section 21-C of the said Act so as to enable Sri M S Sivanna, the present President to continue in or to be elected to the office of a member of the Board of Directors of the said Society beyond two terms consecutively, for another term.

S. Narayana,
Deputy Secretary to Government

To,

The Director of Handlooms and Textiles, Hyderabad., Etc,

Government Of Andhra Pradesh
Abstract

Handloom Industry—Yemmiganoor Weavers Cooperative Production and Sales Society Ltd , Yemmiganur- Exemption from Section 21-A (1) (d) of Andhra Pradesh Cooperative Societies Act- Orders- Issued.

Industries & Commerce (HL) Departm nt
G.O. Ms. No. 1039 Dated 14th October 1977

Read again:—

(1) G.O. Ms.No.1098, Ind. & Com dated 30-11-1970.
(2) G.O.Ms. No. 96, Ind. & Com. dated 3-2-1972.
(3) G.O Ms.No. 988, Ind. & Com dated 23-9-1974.

Read also:—

(4) From the Director of Handlooms & Textiles Rc. No.16269/77-Fl, dated 8.7.1977.
(5) From the Director of Handlooms & Textiles Rc-No.16269/77-Fl, dated 12-8-1977.

ORDER

In the references first to third read above, the Government have exempted the Yemmiganur Weavers, Cooperative Production and Sales Society Ltd., Yemmiganur from the operation of rule 24 (1) (c) of the Andhra pradesh Cooperative Societies Rules 1964, for purchase of spare parts and petrol for the Society's lorry and propaganda van from M/s M. G. Bros., and also to have its vehicles served and repaired by M. G. Bros. and also to purchase yarn from Yemmiganur Spinning mills Ltd. The exemption last granted to the said Society has expired by 22-9-1977. In view of this, the Director of Handlooms and Textiles in his letters fourth and fifth read above has recommended for grant

of exemption to the said society for a further period of 3 years from 23-9-1977 to 22-9-1980. The Director of Handlooms & Textiles has given the following reasons in support of his recommendation:—

(a) The Yemmiganoor Weavers' Cooperative Production and Sales Society is only benifitted by its transaction with the Yemmiganur Spinning Mills Ltd, and Rayalaseema Spinning Mills in which its President Sri M.S. Sivanna has got an interest and as such the exemption granted for further period to the said Society will be in the interest of the said Society and not the Yemmiganur Spinning Mills Ltd., Yemmiganur and Rayalaseema Spinning Mills.

(b) Sri M.S. Sivanna who is a partner and General Manager of M/s M.G. Bros., Yemmiganur is financially helping the Yemmiganur Weavers' Cooperative Production and Sales Society Ltd. and is not allowing any benefit to accure to the firm of M/s M.G. Bros., from its transaction in respect of purchase of petrol, diesel oil and servicing of and repairs to the Van and Lorry belonging to the Yemmiganur Weavers Cooperative Production and Sales Society Limited.

2. The Government have carefully considered the recommendation of the Director of Handlooms and Textiles with reference to the reasons adduced by him and accept the recommendation made by him. Now therefore, in exercise of the powers conferred by section 123 of Andhra Pradesh Cooperative Societies Act, 1964, the Governor of Andhra Pradesh hereby exempts the Yemmiganur Weavers Cooperative Production and Sales Society Ltd., Yemmiganur from the provisions of section 21–A (1) (d) of the said Act and the relevant rules made thereunder, so as to enable the said Society to continue its transactions as stated below, thro' Sri M.S.Sivanna, member of the Board of Directors with non-members for a period of three years from the 23rd September, 1977 to the 22nd September, 1980 or till Sri M.S.Sivanna ceases to be a member of its Board of Directors, which ever is earlier:—

(1) to purchase spare parts, petrol, etc., required for lorry and propoganda van of the said Society from M/s M.G. Brothers
(2) to have its vehicles serviced and repaired in the workshop owned and run by M/s M.G. Brothers
(3) to purchase its yarn requirement from M/s Rayalaseema Spinning Mills and Yemmiganur Spinning Mills; and
(4) to transport the goods of the said Society to its various depots in and outside the State to and fro thro, M/s M,G. Brothers Lorry Service.

S. NARAYANA,
Deputy Secretary to Government.

To
The Director of Handlooms and Textiles, Hyderabad, etc.

Extracts of Judgement in W P. No. 3283/78

× × × × ×

It is clear that these two G.Os are in Violent opposition to the basic purposes of the Act. These two impugned G.Os. quote the authority of section 123 which it is necessary to reads : —

> "The Government may, by general or special order and for reasons to be recorded therein exempt any society or any class of societies from any of the provisions of this Act',

The reading of the section shows that this section has nothing to do with the question of disqualifications of the candidates who seek to contest the election to the Managing committee of the society. The Section 123 deals with the exemption that may be granted to a society and not to an individual. But, in the present case what was exempted from in substance is not the society but Mr. Sivanna from the operation of Section 21A read with Rule 24 and 21—C of the A.P.Cooperative Societies Act. This is far from the scope of section 123.

These acts of the Government are hardly calculated to inspire confidence of the people in the democratic functioning. They breed cynicism towards law and legal institutions and make people wonder whether the dictum of Bacon was true when he stated laws are really cobwebs where small flies are caugh and the great break through.

I have, therefore, no hesitation in setting aside the two impugned orders. The writ petition is accordingly allowed with costs.

(శ్రీ పూలసుబ్బయ్య (మార్కాపూర్): - మన కో అపరేటివ్, సొసైటీస్ చట్టములోనే వ్యవసాయదారుగాని అభ్యుదయదారుగాని రెండుదఫాలకు మించి ఉండకూడదని వుంది. ఇక్కడ మూడవదఫా కూడా ప్రభుత్వం జి.ఓ.ఎస్ ద్వారా అనుమతి ఇవ్వడానికి ప్రయత్నించింది. ఇదే సందర్భములో హైకోర్టువారు ప్రభుత్వానికి - స్ట్రిక్చర్స్ అనుగాని - డైరెక్షన్ యిచ్చింది తమ దృష్టికి తీసుకువస్తాను— "These acts of Government are hardly calculated to inspire confidence of the people in the democratic functioning. They breed cynicism towards law and legal institutions and make people wonder whether the dictum of Bacon was true when he stated "Laws are really cobwebs where small flies are caught and the great break through. I have therefore no hesitation in setting aside the two impugned orders. The writ petition is accordingly allowed with costs" ఈ విధంగా చెప్పారు వారు ప్రభుత్వం ఏదయినా చట్టానికి వ్యతిరేకంగా ఎగ్జంప్షన్ యివ్వదలచుకున్నప్పుడు లీగల్ ఎడ్వయిజ్ తీసుకుంటారా, లేదా ? శివన్నగారికి ఒక్కరికే మీరు ఎగ్జంప్షన్ ఇచ్చారా? ఇది ప్రభుత్వం ఫేవరిటిజమ్ చూపుతున్న దనడానికి నిదర్శనం గదా? అని అడుగుతున్నాను.

(శ్రీ సి. దాస్:—ఇందులో ఫేవరిటిజమ్ చూపించింది యేమీ లేదు. మీకు తెలుసు—యీ ఎమ్ప్లియీస్ సొసైటీ చాలా పురాతనమైన సొసైటీ. అసలు

ఎస్టాబ్లిష్ అయి, కౌండ్ లైన్స్‌లో నడుస్తునందువలన-ముందు సోమప్పగారు, తరువాత వారి కుమారుడు శివన్న యీ సొసైటీని కౌండ్ లైన్స్‌లో పెట్టి, మంచి ఉత్పత్తి, విక్రయం జరుగుతున్నందువలన ఆ నాటి ప్రభుత్వం ఇతనికి మైము ఎక్స్టెన్షన్ ఇవ్వడంలో తప్పు లేదనే ఒక ధోరణిలో ఆ విధంగా ఇవ్వడం జరిగింది. దీనిలో రిక్షనింగ్ గాని, మినప్రాప్రియేషన్ గాని, ఎటువంటి లోటుగాని లేనందువలన అతనికి మరొక టర్మ్ ఎక్స్టెన్షన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ పూల సుబ్బయ్య:— నా పాయింట్ ఏమిటంటే-ఇక్కడ హైకోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొని-పొరపాటు జరిగింది, దానిని సరిదిద్దుకుంటాము అని మంత్రిగారి నుండి జవాబు రావడం లేదు. మేము చేసింది కరెక్ట్ అని వారి నుండి జవాబు వస్తున్నది. దీనినిబట్టి చూస్తే వారు ఫేవరిటిజమ్ పైనే ఎక్కువ మక్కువ చూపుతున్నట్లుగా వుంది. జరిగింది పొరపాటు, దానిని సరిదిద్దుకుంటాము. ఉత్తరోత్తరా ఇట్లా జరగకుండా చూస్తాను అనే జవాబు వాళ్ళనుండి రావడం లేదు.....

శ్రీ సి. దాస్ :—ఇది చెడు అభిప్రాయంతో చేసింది కాదు, మంచి అభిప్రాయంతోనే, అక్కడ వారు కౌండ్ లైన్స్‌లో రన్ చేస్తున్నారని ప్రభుత్వానికి తోచిన తరువాతనే, మరొక టర్మ్ వారికి ఎక్స్టెన్షన్ ఇస్తే బాగుంటుందని అనుకుని ఇవ్వడ జరిగింది. వారు లీగల్ పాయింట్ చెబుతున్నారు. ఆ నాడు ఆ ప్రభుత్వం ఆవిధంగా అనుకుని ఇవ్వడం జరిగింది. హైకోర్టు కొట్టి వేసిన తరువాత, ఆ సొసైటీ సెక్రటరీ సుప్రీం కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య:—వారు కిరిగి అదే విధంగా చెబుతున్నారు. ఇవి డెమొక్రటిక్ సంస్థలు, వీటిని మనం ఒక చట్టం పరిధిలోకి తీసుకొచ్చిన తరువాత దానిని ఉల్లంఘిస్తే ప్రజలలో కాన్ఫిడెన్స్ ఎట్లా వస్తుంది? ఇది డెమొక్రటిక్ ఫంక్షనింగ్ అనిపించుకుటుందా?

శ్రీ సి. దాస్:—కో ఆపరేటివ్ సొసైటీస్ యాక్టు 21—సి లోనే ఉన్నది. అందులో వున్న దాని పరికారమే ఎక్స్టెన్షన్ ఇచ్చారు తప్ప వేరే అభిప్రాయంతో కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్సాకెల్) :—చట్టం వున్నప్పుడు జి. ఒ. ద్వారా దానిని ఎక్స్టెన్షన్ యివ్వడం చట్టంలో యిటువంటి మార్పులు చేయడానికి వీలు వుందా? రాష్ట్రంలో మినప్రోప్రియేషన్ జరగని సొసైటీస్ ఇంకేమిలేవా? ఇదొక్కటేనా? దీని కొక్కదానికే యీవిధంగా ఎందుకు ఇవ్వవలసి వచ్చింది?

శ్రీ సి. దాస్:—ఇది రాష్ట్రం మొత్తం మీద చాలా ఉన్నత స్థాయిలో నడుస్తున్నదనేది నిర్వివాదాంశం.

శ్రీ కె. వి. చెన్నమల్లప్ప (రాయదుర్గ్):—అధ్యక్షా, సోమప్పగారు చాలా గౌరవనీయులు. దేశం మొత్తంమీద, పద్మవిభూషన్ బిరుదు పొందినవారు, అటువంటి నాయకునిగల సొసైటీ ఎంతో అభివృద్ధి చెందుతూవుంటే, ఎక్స్టెన్షను ఇవ్వడంలో తప్పులేదని నేను మనవిచేస్తున్నాను. నా మిత్రులు, ప్రభుత్వం తప్పు చేసిందని ఒప్పుకోమని చెబుతున్నారు. అయితే

సోమప్పగారే ఉండాలని, వారే కంటిన్యూ కావాలని వారికి కూడా ఉద్దేశం ఉన్నదని తెలుస్తున్నది. నేను కూడ వివర్ నే. అటువంటి మహానీయుని, నాయకుని పాలనను కించ పరచకుండా, దీనిని విత్ డ్రా చేసుకోవలసిందిగా నేనుకోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య.— నేను శివన్నగారినిగాని, ఎవరినిగాని కించ పరచ దలచుకోలేదు. నా ఉద్దేశం అది కాదు. నా ఉద్దేశమేమంటే — మనమొక చట్టాన్ని పాస్ చేశాము. ఇదొక డెమొక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్ పీపుల్ దీనిపై కాన్‌ఫిడెన్స్ రిపోజ్ చేస్తున్నారు. ఎంత పెద్దవారయినప్పటికి, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని చట్టాన్ని ఉల్లంఘించేవిధంగా చేస్తే, యీ డెమొక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ప్రజలకు కాన్‌ఫిడెన్స్ పోతుంది, ప్రభుత్వం ఎందుకని తిరిగి ఆలోచించలేదని అడుగుతున్నాను.

శ్రీ సి. దాస్:—ఇన్‌స్టిట్యూషన్స్ వాటిని నడిపే వ్యక్తులపై అధారపడి ఉంటాయి. ఆ అభిప్రాయంతోనే అనికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. ఇది ఒక్కటే సొసైటి కాదు, ఐదేవరకు కూడా ఖాదిబోర్డు చైర్మన్‌గా శ్రీరాములు గారికి -ఆపోస్టులో-ప్రదేళ్ళ కాలం ఇవ్వడం జరిగింది.

శ్రీ పూల సుబ్బయ్య:—ఇవాడు యీ చట్టం లేదు.

Irrigation Wells Under Food for Work Programmes.

14—

*4467 Q.- Sri D. Narsaiah (Asifabad) :– Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that the Central Government had directed the State Government not to take up Irrigation wells under Food-for- Work Programme;

(b) whether it is also a fact that all the half completed works have been stopped due to this direction; and

(c) the steps taken by the State Government in this matter ?

పంచాయతీ రాజ్‌శాఖమంత్రి (శ్రీ) ఎం జాగారెడ్డి):—(ఎ) లేదండీ. అయితే గ్రామీణ పేద ప్రజల ప్రయోజనార్థం చిరకాలం మన్నగల సామాజిక ఆస్తులను ఏర్పాటు చేయడమే భారత ప్రభుత్వ విధానమని, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చిన సందర్భాలలో తప్ప, ప్రయోజక పథకాలకు ఆహార ధాన్యాలను సమకూర్చడం తమ విధానం కాదని, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చిన మేరకు ఆహార ధాన్యాలను ఉపయోగించుకొనవచ్చునని కేంద్రం, రాష్ట్రప్రభుత్వానికి తెలియజేసింది.

(బి) ఒక వ్యక్తికిగాని కొందరు వ్యక్తులకుగాని ప్రయోజనం చేకూర్చే సామాజిక పారుదల బావులను, పని ఆహారం కార్యక్రమం క్రింద చేపట్టరాదని స్పష్టీకరణ కోరిన కొన్ని నిర్వహణ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది.

(సి) పనికి ఆహారం కార్యక్రమం క్రింద సామాజిక పారుదల పనులకు సంబంధించిన పనులను చేపట్టడానికి అనుమతి ఇవ్వవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

8-40 a.m

శ్రీ డి. నరసయ్య:— భారత ప్రభుత్వం వారు ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చారా? అందుకు ప్రత్యేకంగా ఎంత రైతులకు ఎలాట్ చేసారు?

శ్రీ ఎం. భాగారెడ్డి :— అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది. ఇంత వరకు పర్మిషన్ రాలేదు. కాబట్టి ప్రత్యేకమైన ఎలాట్ మెంటు జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— అనుమతి కోరినట్లు చెబుతున్నారు. అంతకు పూర్వమే రాష్ట్రంలో కొన్ని చోట్ల పనులు ప్రారంభించారు. కనీసం దీనిని వేరే విధంగా ఏ సబ్సిడీగానో మార్చి పూర్తి చేయడానికి ప్రభుత్వం పూనుకుంటారా?

శ్రీ ఎం. భాగారెడ్డి:— ఏ బ్లాకులలో అయితే ఇటువంటి స్కీములున్నాయో వాటిని డి.పి.ఎ.పి క్రింద కాని బాంకుల లోన్సు క్రింద కాని ఎదో విధంగా వాటిని తీసుకుని పూర్తి చేయాలని కలెక్టర్లకు ప్రాయకం జరిగింది, కర్నూలు కలెక్టరుతో నేను అక్కడకు వెళ్లినప్పుడు మాట్లాడడం జరిగింది. అయనకు చెప్పడం జరిగింది. డి పి.ఎ.పి క్రిందనో వేరే విధంగానో కంప్లీట్ చేయాలని చెప్పాను. కర్నూలు జిల్లాలో వీటిని పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది.

శ్రీ డి. సత్యనారాయణ (పెందుర్తి) :— పనికి–ఆహారం పథకాలు పట్టణ ప్రాంతాలలో అమలు చేయకూడదని కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించారా? వాటిని తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ ఎం. భాగారెడ్డి :— కేంద్ర ప్రభుత్వం పనికి–ఆహారం పథకం రూరల్ ప్రాంతాల అభివృద్ధికై పెట్టడం జరిగింది. చిన్న మునిసిపాలిటీలకు రిలాక్సేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది. దానికి వారు ఒప్పుకోలేదు.

శ్రీ డి. వెంకటరెడ్డి (తాడిపత్రి) :— పంచాయతీ సమితులలో పనికి–ఆహారం పథకం క్రింద రోడ్లు వేసే కార్యక్రమం తలపెట్టారు. అది బాగా నడుస్తున్నది ఇంతలో ఈ కార్యక్రమం నిలుపుదల చేసారు. గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇతర విషయాలు ఏమైనప్పటికి మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం కంటిన్యూ చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని మంత్రి గారిని కోరుతున్నాము. దీని క్రింద తాడిపత్రి వంటి పరిసరాలలో స్కూలు భవనాలకు కూడా ఈ కార్యక్రమం ఉపయోగించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఈ కార్యక్రమం క్లోజ్ చేయలేదు. ఈ మధ్యనే ఒక లక్ష టన్నులు ఎలాట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందది. యటిలైజేషను రావడంలో డిలే అవుతోంది. కలెక్టర్లకు వ్రాసాము. కానన సభ్యులు శ్రద్ధ తీసుకుంటున్నారు. కంటిన్యూ అవుతుంది.

Removal of the Restrictions Imposed by Govt. on Food for Work Programmes.

15—

5402 Q.—Sri K. B. Siddaiah (Puttur):—Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether there is any proposal under consideration of the Government to remove the restrictions imposed by the Government on Food for Work Programme; and

(b) if so, when these restrictions will be removed?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ) ఎం. భాగారెడ్డి):— (ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ) కె బి. సిద్ధయ్య (పుత్తూరు):— పనికి-ఆహారం పథకం చాలా ముఖ్యమైనది. రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలలో ఈ నిబంధనలు తొలగించడానికి చర్య తీసుకుంటారా? ఈ నిబంధనలు ఎందుకు పెట్టవలసి వచ్చింది?

(శ్రీ) ఎం. భాగారెడ్డి :— ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పుడు అంత రెస్పాన్స్ రాలేదు. తరువాత శాసన సభ్యులు ఈ కార్యక్రమంలో శ్రద్ధ తీసుకున్నందువల్ల పెద్ద రెస్పాన్స్ వచ్చి చాలా కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటి వరకు 894 వేల టన్నుల బియ్యం, గోధుమలు ఎలాట్ అయినవి. మహబూబ్‌నగర్, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో చాలా పనులు చేపట్టడం జరిగింది. రోడ్లు పనులు తీసుకున్నారు. ఎస్టిమేట్ అయినది. తీసుకున్న చోట అప్‌గ్రేడ్ చేయడం, కల్వర్టులు కట్టవలసిన చోట్ల పూర్తి అయిన తరువాత, క్రొత్త వర్క్స్ తీసుకోవాలి. వర్క్ డన్ బట్ నాట్ పెయిడ్ కూడా చాలా ఉంది. కేంద్ర ప్రభుత్వం క్రొత్త వర్క్స్ తీసుకోవద్దని నిర్బంధం పెట్టలేదు. ఇదంతా కంప్లీటైన తరువాత మరం కోరిన ఎలాట్‌మెంట్ మనకు వస్తే నిబంధనలను తొలగిస్తాం.

(శ్రీ) ఎన్. ఎస్ ఎన్. రెడ్డి (విశాఖపట్నం-II) :— పనికి-ఆహార పథకం క్రింద ఆహార ధాన్యాలు దుర్వినియోగమైన మాట వాస్తవమా? ఈ దుర్వినియోగం జరుగకుండా ఉండడానికి కంట్రాక్టర్లను వ్యవహరించకుండా డైరక్ట్‌గా పనులు మెంటు ఏజెన్సీ ద్వారా సరఫరా చేసామని ఇందిరా గాంధీ గారు ప్రకటన చేసారు కనుక ఈ మేరకు సూచనలు వచ్చాయా?

శ్రీ ఎం. భాగారెడ్డి :—దుర్వినియోగమైన కేసులు గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెస్తే తప్పకుండా ఇంక్వైరీ చేయిస్తాం దుర్వినియోగమైనప్పుడు ఇంక్వైరీ చేయించవలసిందే. ఇది కంప్లీట్ గ్రాంటుగా వస్తుంది. ఔట్ లైడ్ ది ప్లాన్ వస్తుంది. ఎంత ఎక్కువ తీసుకున్నప్పటికి ప్లాన్‌లో డిడక్షన్ లేదు. అందువల్ల దీనిని ఎక్కువగా ఎక్కువ ఉపయోగించుకుని మ్యూరబుల్ ఎసెట్స్ క్రియేట్ చేసుకోడానికి ప్రయత్నం చేయాలి. శాసన సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ఎక్కువగా సహకరిస్తున్నారు. కనుక ఈ కార్యక్రమం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

8.50 a.m. శ్రీ కె. ఎల్. దొరైస్వామి నాయుడు (కుప్పం): వనికి ఆహారం పథకం క్రింద వచ్చిన డబ్బును సరియోగమైనట్లు కేటర్స్‌లో [illegible] లలో ఈ పథకాన్ని కేంద్రము నిలిపివేసే అనుమానం వున్నదా?

(ప్రశ్నలు వేయడానికి చాలమంది గౌరవ సభ్యులు లేచి నిలబడిరి.)

మిస్టర్ స్పీకర్:— ఇది ముఖ్యమైన అంశము కనుక మంత్రిగారు అంగీకరిస్తే అర్ధగంట చర్చకు అవకాశము యిస్తాను. I will put an end to this matter at this stage. We will have half an hour discussion on this matter.

Distribution of Endowment Lands to the Landless Poor

16—

4527 Q. Sri B. Ramasubba Reddy (Kanigiri):— Will the Minister for Endowments be pleased to state:

(a) whether the Government are considering to distribute the endowment lands to the landless poor;

(b) if so, the extent of land available for this purpose; and

(c) whether the present tenants would be given preference in the distribution of the Endowment lands?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ వి. వి. చౌదరి):—(ఎ) లేదండి.
(బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ ఏరటాల సత్యనారాయణ (రేపల్లె):—ప్రతిపాదన లేదంటున్నారు. ఇంతకు ముందున్న దేవాదాయ మంత్రి వెంకటనారాయణగారు ఈ శాసన సభా వేదిక పైనే పెద్దవారి చేతిలో వున్న భూములను తీసుకొని భూములు లేనివారికి యిస్తామని వాగ్దానము చేశారు. కాని ఇపుడు ఈ మంత్రిగారు లేదంటున్నారు అసలు ఈ ప్రతిపాదన ఆలోచన లేదా? నిర్ణయం కాలేదా? ప్రతిపాదన లేకపోతే దీన్ని గురించి ఎలోచించి భూములు లేని పేదవారికి యివ్వడానికి నిర్ణయం తీసుకొంటారా?

శ్రీ వి. వి. చౌదరి.—ఈ ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో వుంది. గత సంవత్సరం కలెక్టర్ సమావేశములో ఈ విషయం గురించి చర్చించి ఒక స్కీమును తయారు చేయాలని చెప్పడం జరిగింది. అందులో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో ఏడు మంది సభ్యులు వున్నారు. వారు 8-7-79న సమావేశమై క్షుణ్ణంగా చర్చించి వారు ఇచ్చిన అభిప్రాయము యిది. Unless the temple lands are withdrawn from the purview of Tenancy Act, the Act of which has been prepared and sent to the Government of India for their prior concurrence and enacting into law, it will not be possible to take any further action in the matter. ఆ కమిటీ అభిప్రాయాన్ని ఇండియా గవర్నమెంట్ కన్‌కరెన్స్‌కి వ్రాయడం జరిగింది. అది వచ్చిన తరువాత యివ్వడానికి ఏర్పాటు జరుగుతుంది.

(శ్రీ కె. ధనరాజు (అచంట):—ఒక ప్రక్క లాండ్ సీలింగ్ ఆక్టు వుండి ఒక్కొక్కరి చేతులలో 30, 40 ఎకరాల భూమి వుండి, 5, 6 బస్తాల కౌలు వైన వుంటున్నాయి. వారినుంచి ఈ భూములను తీసుకొని నిరుపేదవైన అన్ వున్న పేదవారికి 1, 2 ఎకరాలు చొప్పు యిస్తారా? 2, 3 ఎకరాలు సాగు చేస్తున్న పేదవారికి క్రమబద్ధీకరించి వారి స్వాధీనం చేస్తామని ప్రకటించారు అది ఇపుడు అమలులో వున్నదా?

(శ్రీ పి వి చౌదరి — చిన్న చిన్న కమతాలు వున్నవారు కౌలుకు చేస్తున్నపుడు వారికి ఈ భూములను యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు ముందుకు వస్తే వేలం పెట్టకుండా వారికే యిన్‌స్టాల్‌మెంట్ బేసిస్ పైన డబ్బు తీసుకొని వారికి యిచ్చే కార్యక్రమం అమలులో వుంది.

(శ్రీ సిపాచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) - ప్రభుత్వ అంచనాల ప్రకారం చాల ప్రాంతాలలో దేవాదాయ భూములు సన్నకారు, చిన్నకారు రైతులు కౌలుదారులుగా వున్నచోట వారి చేతులలోనే వున్నాయి. కొన్ని ప్రాంతాలలో పెద్ద భూస్వాములు కౌలుదారులుగా వున్నపుడు వారినుంచి భూములను తీసుకొని వేలం వేయకుండా 5 ఎకరాల లోపు చాగాణి కాని 10 ఎకరాల మెట్ట కాని అయితే వారిని పట్టాదారులుగా చేసి కన్వెషన్ రేట్ల మీద వారికి యిచ్చి, డబ్బు వాయిదాల పద్ధతిలో తీసుకొంటామని పాలసీ చెబుతున్నారు. కాని ఆచరణలో అసిస్టెంటు కమీషనర్లు ఎక్కడికక్కడ వేలము వేస్తున్నారు. మంత్రిగారు స్టేయిస్తున్నారు తప్ప సహజంగా అట్లా జరుగుతున్నది. సన్నకారు, చిన్నకారు కౌలుదారులకు ఆచరణలో ఉపయోగం లేకుండా పోతున్నది. స్పష్టముగా ఏరూపములో ప్రకటిస్తారు శాశ్వత పరిష్కారం కొరకు ?

(శ్రీ పి. వి. చౌదరి:—చిన్నకారు, సన్నకారు రైతులు కౌలుదారులుగా ఉన్నవారికి భూములు యివ్వడానికి నిర్ణయం తీసుకొన్నాము. అసిస్టెంట్ కమీషనర్స్ ఇంకొక విధంగా ఏమైనా చేస్తూంటే ప్రభుత్వ దృష్టికి వస్తే సవరించడానికి ఏమాత్రం అనుమానించడం లేదు. ఆ విధంగా మా సిబ్బంది అందరకూ ఆదేశాలు యివ్వడానికి ప్రయత్నం చేస్తాము పెద్దవారి చేతులలో వున్న భూములను వేలం వేస్తున్నాం. సన్నకారు, చిన్నకారు రైతులు కౌలుదారులుగా వుంటే వారికి ఆక్షన్ వేయకుండా యిచ్చే ఏర్పాటు చేస్తున్నాం.

(శ్రీ జి మల్లికార్జునరావు (గురజాల):—వీకర్ సెక్షన్స్ హౌస్ సైట్స్ కోసము దేవాదాయ భూముల అక్విజిషన్ పెట్టి వున్నారు. హౌస్ సైట్స్ క్రింద యివ్వడానికి నిర్ణయం తీసుకొంటామని చెబుతున్నారు కాని నిర్ణయం తీసుకొనలేదు. వెంటనే నిర్ణయం తీసుకొని వీకర్ సెక్షన్స్‌కి హౌస్ సైట్స్ క్రింద యిస్తారా?

(శ్రీ పి. వి. చౌదరి:— ఎక్కడైనా దేవాదాయ భూములను హౌస్ సైట్స్‌కి అక్వైర్ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటే మేము అంగీకరిస్తాము.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—మంత్రిగారు సుప్రీమ్ కోర్టుకు రిఫర్ చేశామన్నారు. ఇపుడు వేలము వేస్తున్నారు కొన్ని గ్రామాలలో. ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు సన్నకారు, చిన్నకారు రైతులయిన కౌలు దారులకు ఖరీదుకు ఇస్తారా? వేలము పెడితే పెద్దవారు ఎక్కువ పాట పాడడానికి ముందుకు రావచ్చు. అందువల్ల ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ఇస్తారా?

శ్రీ పి వి. చౌదరి:—సుప్రీమ్ కోర్టు కాదు. కేంద్ర ప్రభుత్వ కన్‌కరెన్స్‌కి పంపబడింది. ఆక్షన్ చేయడం లేదని యిదివరకే మనవిచేశాము. సన్నకారు రైతుల స్వాధీనంలోవున్న కౌలు భూమిని వారికి యివ్వడానికే ఏర్పాటు చేస్తున్నాం.

9-00 a.m.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:—ప్రశ్నలో దేవాదాయ భూములను భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని వుంటే లేదు అన్నారు తరువాత ప్రశ్న వేస్తే పరిశీలనలో వుంది అన్నారు. మళ్లీ ప్రశ్న వేస్తే ప్రజలకు యిస్తామన్నారు. మంత్రిగారి ఒక సమాధానం తరువాత రెండవ సమాధానం ఈ విధంగా వుంది. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదాయ భూములను తంతరాలనుండి సేద్యం చేసుకుంటున్న పేద ప్రజలకు బలహీనవర్గాల వారికి వెంటనే పట్టాలు యివ్వడానికి పూనుకుంటుందా? రెండవది బేదఖలు చేయకుండా ప్రభుత్వం ఆదేశాలు యిస్తుందా?

శ్రీ పి. వి. చౌదరి:—అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రశ్నను చక్కగా అర్థం చేసుకోలేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ దేవాదాయ భూములను పేదవారికి ఉచితంగా యిస్తుందా అంటే లేదు. ఏదైనా చిన్నకారు సన్నకారు రైతులు కౌలుదారులుగా వుంటే వేలం వేయకుండా ప్రభుత్వం నిర్ణయించినటువంటి రేటుతో యిచ్చి యిన్‌స్టాలుమెంటు బేసిస్ మీద తీసుకుంటుంది అనే నిర్ణయం అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— మేము ఆక్షను చేయమని నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. దాని కాపి సభ ముందు పెడతారా?

మిన్టరు స్పీకరు:—పెద్ద పెద్ద కౌలుదారులు వుంటే వేలం వేస్తాం, చిన్న చిన్న కౌలుదార్లు వుంటే కంటిన్యూ చేస్తు యిన్‌స్టాల్‌మెంట్ బేసిస్ మీద తీసుకుంటామని చెబుతున్నారు.

శ్రీ కె. గోవిందరావు:—వారు చేసినటువంటి నిర్ణయం ఏదైనా వుంటే అది టేబులుమీద పెట్టడం ఒకటి, రెండవది, చిన్నరైతులు సాగు చేసుకునే దానిని ఎటువంటి ఆక్షను చేయమని కేటగారికల్‌గా స్టేటుమెంటు చేయమని కోరుతున్నాను.

శ్రీ వి. పి. చౌదరి :— నేను యిదివరకు రెండు మూడుసార్లు ఆ విషయాన్ని స్పష్టంగా మనవి చేశాను. ఈ దినం మరల మనవి చేస్తాను. ఎవరైతే చిన్నకారు సన్నకారు రైతులు దేవాదాయ భూముల కౌలుదారులుగా చేస్తు వుంటారో వారు ముందుకు వచ్చి పట్టా యిచ్చేదానికి విక్రయం చేసేదానికి కోరితే తప్పకుండా యివ్వడానికి ప్రభుత్వ నిర్ణయమని యీ దినం కూడ మనవి చేస్తున్నాను.

(శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారితో ఎవరికి అభిప్రాయభేదం లేదు. దేవాదాయ ధర్మాదాయ భూములు ల్ ఎకరాల నూగాణి, పది ఎకరాల మెట్ట అనే నిర్వచనం దృష్టిలో పెట్టుకొని ఉన్న కౌలుదారులను తొలగించి వేలం వేయకూడదని ఆదేశాలు కమీషనరుగారికి యిచ్చారా? ఇదివరకు కూడా స్టేటు మెంటు యిచ్చారు మీరు యిచ్చిన తరువాత ఆక్షను చేశారు. ఈ ద్వంద్వ పరిపాలన విధానం మంచిది కాదు. మంత్రిగారు ఖచ్చితమైనటువంటి పాలసీ నిర్ణయం తీసుకుంటే దానిని టేబులు మీద పెట్టిస్తారా?

(శ్రీ వి. పి. చౌదరి: —ఎక్కడైనా ఆ విధంగా ప్రభుత్వం చెప్పినటువంటి నిర్ణయానికి వ్యతిరేకంగా జరిగి వుంటే ఆ విధంగా అమలు జరుపుమని ఆదేశాలు యివ్వబడుతాయి.

(శ్రీ పి. సుబ్బయ్య:--కర్నూలు జిల్లాకో నందికొట్కూరు తాలూకాలో 15 ఎకరాల భూమిని సాగుచేసుకు టున్న పేద రైతులను కాదని వేలం వేయడం ద్వారా వారు బేదఖలు చేయబడ్డారు. వారి భూమి పోయింది రాష్ట్రములో యిట్లా చాలా జరిగినవి. అందువల్ల యిన్ క్వైరీని యిస్తే ఆ యిన్ క్వైరీని కాపీని టేబులు మీద పెట్టిస్తారా?

మిస్టరు స్పీకరు:—ఆ ఉత్తర్వులను టెబులు మీద పెట్టించండి.

(శ్రీ పి. వి. చౌదరి:— మంచిది.

Starting of Private Engineering College at Vakadu

17—

*5592-Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Venkatagiri):— Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether a Private Engineering College has been started at Vidyanagar (Vakadu) in Nellore district in 1979,

(b) whether the State Government have permitted the management of the said college to collect Rs. 30,000 for admission of each student ; and

(c) whether the said college has been affiliated to Sri Venkateshwara University ?

సాంకేతిక, భారతీయ వైద్యశాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి):—

(ఎ) అవునండి.

(బి) లేదండి.

(సి) అవునండి.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, బి. లేదండి అన్నారు. కాని ఆ యిన్ స్టిట్యూట్ మేనేజ్ మెంటు 30 వేలు సివిల్ ఇంజనీరింగు సీటు యివ్వడానికి కలెక్ట్ చేస్తున్నారు, అందులో 20 వేలు వైట్, 10 వేలు బ్లాకు. అంటే 20 వేలు బ్యాంకులో కట్టమన్నారు. పదివేలు చేతికి యివ్వమంటారు.

రసీదు కూడ లేదు. 80 వేలకు సివిల్ ఇంజనీరింగు సీటు అమ్ముకున్నారు. అంతే గాక అప్లికేషను ఫారం 11 రూపాయలు, దానిని దాఖలు చేయడానికి వంద చిల్లర అవుతుందని చెబుతున్నారు. ఇది న్యాయమా ? ఆ ప్రైవేటు మేనేజ్ మెంటును తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా ? దాని మేనేజ్ మెంటు ఎవరిది ? కరస్పాండెంటు ఎవరు ? రెవిన్యూ మినిష్టరుగారి సోదరుడు అనేది యథార్థమా ? శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి వుండేప్పుడు ఎందుకు వేంకటేశ్వర యూనివర్శిటికి ఎఫిలియేట్ చేశారు ?

శ్రీ టి. హయగ్రీవాచారి:— శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటికి నాగార్జున ఇంజనీరింగు కాలేజి, కాకినాడ కాలేజి, అనంతపురం కాలేజి తప్ప మిగతావి ఎఫిలియేట్ చేయడానికి యు.జి.సి. ఒప్పుకోలేదు. మొట్టమొదట శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి ఏర్పాటు చేసినప్పుడు రాష్ట్రీకరణలో ఎన్ని ఇంజనీరింగు కాలేజీలైతే వున్నాయో వాటి అన్నింటిని దానికి ఎఫిలియేట్ చేయా నుకున్నాము గాని దానికి యు.జి.సి. ఒప్పుకోకపోవడం వల్ల ఆ మూడింటికి తప్ప మిగతా వాటిని ఆపడం అయింది. ఇంజనీరింగు కాలేజి వరంగల్ లో వుంచే హెడ్ క్వార్టర్సును యిక్కడకు మార్చడం జరిగింది. యాక్టు మార్చిన సంగతి సభ్యులకు తెలుసు. ఇక్కడి ఇంజనీరింగు కాలేజిని ఉస్మానియా యూనివర్శిటికి, వైజాగ్ లోది ఆంధ్ర యూనివర్శిటికి తిరుపతి ఇంజనీరింగు కాలేజిని వేంకటేశ్వర యూనివర్శిటికిందకు తేవడం జరిగింది. ఆ ప్రాంతాల్లో ప్రైవేటు కాలేజీలు వస్తే వాటికే ఆఫిలియేట్ చేయడం వుంటుంది. 50 వేలు 20 వేలు తీసుకునే విషయం నాకు తెలియదు. కేపిటేషను తీసుకోవద్దని, ఆ విధంగా పర్మిషను యిచ్చాము. అన్ని విషయాలు గురించి రిపోర్టు చూచుకున్న తరువాత సిండికేటు నుండి యివ్వమని పర్మిషను యిచ్చాము, కొంతవరకు ఫీజు తీసుకుంటున్నారు. డొనేషన్సు ప్రభుత్వం నుండి తీసుకుంటున్నారు. ప్రభుత్వం డొనేషన్సుతో కాలేజీలు పెడితే తప్పు కాదు. ఎఫిలియేషన్సు తిరుపతి యూనివర్శిటికి వుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— చాలా ఆశ్చర్యంగా వుంది. మన మంత్రిగారికి 80 వేలు తీసుకునే సంగతి తెలియకపోవుంటున్నారు. అసెంబ్లీలో ఆ మాట చెప్పితీరాలి. 80 వేలు తీసుకున్న సంగతి నేను రుజువు చేస్తాను. మీరు ఏమి చేస్తారు ? వెంటనే ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకుంటుందా ? ఇంతకు ముందు పాలసీ డిసిషను వెంకట్రామారెడ్డిగారు ప్రకటించి వున్నారు. బలవంతంగా అడ్మిషనుకు డబ్బు వసూలు చేస్తే రికగ్నిషను రద్దు చేస్తామని, ఇప్పుడు ఇన్ స్టిట్యూషను రికగ్నిషను రద్దు చేయమని చెప్పడం లేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా లేదా ? నేను రుజువు చేయడానికి సిద్ధంగా వున్నాను. కరస్పాండెంటు ఎవరు ? రెవిన్యూ మినిస్టరుగారి సోదరుడిగా వుండి యీ విధంగా డిమాండు చేసి 80 వేలు తీసుకుంటుంటే, అప్లికేషను ఫారం 11 రూపాయలకు అమ్ముకుంటే 110 రూపాయలు దాఖలు చేయడానికి వసూలు చేస్తూ వుంటే వూరుకోవలసిందేనా ? వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా ? శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటికి స్టేట్ వైడ్ జ్యూరిసిడిక్షను వుంది. ప్రభుత్వ కళాశాలన్నింటిని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటికి బదలీ చేశారు. ఒక

ఒక యూనివర్శిటి నడిపే ఇంజనీరింగు కాలేజీలు తప్ప యీ ప్రయివేట్ కాలేజీ దోపిడి చేయడానికి కేవలం అమ్ముకునేదానికి ఎటాచ్ చేశారు. పోతే యిక్కడ రిజర్వేషను పాటించారా ? హరిజనులకు గిరిజనులకు మెనుకబడినవారికి ఎన్ని సీట్లు ఇచ్చారు ? మెరిట్ కు ప్రాధాన్యత యిచ్చారా లేదా ?

శ్రీ టి హయగ్రీవాచారి:— హరిజన ఉద్ధారక సమితి, వాకాడు అనే ఒక సంస్థ వుంది. ఆ సంస్థ పక్షాన ఇంజనీరింగు కాలేజీకోరకు తిరుపతి యూనివర్శిటికి ఆప్లికేషను పెట్టడం ఆది ప్రభుత్వాన్ని కోరడం, ప్రభుత్వం యూనివర్శిటి కండిషన్సు పూర్తి అయిన ప్రకారం యివ్వడం జరిగింది. వర్మనాభ రెడ్డిగారు దానికి ప్రసిడెంటు. వారు రెవిన్యూ మినిష్టరు అన్నగారో తమ్ముడో నాకు తెలియదు. టెక్నలాజికల్ యూనివర్శిటి ఎఫిలియేషనుకు సంబంధించి మూడు కాలేజీలకు తప్ప మిగతావాటికి యు. జి. పి. ఒప్పుకోలేదు.

అయితే దానికి ఈ మూడు కాలేజీలు మాత్రమే ఉండాలి. వాటికి వీటికి 9.10 a.m.
సంబంధం ఉంది. అని చెబితే దాని ఎప్లియేషనుకు వారు ఒప్పుకున్నారు మిగతా యూనివర్సిటీల క్రిందనే యూనివర్శిటి కాలేజీలు ఉన్నాయి ఆ ప్రాంతంలో పర్వడ్డ ప్రయివేటు కాలేజీలు ఆ ప్రాంతం క్రింద ఉన్నాయి. సిదార్ధ ఇంజనీరింగు కాలేజీ ఆంధ్రా యూనివర్శిటి క్రింద ఉంది. ఇప్పుడు నాగార్జున యూనివర్శిటికి వచ్చింది ఇప్పుడు డొనేషన్సు గురి చి ఏమైనా కంప్లియింటు వస్తే పరిశీలిస్తాము కంప్లయింట్స్ లేకుండా నీవు డొనేషను తీసుకున్నావా లేదా అని అడగడం కష్టం. డబ్బు యిచ్చిన వారు ముందుకు రాకుండా ఇంకొకరు వస్తే ఎలాగ? డబ్బు ఇచ్చినవారు ముందుకు రావాలి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ప్రజల రిపర్సింటేటివ్‌గా నేను ఇస్తే తప్పా?

శ్రీ టి. హయగ్రీవాచారి:-గౌరవసభ్యులు ఇచ్చినా పరిశీలిస్తాము.డొనేషను ఇచ్చిన వారు కాని, వారి తల్లిదండ్రులు కాని ఎవరూ ముందుకు రాలేదు. గౌరవ సభ్యులు ఇస్తే ముచ్చటే, దానిని పరిశీలించి ఉచితమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—రిజర్వేషన్సు గురించి చెప్పలేదు.

శ్రీ టి. హయగ్రీవాచారి:—రిజర్వేషన్సు సంగతి లేదు. ప్రయివేటు కాలేజీలలో రిజర్వేషను గురించి విచారించలేదు, ఇంకా రిజర్వేషను పెట్టాలా లేదా అనే నిర్ణయం ఇంతవరకు తీసుకోలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు(ఉదయగిరి): — ఈ సంస్థ పేరు హరిజనోద్ధారక సంఘం కాబట్టి హరిజనులకు రిజర్వేషను ఇవ్వకపోయినా పరువాలేదనుకోండి పేరు వారిది ఉంచి కనుక. ప్రయివేటు ఇంజనీరింగు కళాశాలను మీరు రాష్ట్రంలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు, వారికి మీరు డొనేషను వసూలు చేసే అధికారాన్ని ఇస్తున్నప్పుడు ఈ కళాశాల యాజమన్యం యొక్క పూర్వ చరిత్రను గమనించారా? ఈ యాజమన్యం పైన ఇంతకుముందు కొన్ని ఆరోపణలు ఈ శాసనసభలో చేయడం జరిగింది దాని మీద శాసనసభా కమిటీ విచారించి ఈ యాజమన్యం కొన్ని లక్షల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం

చేసిందనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిందా లేదా? రాకపోతే ఇప్పుడు మేము చెబుతున్నాము కాబట్టి మంత్రిగారు ఇప్పుడు తిరిగి పరిశీలిస్తారా? ఈ నాడు దానికి కరస్పాన్‌డెంటుగా ఉన్న వ్యక్తిపైన ప్రభుత్వం కొన్ని కేసులు పెట్టిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అదేవిధంగా ప్రస్తుతం బిఇడి కళాశాలయొక్క సీట్లను కరస్పాన్‌డెంటుగా 2,500 రూపాయలు చొప్పున అమ్ముతున్న విషయం శాసనసభలో మేమంతా చెప్పిన విషయం గుర్తు ఉందా. ఇప్పుడు మేము చెప్పాము కనుక ఆ కళాశాలను ఆ కరస్పాన్‌డెంటు నుంచి తొలగించి రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం ఇప్పటికైనా నిర్ణయం తీసుకుంటుందా?

శ్రీ టి. హయగ్రీవాచారి: మంచిది, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు పరిశీలిస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న (నోంపేట):— రిజర్వేషన్లు గురించి ఇంకా లేదని అంటున్నారు ఆ ఆలోచన ఎప్పుడు జరుగుతుంది. గవర్నమెంటు అసిస్టెన్సు ఉన్న కాలేజీలకు కూడా ఇది వర్తిస్తుందని చెప్పినప్పుడు ఇంకా ఎందుకు నిర్ణయం తీసుకోలేదు? తొందరగా నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— మంచిది, చూస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న:— మంచిది చూస్తాము అంటే చెడ్డది చూడరా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— మంచి పని కనుక చూస్తాము అన్నాను.

శ్రీ (శ్రీనివాసరావు (నాగార్జునసాగర్):—ఒక సీటుకు 20 వేల రూపాయలు తీసుకొంటున్నారని దానిని రుజువు చేస్తానని ఒక గౌరవసభ్యుడు చెబుతున్నారు. అటువంటప్పుడు ఎందుకు ఎంక్వయిరీ కమిటి వేయడానికి మీరు ఒప్పుకోవడంలేదు? కనీసం ఇప్పుడైనా ఒప్పుకుంటారా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— దీనికి ఎంక్వయిరీ కమిటీ అవసరం లేదు. గౌరవసభ్యులు కరపత్రాలు ఇస్తే తప్పకుండా పరిశీలిస్తాము అని అన్నాను కదా.

శ్రీ పి. శ్రీరామమూర్తి (అమదాలవలస):— రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగు కళాశాలలు చాలడం లేదు కనుక కొత్తవాటిని ప్రభుత్వం పెట్టే పరిస్థితులలో లేదు. కనుక ప్రయివేటు ఇంజనీరింగు కళాశాలలకు పర్మిషను ఇచ్చారు ఇప్పుడు విద్యార్థినుంచి 30 వేల రూపాయలు కాంట్రిబ్యూషను వసూలు చేస్తున్నారు అనడం యదార్థం కాదు. డబ్బు ఉన్నవాడు ఎంతటి దానాలు ఏమైనా 10, 20 వేలు డొనేషను ఇస్తుంటే ఈ సమస్య ఎందుకు వస్తుంది? దానికి ఏమైనా ఆక్షేపణ ఉందా? అసలు ఎవరైనా డొనేషన్లు ఇస్తే దానిని అంగీకరించడానికి వీలుంటుందా, లేదా?

శ్రీ టి హయగ్రీవాచారి:—గవర్నమెంటు కళాశాలకు కూడా ఎవరైనా విరాళంగా బిల్డింగులు కట్టిస్తాను, అన్నా, డబ్బు ఇస్తాము అన్నా తీసుకోవడం జరుగుతుంది విరాళాలు అనేకమంది ఇస్తూ ఉంటారు. వాటిని తప్పకుండా స్వీకరిస్తూ ఉంటారు.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి:—ఈ ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలు ఏవైతే పెట్టారో అవి ఈ రకంగా కాపిటేషన్ ఫీజు అబ్నార్మల్‌గా వసూలు చేస్తున్నారు. ఇది బాగోలేదని వనికిరాదని పెద్ద ఉద్యమం నడిపించడం జరిగింది. ఇది సామాన్యమైన చిన్న విషయంగా తీసుకొనడానికి వీలులేదు. కాబట్టి దీనిమీద అరగంట డిస్కషనుకు అవకాశం ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

మిస్టరు స్పీకరు:—గవర్నరు స్పీచ్‌మీద డిస్కషనుకు 4 రోజులు ఉంది, బడ్జెటులో డిస్కషనుకు 6 రోజులు వైసు ఉంది. ఆ తరువాత ఎడ్యుకేషను డిమాండు ఉంది, టెక్నికల్ ఎడ్యుకేషను డిమాండు ఉంది. మీరు అప్పుడు హైలైట్ చేయండి. sessions, if it is necessary, we will consider.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి:—ఇప్పుడు ఈ ప్రశ్న వచ్చింది కనుక దీనిని అడుగ వలసి వచ్చింది. లేదు కంటిన్యూ చేద్దామంటే నాకు ఆభ్యంతరం లేదు. But we may not be able to do justice.

మిస్టరు స్పీకరు:—గవర్నరు స్పీచ్‌మీద డిస్కషనుకు 4 రోజులు ఉంది. బడ్జెటులో డిస్కషనుకు 6 రోజులు వైసు ఉంది. తరువాత డిమాండ్సుమీద డిస్కషన్సు ఉన్నాయి అప్పుడు మీరు చెప్పండి. అప్పుడు స్పెసిఫిక్‌గా జవాబు లేకపోతే మళ్ళ డిస్కషను గురించి ఆలోచిద్దాము.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి:—మీ సలహాకు కృతజ్ఞుడను. ఇందాకపు డ్‌ఫర్ వర్కు మీద అర గంట చర్చకు ఆలోచన చేస్తామని అన్నారు. ఇది కూడా రాష్ట్రం మొత్తంమీద చెలరేగిన సమస్య. కాబట్టి మీరు ఆలోచన చేయండి. In view of its importance, I leave it to you. నేను ఒక ఉత్తరం వ్రాసాను. అది ఎంతవరకు బాగుందో మీరు దయచేసి చూడండి

Sri M. Venkaiah Naidu: —The entire student community went on strike for three months losing their studies. దానిని తేలికగా తీసుకోంటే ఎలాగా?

మిస్టరు స్పీకరు:—మీరు ఎందుకు అలాగ అనుకుంటున్నారు? ఇప్పుడు డిస్కషనుకు 4 రోజులు వ్యవధి ఉంది. తరువాత బడ్జెటుమీద జనరల్ డిస్కషను ఉంది. అప్పుడు మీరు చెప్పండి. అప్పుడు స్పెసిఫిక్ అన్నరు లేకపోతే డిస్కషను పెట్టుకుందామని చెబుతున్నాను.

(శ్రీ) భాట్టం (శ్రీరామమూర్తి:—మీరు కన్సిడర్ చేయండి. We will give a notice. You kindly consider.

Mr. Speaker: —Yes.

(శ్రీ) పూల సుబ్బయ్య:—గత శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ఇటువంటి టెక్నికల్ ప్రయివేటు ఇన్‌స్టిట్యూషన్సు విశాఖపట్నం సైన సన్టైయిన్ కావాలి కాబట్టి పరిశీలను ఇచ్చినట్లు చెప్తారు. కాని వీరు చెప్పడంలో ఆవిధంగా చెప్పడం లేదు. దానికి వ్యతిరేకంగా చెబుతున్నారు. వారు చెప్పింది కరెక్టా, వీరు చెప్పింది కరెక్టా? ఇప్పుడు దానిని పరిశుద్ధం తీసుకొని నడిపి రిజర్వేషన్సు ఇస్తారా?

(శ్రీ టి.హయగ్రీవాచారి:---విద్యార్థినుంచి తీసుకునేది కాపిటేషను ఫీజు అంటున్నాము. అటువంటిది తీసుకోవద్దని గవర్నమెంటు ఆర్డరులో చెప్పాము.

Starting of Engineering College at Garividi in Srikakulam District.

18—

*5213-Q.—Sri Ch. Vithal Reddy:—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state

(a) whether it is a fact that the State Government have issued instructions to start an Engineering College at Garividi in Srikakulam District, after examining the feasibility of the same, if so, when it will be started;

(b) whether it is also a fact that the Ferro-Alloys Company, Garividi, has come forward to give financial assistance for the said college; and

(c) if so, whether steps will be taken after receiving the financial assistance?

సాంకేతిక విద్య, భారతీయ వైద్యశాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి): (ఎ) లేదండి.

(బి) గరివిడిలోని శ్రీరామ విద్యాపీఠము మెస్సర్సు ఫెరో అల్లాయిస్ కార్పొరేషను లిమిటెడ్ వారి విద్యా విభాగము ఆ కార్పొరేషను ఎక్జిక్యూటివ్ డైరక్టరే విద్యాపీఠమునకు అధ్యక్షుడుగా వున్నారు, భూమి, భవనాలు, పరికరాలు, ఫర్నిచరు, గ్రంథాలయము వంటి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడానికి, బోధన, బోధనేతర సిబ్బంది జీతాలకు అయ్యే ఖర్చును భరించడాని నిధులను కూడా ఇవ్వడానికి వారు ముందుకు వచ్చారు ప్రభుత్వమునుండి ఎట్టి సహాయము లేకుండా ఇంజనీరింగు కళాశాలను ప్రారంభించడానికి అనుమతి ఇవ్వవలసినదిగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

9.20 a.m. (సి) ఎట్టి ఆర్థిక సహాయాన్ని గాని తీసుకునే ప్రశ్న లేదు. 1980-81 కలలో ఇంజనీరింగు కళాశాలను ప్రారంభించేందుకు విద్యాపీఠాన్ని అనుమతించడానికి సంబంధించిన సాంకేతిక విద్యా శాఖ డైరక్టరుగారి నివేదికను ప్రభుత్వము పరిశీలిస్తున్నది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— ఫెరో ఎల్లాయిస్ట్ కంపెనీ ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది అని చాలా వెనుకబడ్డ ప్రాంతము. గిరిజన ప్రాంతం మీరు ఇతర వాటికి పర్మిషన్ ఇచ్చారు. అప్పుడు స్వయంగా ఆర్థిక సహాయం చేసేందుకు వారు ముందుకు వస్తూ ఉంటే ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేస్తోంది? ఇప్పటికైనా మంత్రిగారు దయచేసి దానికి పర్మిషన్ ఇస్తారా?

శ్రీ టి. హయగ్రీవాచారి — అసలు ఫెరో ఎల్లాయిస్ట్‌ని ప్రోత్సహించింది మేమే. వారు 88 లో ఏర్పాటు చేస్తాము అన్నారు. అందుచేత ఇంకా పర్మిషన్

ఇవ్వలేదు. లేకపోతే ఇదివరకే పర్మిషన్ ఇచ్చేవారము. దానికి పర్మిషన్ తప్పకుండా ఇస్తాము. కావలసినంత టెక్నికల్ సహాయం కూడా ఇస్తాము

(శ్రీ సిహెచ్. శ్యామలరావు — దీనికి సంబంధించి డైరక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఇంజనీరింగు కాలేజి ప్రిన్సిపాలు విశాఖపట్నం రావడం సర్వే చేయడం, స్థలం చూడడం తప్పనిసరిగా ఈ కళాశాల అవసరం అని రిపోర్టు వ్రాయడం జరిగింది. కాని ఇప్పుడు మంత్రిగారు ఇంకా పర్మిషన్ ఇవ్వకపోవడం చాలా విచారకరమైన విషయం. మరి దీనిని తీసుకువెళ్ళి ఎక్కడైనా పెట్టినారా దీనికి స్పష్టంగా సమాధానం కావాలి. పర్మిషన్ ఎందుకు ఇవ్వలేదు?

(శ్రీ టి. హయగ్రీవాచారి — గౌరవనీయ శ్యామలరావుగారు కూడా అప్పుడు వచ్చారు. అది ఎప్పుడో పెడతాము అన్నారు కనుక ఇంతవరకు ఇవ్వ లేదు. పర్మిషన్ తప్పకుండా ఇస్తామని చెబుతున్నాను.

Starting of A Mental Hospital in Rayalaseema

19—

*5479-Q.—Sarvasri G. Mallikharjuna Rao and K.B. Siddaiah: Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether there is any proposal to start a Mental Hospital in Rayalaseema area;

(b) if so, the time by which it will be started;

(c) the location of the hospital?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) :—(ఎ)లేదండీ. (బి) (సి) ఈ ప్రశ్నలకు తావు లేదు.

(శ్రీ కె. బి. సిద్దయ్య:—రాష్ట్రంలో ఎన్ని మెంటల్ హాస్పటల్స్ ఉన్నాయి. రాయలసీమలో ఎన్ని ఉన్నాయి?

(శ్రీ ఎ. మదన్ మోహన్:— రాష్ట్రంలో రెండు మెంటల్ హాస్పటల్స్ ఉన్నాయి. ఒకటి హైదరాబాదులోను, రెండవది విశాఖపట్టణంలోను.

(శ్రీ కె. బి. సిద్దయ్య:—రాయలసీమలో లేదు కాబట్టి అక్కడ ఒకటి పెట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

(శ్రీ ఎ. మదన్ మోహన్:—రాయలసీమలో పెట్టే ఆలోచన లేదు. అక్కడ పిచ్చివారు లేరు.

(శ్రీ గౌతు లచ్చన్న:—పిచ్చివారు లేరని అంటున్నారు, మంత్రిగారు సర్వే చేయించారా?

(శ్రీ ఎ. మదన్ మోహన్:—ఇప్పుడు వారు అడుగుతున్నారు కనుక సందేహంగా ఉంది, చూస్తాము.

Providing of Well Furnished Rent-free Quarters to the R.M.Os. of Andhra Area.

20–

*5159Q.–Sri V. Sobhanadreeswara Rao:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that in Telangana Area Residential Medical Officers in Government Hospitals are provided well furnished rent-free quarters;

(b) if so, the reasons for not extending the said facilities to R. M. Os, in Government Hospitals in Andhra Area; and

(c) whether the Government will extend the same facility to R. M. Os. of Andhra Area also at the earliest?

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్): —(ఎ) అవునండి.

(బి) మరియు (సి) తెలంగాణా ప్రాంతంలో గల పాత పద్ధతి ప్రకారం, పూర్వ నిజాం ప్రభుత్వ కాలం నుండి ప్రభుత్వ ఆసుపత్రులలోని ఆర్.ఎం.ఓలకు కేటాయించిన నివాస గృహాలకు ఏ విధమైన అద్దె వసూలుచేయబడటం లేదు. పూర్వ ఆంధ్ర మద్రాసు ప్రభుత్వంలో అమలునందున్న నియమాల ప్రకారం ఆంధ్రప్రాంతంలోని ఆర్. ఎం. ఓ.లకు కేటాయించబడిన గృహాలకు అద్దె కట్టవలసి ఉంటుంది. ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతంలో అవే నియమాలు అమలులో కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రాంతంలోని ఆర్. ఎం. ఓ. లకు ఎటువంటి అద్దె లేకుండా నివాస గృహాలను కేటాయించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది

శ్రీ వి. సోభనాద్రీశ్వరరావు:—ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికి కూడా ఇది ప్రభుత్వము వారి దృష్టిలోకి రాలేదు, తెలంగాణా ప్రాంతంలో వారికి ఇచ్చి ఆంధ్రప్రాంతంలో లేవు అని అన్నారు. పరిశీలనలో ఉంది అన్నారు. ఆ పరిశీలన ఎప్పటికి పూర్తి అవుతుంది? ఒక స్పష్టమైన హామీ మంత్రిగారు ఇస్తారా?

Sri A. Madan Mohan: –I quite agree with the sentiment expressed by the Hon'ble Member.

ఈ డిస్క్రిమినేషను ఉన్నదని పే రివిజన్ కమిషన్‌కి రిఫరు చేయడం జరిగింది. వారు ఏమీ చేయలేదు. ఇది ఎనామలస్‌గా ఉందని ప్రభుత్వం ఎగ్జామినేషన్‌కి పంపింది, ఇట్లా ఉండడం మంచిది కాదు అవి. I quite agree with the Hon'ble Member and we will remove.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు—పేరివిజన్ తరువాత వచ్చిన ఎనామిలీస్ ఇక చర్చించే అవకాశం లేదని మొన్న అన్నారు. ఇది పే రివిజ్ కమిషన్‌కి రిఫర్ చేయవలసిన అవసరం లేదు కదా. It is a question of fundamental commonsense of Government. If once it comes to the notice of the Government, it should take immediate action. If the Minister gives an assurance by what time he will equalise this on both the sides we will be satisfied.

Sri A. Madan Mohan:–I had already expressed my feeling and I quite agree. There cannot be two opinions on that. There is no reservation on the part of the Government much less on the part of Minister.

Shifting of one of the Units of Nizam Sugar Factory, Bodhan to some other place in Andhra Pradesh

21—

*5009- Q.–Sarvasri C. Janga Reddy (Syampet), B. Machender Rao (Secunderabad Cantonment), K. B. Siddaiah and P. Janardhana Reddy (Kamalapur) :— Will the Minister for Finance & Planning and Sugar Industries be pleased to state:

(a) whether it is a fact that one of the Units of Nizam Sugar Factory, Bodhan (Shakar Nagar) is to be shifted to some other place in Andhra Pradesh;

(b) if so, the reasons for such a decision; and

(c) if the Government is planning to dismantle this unit for expanding the capacity of the second unit, the dismantling operations should start only after expansion work is completed?

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ జి. రాజారాం) — (ఎ) నైజాం షుగర్ ఫ్యాక్టరీ మొదటి యూనిటును తీసి రాష్ట్రంలో మరెక్కడికీ తరలించడం లేదు. పనికి వచ్చే పరంజామాను మాత్రం షక్కర్‌నగర్‌లోని రెండో యూనిటుకు, మధుసగర్‌లోని మూడో యూనిటుకి, కరీంనగర్ జిల్లాలో మెట్‌పల్లి వద్ద నిర్మాణంలోవున్న కొత్త యూనిటుకి చేర వేయడం జరుగుతున్నది.

(బి) మొదటి యూనిటు 1938లో ఏర్పాటు అయింది. ఇది పనిచేసే స్థితిలో లేనందువల్ల గిట్టుబాటుగా లేదు. ఈ యూనిటును ఆధునీకరణం చెయ్యాలంటే రెండు కోట్ల రూపాయలకుపైగా ఖర్చు అవుతుంది. షక్కర్‌నగర్ జోనులో లభించే చెరకు, రెండు యూనిట్లకు సరిపోవడంలేదు.

(సి) మొదటి యూనిటును తీసివేసే పనులు 1979లో గానుగాడని కాలంలో మొదలయ్యాయి, షక్కర్‌నగర్‌లోని రెండో యూనిటు గానుగాడు శక్తిని 6000 టి. సి. డి. కి పెంచే నిమిత్తం 1979–80 సీజనులో కొన్ని పరికరాలను అక్కడికి చేర వేయడం జరిగింది. ఆ విధంగా గానుగాడే శక్తిని పెంచే పనులు పూర్తి అయ్యాయి. ఈ రెండో యూనిటు 1979–80 సీజను కోసం 2–11–79 తేదీన గానుగాడడం ప్రారంభించింది. పెరిగిన అనగా 2000/8200 టి. సి. డి. శక్తితో పనులు జరుగుతున్నాయి. రెండవ యూనిటు విస్తరణ కార్యక్రమాలు పూర్తి అయ్యేదాకా, మొదటి యూనిటు తొలగింపు పనులను వాయిదా వేసినట్లయితే, ఉపయోగపడగల పరికరాలను మొదటి యూనిటులో అలాగే మూలవుంచి, రెండోయూనిటు కోసం కొత్త వాటిని కొనుగోలు చెయ్య వలసివస్తుంది. అందువల్ల కంపెనీ బోలెడు డబ్బు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. దీని ప్రభావం కంపెనీ స్థితిగతులపై తీవ్రంగా ఉండి, యూనిటు మనుగడకే ముప్పు ఏర్పడుతుంది.

9.30 a.m. (శ్రీ బి. మచ్చింవరరావు:—బోధన్ యూనిట్‌ను మార్చడం సందర్భంలో తమ వ్యతిరేకతను తెలపడానికి కార్మికులు వచ్చినపుడు మంత్రి వారికి సమాధానం ఇవ్వలేదని చెప్పారు. అది నిజమేనా ?

(శ్రీ జి. రాజారాం :—కార్మికులు ఒక భయాందోళనతో ఉన్నారు. వారికి పని పోతుందనే భయంతో ఉన్నారు. అలాంటిది ఏమీ జరగదని హామీ ఇచ్చిన తరువాత వారు వప్పుకున్నారు.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—మెదక్, నర్సాపూర్ తాలూకాలలో 42 ఖండసారి ఫ్యాక్టరీలు ఉన్నాయి. వారు ప్రజలను దోస్తున్నారు. ప్రధాన మంత్రి కూడా మెదక్ నుంచి గెలిచారు కాబట్టి బోధన్ సుగర్ ఫ్యాక్టరీవారి యూనిట్ ఒకటి మెదక్‌లో పెడతారా?

(శ్రీ జి. రాజారాం :—దాని యూనిట్ ఒకటి జహీరాబాదులో ఉంది. ఒకవేళ అక్కడ చెరకు అధికంగా లభిస్తుందని నిర్ధారణ అవుతే ఆ విషయం ఆలోచిస్తాము.

Acquiring of Land for "Bose-Layout" by Town Planning Trust of Visakhapatnam

22—

*4873-(Y)-Q.— Sarvasri N. S. N. Reddy and V. Ranga Rao (Bandar) :—Will the Minister for Municipal Administration and Information & Public Relations be pleased to state :

(a) whether it is a fact that the Town Planning Trust of Visakhapatnam acquired the land for "Bose-Layout" where the old T.P.T. Office was situated ;

(b) if so, whether compensation was paid to the owner of the land ;

(c) whether it is also a fact that the Visakhapatnam Urban Development authority is trying to delete the land from the acquisition; and

(d) if so, the reasons for such deletion ?

మునిసిపల్ పరిపాలనా మంత్రి (శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి) :—

(ఎ) అవునండీ.

(బి) భూమి సొంతదారులకు నష్టపరిహారంగా రూ. 1,87,798-90 లు చెల్లించబడింది.

(సి) కాదండీ.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి :—ఆ భూమి ఓనర్ పేరు ఏమిటి ? ఎన్ని ఎకరాలు, ఎందుకు సేకరించారు ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—7 ఎకరాల 310 చదరపు గజములు. ఇగి ఇమర్షియల్ కాంప్లెక్సు కొరకు మాస్టర్ ప్లాను క్రింద ఎక్వయిర్ చేశారు.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—రెండున్నర ఎకరాల భూమిని ప్రయివేటు యజమాని నుంచి తీసుకునే ప్రతిపాదన చేశారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి:— లేదు. కొమ్మారెడ్డి సత్యనారాయణ గారి భూమి అది మాస్టర్ ప్లాను క్రింద వస్తున్నది కాబట్టి అది కూడా తీసుకుంటున్నాము.

(L.A.Q. Nos. 23 & 24 Postponed)

L.A.Qs. Postponed from 5-10-1979.

Constitution of Advisory Boards with M.L.As. as Chairmen for Municipalities

16—

*4760:— Sri G. Nageswara Rao:— Will the Minister for Municipal Administration be pleased to state :

Whether there is any proposal with the Government to constitute Advisory Boards with M.L.As. as Chairmen for Municipalities also just as in the case of Panchayat Samithis?

మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి (శ్రీమతి బి సరోజిని పుల్లారెడ్డి):(ఎ)అవునండి

Construction of Over-Bridge on the Road Leading to Sivanagar near Warangal Railway Station

17—

*3945(R).-Sri C. Janga Reddy:—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) the reason why the Municipal authorities of Warangal have not allotted the amount of Rs.2,25,000 till this day, for the construction of the over-bridge approved in June 1977 by the South Central Railway authorities on the road leading to Sivanagar for the convenience of the public on either side of Warangal Railway station, as was requested by the Railway authorities;

(b) whether the construction of the over bridge will be taken up for the convenience of the public by allotting funds immediately and

(c) if so, the time by which it will be completed?

మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి (శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి) (ఎ) వరంగల్లు మునిసిపాలిటీ, నిధుల కొరతవలన ఆ ప్రతిపాదనను విరమించుకున్నది.

(బి) (సి) ఈ విషయంలో గౌరవ సభ్యులు చేసిన విజ్ఞాపన, పరిశీలనా దృష్టిలో ఉన్నది.

MATTERS UNDER RULE 329.

re: (1) Non-advancement of Loans by the Primary Agricultural Development Banks and Multipurpose Co-operative Societies in Cyclone Affected Areas.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో పశువులు నష్టపోయిన వారికి, ఇళ్లు పోయిన వారికి, పంటలు పోయిన వారికి ఎ.డి.బి. బ్యాంకులు గానీ, ఎమ్.పి. కోపరేటివ్ సొసైటీస్ గాని డబ్బు ఇవ్వడంలేదు. ఎలిజిబిలిటీ ఉన్నా కూడా ఇవ్వడం లేదు. ఎ.డి.బి వారు నిబంధనల ప్రకారం ఇవ్వకూడదని నిలిపివేశారు. ఇదివరకు ఇచ్చిన వాటికి రెండు సంవత్సరాలకు ఒకేసారి ఏప్రిల్ 1వ తేదీ లోపల చెల్లించమని నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్సుకు లోను పెట్టుకున్న వారికి గాని ట్రాక్టర్లకు లోను పెట్టుకున్న వారిని గాని లోన్సు ఇవ్వడం లేదు. ఎమ్.పి. కోపరేటివ్ సొసైటీ వారు షీప్ బ్రీడింగ్‌కు గాని పౌల్ట్రీకి గాని మరేవేటికైనా గాని లోన్సు అడిగితే టార్గెట్ అయిపోయింది అని చెప్పి ఇవ్వడం నిలిపివేశారు. సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి వెంటనే ఫైనాన్షియల్ అసిస్టెన్సు ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి:—అధ్యక్షా, మే 79లో జరిగిన భీభత్సం, తుఫానుకు గురైన ప్రాంతాలు నెల్లూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలలో అప్పుడు ప్రభుత్వం ఎన్నో రాయితీలు ప్రకటించడం జరిగింది. ఎన్నో కార్యక్రమాలు కూడా తీసుకోవడం జరిగింది. దానిలో భాగంగా పరపతి సౌకర్యం గ్రామ ప్రాంతాలలో ఎక్కువ చేయడానికి ఇంతకు ముందు ఎవరైనా బాకీ ఉన్నా, వారికి మరల పరపతి సౌకర్యం పెచ్చుచేయడానికి రిజర్వు బ్యాంకుతో సంప్రదించడం జరిగింది. మీడియమ్ టర్మ్ రుణాలుగాని, దీర్ఘకాలిక రుణాలు గాని, దుక్కిఎద్దులకు, పశువులకు, గొర్రెల పెంపకమునకు గానీ అక్కడ బాగా ప్రచారం కార్యక్రమం జరగలేదని గౌరవసభ్యులు చెప్పడం వాస్తవం కాదు. మే 79 తరువాత ఖరీఫ్ కార్యక్రమంలో అక్కడ సుమారు 840 లక్షల రూపాయల మొత్తంతో మూడు జిల్లాలలో కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదేవిధంగా యస్. ఐ. ఎ. లోన్సు రు. 789 లక్షలు మంజూరు చేయగా అక్కడ రు. 315 లక్షలు పంపకం చేశారు. ప్రకాశం జిల్లాలో 888 లక్షలు రు మంజూరు చేయగా రు.462 లక్షల 82 వేల రూపాయలు అక్కడ ఇచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు రు.62 లక్షలు కేటాయించడం జరిగింది. సైక్లోన్ రిహేబిలిటేషన్ స్కీమ్సు క్రింద ఆ మూడు జిల్లాలలో దీర్ఘకాలిక అప్పులకు గాను, ప్రకాశం జిల్లాలలో రు.400 లక్షలు, నెల్లూరు జిల్లాలో సుమారు రు.221 లక్షలు, మహబూబ్‌నగర్ జిల్లాలోరు.186 లక్షలు దీర్ఘకాలిక అప్పులు గా డైరీ డెవలప్ మెంట్‌కు, గొర్రెల పెంపకమునకు పౌల్ట్రీ డెవలప్ మెంట్ కొరకు
9.40 am. ఎద్దులకు, తమలపాకుల తోటలకు మరమ్మత్తులకు, ఇంకా తదితర కార్యక్రమాలకు ఇవ్వడం జరిగింది. ఈ సైక్లోన్ దెబ్బతిన్న ప్రాంతాలలో చక్రవడ్డీ వేయడం అన్యాయం. అది ముఖ్యమంత్రిగారు ఇంతకు మునుపే ఒక నిర్ణయం తీసుకోవడం

ఇంకా ఏదో కాస్త ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఏడ్ చేస్తే బాగుంటుంది. ఒకేసారి ఏప్రిల్ ఒకటవ తేదీకి రెండు ఇన్‌స్టాల్‌మెంట్సు వసూలు న్యాయం కాదు. లోన్ డిస్‌బర్సు చేయలేదనే ఆరోపణ నేను చేయలేదు. వారు చట్టి చ వారు. రిప్లేస్‌మెంటు ఇంకా పూర్తి కాలేదు కేటిల్ గాని, అగ్రికల్చరల్ గాని - రిప్లేస్‌మెంటు పూర్తియ్యేవరకు ఫైనాన్సియల్ అర్డినెన్స్ ఇస్తూపోవాలి గాని ఇవ్వలేదు యిచ్చాము కాబట్టి వీలు లేదు అనడం అన్యాయం. గూడూరు, నెల్లూరులో రిస్ట్రిక్టిడ్ లోన్ అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంట్సు వచ్చాయి. ఈ రెండంటికీ రిస్ట్రిక్షన్సు అనేవి ఇంపోజ్ చేయకుండా స్వంత డబ్బు - సెంట్రల్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంకు దగ్గర ఉన్న డబ్బు అయినా ఇచ్చి, ఏ విధంగా కూడా నీలవకుండా, ట్రాక్టర్సుకు, ఎలక్ట్రిక్ మోటార్సుకు, కేటిల్ రిప్లేస్‌మెంటుకు వెంటనే ఏర్పాటు చేసేటట్లు ఆదేశాలు పంపి చాలి. అదే విధంగా స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకుకి ఆదేశాలు యిచ్చి, సిద్ధవరం మల్టీపర్పస్ కోఆపరేటివ్ థ్రిఫ్ యూనిట్స్, కేటిల్ గాని పెట్టుకొన్న అన్ని చోట్లా వెంటనే ఫైనాన్సియల్ అసిస్టెన్సు యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. అమరనాథరెడ్డి:—రీషెడ్యూల్సు సంగతి ఇంతకు మునుపే చెప్పాను. మన ప్రభుత్వం రీషెడ్యూల్సు చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర అధికారుల కమిటీ తోను, రిజర్వు బ్యాంకు నిపుణుల సంఘముతోను సంప్రదించడం జరిగింది. వారు దానికి సుముఖంగా లేని సందర్భం. అటు కేంద్రప్రభుత్వముతో కూడా సంప్రదించి రీషెడ్యూల్ చేసి దానికి సంబంధించి ఒక ఇన్‌స్టాల్‌మెంటు కేంద్రప్రభుత్వం వైపుగా ఇస్తే బాగుంటుందని చెప్పితే కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కమిటీ సరయిన పంథాలో వారు తీసుకునే సందర్భములో ఇప్పుడు రీషెడ్యూల్సు చేసేది సంభవం కాదని అంటున్నాను. అయితే గౌరవసభ్యులు చెప్పినట్లు పీనల్ ఇంటరెస్టు వసూలు చేసే కార్యక్రమం మటుకు నిలుపుదల చేయడం ఉద్దేశంతో నష్టం జరిగే సందర్భము ఉన్నది. ఎందుకంటే రెస్ట్రిక్టెడ్ లోన్స్‌కి సంబంధించి సుమారు 23 బ్యాంకులు—ఎన్నో ఉన్నాయి. ఈ బ్యాంకులు రిస్ట్రెక్టెడ్ లోనింగ్ లేకుండా వారి కార్యక్రమం కూపొందించడం జరిగింది అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ రెస్ట్రిక్టెడ్ లోనింగు తీసివేసి మనము విరివిగా అప్పులు ఇవ్వాలంటే అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకుకి వైగురి డెవలప్‌మెంటు బ్యాంకుకి ఇవ్వవలసిన అప్పులు ప్రభుత్వమే భరించవలసి ఉంటుంది. లేకపోతే వేరే ఫండ్సునుంచి డైవర్టు చేయవలసి ఉంటుంది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—మంత్రిగారిని నేను కోరే మాటే ఏమిటంటే— గూడూరు, నెల్లూరు తనఖా బ్యాంకులలో ఈ గందరగోళం ఏమిటో అర్థం కావడం లేదు. అక్కడ ఉండే రైతులకు ప్రస్తుతం రెండు బ్యాంకులలోనూ

ఇంతకు ముందే సాంక్షను అయిన అప్పులు కూడా ప్రస్తుతం నిలుపుదల చేశారు. ఎందుకంటే వారు కట్టవలసినవి కట్టలేదు, వారి యొక్క లిమిట్సు చాటిపోయాయి కాబట్టి వారికి తిరిగి అప్పులు ఇచ్చే పర్పసు లేదని అక్కడి వారు చెప్పిన దానిని బట్టి నాకు అర్థమయింది. తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో వారు కట్టే పరిస్థితి లేదు కాబట్టి ప్రభుత్వమే ఆ మార్జినల్ మనీ కట్టి-రెండు తనఖా బ్యాంకులకు కట్టి — మరల తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో ఋణాలు పునరుద్ధరించేదానికి, మంజూరు అయిన అప్పులు వెంటనే ఇచ్చేదానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటుందా?

శ్రీ యస్. అమరనాథరెడ్డి:—నేను పరిశీలన చేయిస్తాను. శాసనసభా ముఖంగా నేను పీనల్ ఇంటరెస్టు విషయం చెప్పాను. ఇప్పుడే రెస్ట్రిక్టెడ్ లోనింగు తీసేసి అక్కడ ఏదో కార్యక్రమం ఏర్పాటు చేస్తానని చెప్పేది మంచిది కాదు. నేను తప్పనిసరిగా పరిశీలన చేస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య:—పశ్చిమగోదావరి జిల్లా తుఫాను దెబ్బతిన్న ప్రాంతము. రెండు కంతులు ఒకేసారి కట్టడం అనేది సాధ్యం కాదు. దాని విషయం మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ యస్. అమరనాథరెడ్డి:—నేను క్లియర్‌గా చెప్పాను. దీర్ఘకాలిక అప్పులు ఇచ్చే ప్రైమరీ అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకుల లోన్స్ రీ షెడ్యూల్ చేయాలని. ఇంతకు మునుపు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది దానిపైన కేంద్ర ప్రభుత్వం గాని, రిజర్వు బ్యాంకు గాని అంగీకరించే విధంగా లేదు. ఇప్పుడు ఏమైన కన్సెషన్సు ఇచ్చే సందర్భముగా పీనల్ ఇంటరెస్టు మటుకు తీసేస్తామని చెప్పడం జరిగింది. ఇటీవల కూడా రిజర్వ్ బ్యాంకు వారితో మాట్లాడాను. ఇప్పుడు ఆ సందర్భము లేదు.

re: (2) Shortage of Kerosene, Diesel and Cement in the districts.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):—అధ్యక్షా, రాష్ట్రములో నమ్మశక్యం గాని విధంగా కిరసనాయిల్, డీజిల్ అయిల్, పంచదారల కొరత ఏర్పడింది. ఇవి బ్లాక్ మార్కెటులో మాత్రం పుష్కలంగా ఉంటాయి. నేను బాధ్యతతోనే స్వయంగా మా కుటుంబములో మేము తెచ్చుకున్నటువంటి వస్తువులను బట్టి గాని లేక మిత్రులు, నమ్మకమైన వారు తెచ్చుకున్నటువంటి సరకులను బట్టి గాని తెలుసుకొని చెపుతున్నటువంటి ధరలు ఇవి:

బ్లాక్ మార్కెటులో సిమెంటు ఒక బస్తా రు. 46 నుంచి రు. 50 వరకు అమ్ముడు పోతోంది. లారీల కొద్ది దొరుకుతుంది, కొరత మాత్రం ఏమీలేదు.

డీజెల్ అయిల్ లీటరు బక్కంటికి రు. 4 పైన బ్లాక్‌మార్కెటు ధర ఎన్ని డ్రమ్ములు కావాలంటే అన్ని డ్రమ్ములు దొరుకుతుంది.

పంచదార కిలో రు. 6, ఆ పైన బస్తాల కొద్ది దొరుకుతుంది.

కిరసనాయిల్ లీటరు రు. 3 పైన. డబ్బాల కొద్ది దొరుకుతుంది. కాని

కంట్రోలు రేటుకు కావాలని కిరసనాయిల్ గురించి స్త్రీలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పిల్లగాండ్లు చదువుకొనే పుస్తకాలు సంచీలలో పట్టుకొని తిరుగుతున్నట్లుగా కిరసనాయిల్ కోసం ఖాళీడబ్బాలు చంకన వేసుకొని తిరగవలసివస్తోంది.

ఇటు వ్యవసాయానికి అవసరమైన డీజిల్ ఆయిల్ కానివ్వండి, కిరోసిన్, కానివ్వండి, సిమెంటు కానివ్వండి ఇవన్నీ లేక వ్యవసాయం నష్టపడుతోంది. ఇటు గృహనిర్మాణ కార్యక్రమాలు నష్టపడుతున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వాళ్లు బాగా నష్టపోతున్నారు. పంచదారి వాడకం అనేది అందరికీ సంబంధించింది. వాళ్ళు చాలా దెబ్బతింటున్నారు. ఇది కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ ఒంటనగరాలలోనే కాదు, అన్ని పట్టణాలోనూ పట్టణాలలోనూ, రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న బ్లాక్, ఒక వైపున కొరత, మరొక వైపున బ్లాక్ మార్కెటింగ్. అదీ నియంత్రిత మైన ధరలు. ఇది వాటికి తెలియకుండా రహస్యంగా జరుగుతోందా అంటే ఇది రహస్యం గాదు, అందరికీ తెలుసు. బహిరంగంగా జరుగుతున్నటువంటి బ్లాక్ మార్కెటింగే. బహిరంగంగా ఉన్నటువంటి నిలువలు. ఇటీవల పత్రికలలో చూస్తున్నాం. అక్కడ కొందరిని ఇక్కడ కొందరిని, అక్కడొక వంద బస్తాల సిమెంటు, ఇక్కడొక యాభై బస్తాల పంచదార, అక్కడొక రెండు డ్రమ్ముల ఆయిల్ పట్టుకున్నట్లు వచ్చింది. ఏదో పట్టుకొంటున్నారు. అది కేవలం కన్నీటి తుడువుకోసం చేసే చర్యతప్ప, బ్లాక్ మార్కెటింగ్ విచ్ఛలవిడిగా జరుగుతోంది. దీనికి కారణం ఏమిటి ? బలమైన పాలక పక్షం మద్దతులేకుండా ఎవడు ఈ పనికి సాహసించగలడు? ఇది సామాన్యుడు చేసే బ్లాక్ మార్కెటింగ్ మాత్రంకాదు, అందుచేత ఈ ఏర్పాటు దుస్థితినుంచి రాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించడానికి వాళ్లకు సరిపోయే విధంగా కిరోసిన్, డీజిల్ ఆయిల్, పంచదార, సిమెంటు మొదలైనవి అందజేసే ఏర్పాటు తక్షణం చేయండి. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టండి. స్పష్టమైన హామీలు ఇక్కడ ఇవ్వడమే కాకుండా అందుకు అనువైన చర్యలుకూడా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:— అధ్యక్షా, డీజిల్ ఆయిల్ కొరతవల్ల గ్రామాలలోని రైతాంగం నానా బాధలూ పడుతున్నారు. వాళ్ళు డబ్బాలు పట్టుకొని బంకుకుపోతే, బంకులోని వాళ్ళు రోజుల తరబడి తిప్పడం, తరువాత బ్లాక్‌లో తప్ప వేరే కొనడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల రైతాంగం వంటలు కోల్పోతున్నారు. ఎక్కువ ధరలో కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది ప్రభుత్వానికి తెలియదా అంటే తెలుసు. అయినా వారు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ పంటల నష్టానికి ప్రభుత్వమే కారణమౌతుందని చెబుతున్నాను. ఇక రెండవ విషయం ఏమిటంటే హైదరాబాదు సిటీలోనే ఎం.ఎల్.ఎ. క్వార్టర్సులోని వారికి ఇచ్చిన కార్డ్సు మీదనే చక్కరలేదని ఫేయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ చెబుతున్నారు. ఎం.ఎల్.ఎ. లకు ఇచ్చిన కార్డ్సుపై కూడా చక్కెర ఇవ్వడం లేదు, మాకు సరఫరా కాలేదని వాళ్ళు అంటున్నారు. సివిల్ సప్లయిస్ వాళ్ల నడిగితే మేము పంపించాము అంటున్నారు. వాళ్లు పంపించారో లేదో, పంపించినా ఇవ్వడంలేదో మాకు తెలియడంలేదు. అది మన ఎదురుగా జరుగు

తున్న సంఘటన. ఇక మూడవది సిమెంటు కొరత ఈ సిమెంటు కొఱత వల్ల చాలా మంది కట్టడాలు నిలిపివేసినందున కార్మికులకు పని లేకుండాపోయింది. సిమెంటు కొరత వల్ల కట్టడాలు కట్టడం నిలిపివేసిన ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల మంది కార్మికుల జీవితాలు దెబ్బతిన్న విషయం గమనించాలి. కాబట్టి ఈ సిమెంటు కొరతవల్ల, డిజల్ కొరతవల్ల. అట్లాగే చక్కెర కొరతవల్ల రాష్ట్రంలోని వ్యవసాయదారులకు, కార్మికులకు, మధ్య తరగతి జనాభాకు మొత్తంగా నష్టం జరిగింది. దీనికి బాధ్యత ఎవరయ్యా అంటే ప్రభుత్వమే అని చెప్పకతప్పదు. ఎట్లా అంటారా బ్లాక్ మార్కెట్లో మనకు పుష్కలంగా చిక్కుతోంది కదా! ఇది ప్రభుత్వానికి తెలియదా? ఎంత చక్కెర కావాలన్నా బ్లాక్ మార్కెట్లో చిక్కుతుంది కాని ఫెయిర్ ప్రైస్ షాపుల్లో మాత్రం వుండదు. 40, 50 రూపాయలకు సిమెంటు బ్లాకు మార్కెట్లో చిక్కుతుంది కాని డీలర్ వద్దకు వెడితే మనకు మాత్రం ఇవ్వడు. కిరోసిన్ మూడు రూపాయలకు పోస్తున్నారు. గ్రామాలలో విద్యుచ్ఛక్తి లేటువంటి పరిస్థితులలో అక్కడ వారు పడుతున్నటువంటి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం యీ సమస్యలపై వెంబనే కదలి తగు విధంగా ఇన్ స్ట్రక్షన్స్ జారిచేసి ఎఫెక్టివ్‌గా ఫలనింగ్ జరిగేటట్టు, విలైతే ఆయా తాలూకాలలో ఎం ఎల్.ఎ. లతో కమిటిలను ఏర్పాటు చేసి, వచ్చే కోటా ఎంత, అది సక్రమంగా బట్వాడా జరుగుతోందా లేదా అనేది చూడవలసివుంది ఆ విధంగా ఎసెన్సియల్ కమోడిటిస్ సక్రమంగా డిస్ట్రిబ్యూటు అయ్యేట్టుచూడాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న ఈ విషయాన్ని గురించి మేము ప్రస్తావించేదాకా ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం చాలా శోచనీయమైన విషయం. వారందరూ చెప్పారు కొరత ఏలావుందో, నేను అదే చెప్పి సమయాన్ని వృథాపరచదలచలేదు. శాసన సభ్యులుగా ఉండేమేము పెట్రోకిల్‌తో పెట్రోల్ బంకుకు వెడితే నో స్టాక్ అని పెట్టిన బోర్డులు కనబడుతున్నాయి. మనం ఎక్కడో జీపులో కూర్చుని డ్రైవరును పంపితే 5 నిమిషాలలో డిజిల్ తీసుకువచ్చి బండికి పోస్తున్నారు. ఈ పరిస్థితులలో నాకు ఒక అనుమానం వస్తోంది. నిత్యావసర వస్తువుల కొరత ఇంత విపరీతంగా ఉంటే అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా? దీనికి ఒక నాధుడు అనేవాడు ఉన్నాడా? ఈ ప్రభుత్వానికి యంత్రాంగం ఉందా? దీనికి ఒక ముఖ్యమంత్రి ఉన్నాడా, మంత్రి ఉన్నాడా, ప్రభుత్వం జరుగుతోందా? అని రాష్ట్రంలోని యావత్ ప్రజానికానికి కూడా అనుమానం వస్తుంది. కాని నాయకులు మాత్రం ఉపన్యాసం ఇస్తున్నారు. ఇంకేముంది, వచ్చేసింది, వచ్చేసింది, అంతా కరువు తీరిపోయింది అన్నారు. బంగారం ధర కొంత తగ్గగానే ఇంకేముంది అమ్మగారు వచ్చేసింది అన్నారు. ఇప్పుడు బంగారం ధర విపరీతంగా పెరిగిపోయింది. ఏమయ్య అంటే పేద ప్రజలకు బంగారంతో ఏం పని అంటున్నారు. కిరోసిన్ కొరత వల్ల, డీజిల్

కొరతవల్లా యావత్ ఆంధ్ర రాష్ట్రంలో ఈనాడు ప్రజలు కటకటలాడిపోతోంచే ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? ఈ విధంగా కొరతలు ఉండి జనం నానా బాధలూ పడుతుంచే హైదరాబాదులో చూడండి, సిగ్గులేకుండా పెద్ద పెద్ద భవనాలకు ఎల్యుమనేషన్ చేస్తే ప్రభుత్వం మాత్రం ఒక అసహాయ ప్రేక్షకునిలా చూస్తూ ఉ ర్చుంది అంచే..... this Government has no right to rule the State. This Government has no right to continue in office. ఇది మోస్ట్ ఇనెఫెక్టివ్ గవర్నమెంటు. ఇది గవర్నమెంట్ కాదని నేను మనవి చేస్తున్నాను. This entire blackmarketing of sugar, kerosene, diesel and cement is done only in collaboration with the State Government. రాష్ట్ర ప్రభుత్వం ఈ లంచగొండితనంతో, బ్లాక్ మార్కెటింగ్ తో వసూలు చేసిందని నేను ఆరోపిస్తున్నాను. అసలు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి అనేది ఉంచే తక్షణం ప్రజా కమిటీలను ఏర్పాటు చేసి, గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలో శాసన సభ్యులతో, రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఎడ్వైజరి కమిటీస్ లాంటివాటిని ఏర్పాటు చేసి పంపిణి సక్రమంగా ఎరిగేట్టు చేస్తారో లేదో చేతగాదని వదలిపెడతారో చెబితే బాగుంటుందని ప్రభుత్వ పక్షానికి నేను మనవి చేస్తున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి (నిడుమోలు):—అధ్యక్షా, ఈ కిరోసిన్ కొరతవల్ల గ్రామాలలో కూలి చేసుకొనే జనం నానాపాట్లు పడుతున్నారు. ఏ పిధిలైట్లక్రిందో భోజనం వండుకొని, వీధిలైట్లక్రిందే భోజనం చేస్తున్నారు. లైట్లు ఉన్నప్పుడు మాత్రమే ఆ రకంగా జరుగుతోంది. అందుకని నేను ప్రత్యేకంగా మనవి చేసేది ఏమిటంచే ముఖ్యంగా కిరోసిన్ విషయంలో మీరు శ్రద్ధ తీసుకొని ప్రజానీకానికందరికీ అందుబాటులో ఉండేట్లు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి:—అధ్యక్షా, ఈ మొత్తం సబ్జెక్టు సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించినవి. ఎందుకంచే ఇవి డిజిల్, కిరోసిన్, షుగర్, సిమెంటు. కాని స్టేట్ గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటు ఎలాట్ చేసింది సక్రమంగా డిస్ట్రిబ్యూట్ అవుతుందా లేదా అని చూడవలసివుంది. కాని ఇక్కడ ఇది సక్రమంగా జరగడంలేదు. ప్రతి జిల్లాకు ఎలాట్ మెంట్ చూసినట్లయితే ఎలాట్ మెంటు సక్రమంగా జరగడం లేదు. కాని ఎలాట్ మెంటు జరిగింది కూడా సక్రమంగా ఉపయోగిస్తున్నారా లేదా అని లోకల్ తహసిల్దార్లు గాని, కలెక్టర్లు గాని చెక్ చేస్తున్నారా అంచే అది లేదు. దాని పర్యవసానంగా ఈనాడు రైతులు విపరీతంగా బాధపడడమే కాకుండా వారి పంటలు ఎండిపోతున్నాయి. సామాన్య ప్రజలు, పేద ప్రజలు, అట్టడుగున ఉన్న బలహీన వర్గాలవారికి, వారిజనులకూ కిరోసిన్ దొరకడంలేదు. దానితో పాటు షుగర్ విషయం కూడా మీ కందరికీ తెలుసు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను సంపూర్ణంగా చేపట్టాలని కోరుతున్నాను. లేనట్లయితే ఈ సమస్య పరిష్కారం కాదు. డీలర్ కు ఇస్తే వారి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి వారిని అమ్మండి అని పెట్టినట్లయితే ఈ బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి వీలు ఉండదు. ఈ నాడు పార్లమెంట్ లో ఒక యాక్ట్ పాస్ చేసినారు. ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ వున్నది.

ఈ రాష్ట్ర ప్రభుత్వం మేము ఉపయోగిస్తామా ఉపయోగించమా అంటున్నారు. బ్లాక్ మార్కెటీర్స్ పైన దొంగ వ్యాపారస్తుల పైన ఈయాక్ట్‌ను ఉపయోగించి చట్టాయితే పేద రైతులకు బలహీనవర్గాలకు కొంచెమైనా దొరికే అవకాశముంటుంది. కాబట్టి మంత్రిగారు చురుకుగా దృఢ నిశ్చయంతో ఈ నాడు బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి తోడ్పడుతారని, అవకతవకలు లేకుండా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌తో సంపూర్ణంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని మనవి చేస్తున్నాను. నా కాన్‌స్టిట్యూయన్సీ విషయాలు చెప్పినట్లయితే మీకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది నరసాపురం తాలూకాలో డీజిల్ అయిల్, కిరసనాయిల్ ఏమి లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో చెప్పలేదు. రైతులకు దొరకడం లేదు. కాబట్టి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుని గోదావరి) :—అధ్యక్షా, ఇంత తప్పకుండా మాట్లాడతాను అని పట్టు పట్టడానికి ఆవేదన వున్నది దిన చర్యలో ఒక భాగం అయి ది సూర్యాపేటలో వందల కొలది రైతులు డీజిల్ కొరకు డబ్బా పట్టుకొని క్యూలలో పండుకుంటే రాత్రిళ్లు వారితో పాటు మేము జాగారము చేస్తున్నాము ఎవరికి రిప్రజెంట్ చేసినా ప్రయోజనం లేకుండా వున్నది ఏ కొద్దిగానో డీజిల్ పాపులలో ఇస్తే వారు లేదని మొరాయిస్తున్నారు. ఎమ్ ఎల్. ఎలు కనబడితే బోర్డ్ మూసి పారిపోతున్నారు. చుక్క రాలనీయడం లేదు. డీజిల్ ఎచ్చినా కూడ సప్లయి లేదని బ్లాక్ మార్కెట్‌లో పోతూ ఉంటే మనం యిక్కడ బజన మందిరంలాగా కూర్చుంటే ఏమి ప్రయోజనం? రైతులకు డీజిల్ అందించకుండా పోతే పొలాలు ఎండి పోతాయి. పొలాలు ఎండిపోతే పంటలు పోతాయి. ఆ తరువాత పన్నులు వసూలు చేయడానికి పోలీసులను పంపుతారు ఆ పోలీసులను యిప్పుడు డీజిల్ డబ్బాలు యిచ్చి పంపండి బ్లాక్ మార్కెట్ పోకుండా. ఎందుకు పరిష్కరించరు ఇది? ఇంత తీవ్రమైనాక కూడ ఎందుకు పరిష్కరించరు అని అడుగుతున్నాను. పంచదార కార్డ్ తీసుకొని హైదరాబాద్ నగరంలో షాప్‌కు పెడితే దుబ్బలాంటి వ చదార యిచ్చాడు. ఇదేమి పని అంటే ఉన్నది యిది. ఎమ్. ఎల్. ఎ. గాని గిమ్. ఎల్. ఎ. గాని దుబ్బదే బొక్కండి అని యిచ్చారు కావాలంటే పొట్లం తీసుకవచ్చి చూపెడుతాను. విపరీతంగా బ్లాక్ మార్కెట్‌కు పోతున్నది. గాస్ నూనె విషయం చెప్పక్కర లేదు. ధన సూర్యవతిగారు వీధి లైట్లు అంటున్నారు బహుశా అక్కడ ఎక్కడైనా ఉన్నాయేమో. తెలంగాణ ప్రాంతాలలో హరిజన కాలనీలు వీధి లైట్లు లేవు. అరచేత పెట్టుకొని చేతికి మూతికి చీకటి ఏనిటని తినేస్తున్నారు. గాస్ నూనె దొరకడం లేదు. ప్రభుత్వం యిప్పటికైనా దీని మీద కఠినమైన చర్య తీసుకొని వారి యిళ్లకు కోటాను పంపే మార్గాన్ని చూడండి.

డా. వి. శివారావుకృష్ణారావు (బద్వేల్) :— అధ్యక్షా. రాయలసీమ జిల్లాలు రాష్ట్రం మొత్తంలోనే చిన్నచూపు చూడబడుతున్నది. దేశంలో మిగతా

ప్రాంతంలో చక్కెర యిస్తున్నారు. జనవరి నెలలో చక్కెర కోటా యిస్తే ఫిబ్రవరి నెల వచ్చినా ఆ పర్మిట్స్‌ను వాల్యు చేయడం లేదు ఎఫ్. సి. ఐ. గోడౌన్సులో చక్కెర లేదు. ఇచ్చిన పర్మిట్స్ యింతవరకు కూడ యివ్వలేదు. వెనుకకు తీసుకువస్తున్నారు. జనవరి నుంచి ఫిబ్రవరి 10వతేదీ వచ్చినా ఒక పౌన్సు చక్కెర కూడ యివ్వకుండా పోయినారు. పర్మిట్స్ యిస్తున్నారు. ఎఫ్. సి. ఐ, కి పోయి తిరిగి వస్తున్నారు. దాని పరిస్థితి ఏమిటి అని కలెక్టరును, ఆర్. డి ఒను అడిగితే ఎవ్. సి. ఐ. లో లేకపోతే ఏమి చేస్తామని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? రాయలసీమలో చక్కెర తినాల్సిన అవసరం లేదు అనుకుంటున్నారా ? బ్లాక్‌లో 5 రూపాయలకు కావలసిన వారు తీసుకుంటున్నారు. పబ్లిక్‌లో దొరకడం లేదు.

డీసెల్ ఆయిల్ విషయంలోమా ప్రాంతంలో ఊళ్లలో కనబడితే కొట్టేటట్లుగా ఉన్నారు శాసనసభ్యులను. ప్రతి డీసెల్ పంప్‌లో 100 మొదలుకొని 500 వరకు రైతులు క్యూలో నిలబడుకొని ఉంటారు. ఒక లీటరు డీసెల్ తీసుకోడానికి కష్ట పడుతున్నారు. ట్రిక్ వస్తే 12 గంటల సేపు వారికి యిస్తున్నారు. తరువాత అయిపోయింది. నో స్టాక్ బోర్డు వేస్తారు. డీసెల్ పరిస్థితి ఈ రకంగా వున్నది. సిమెంట్ లేదు అంటున్నారు. స్టేట్ కార్పొరేషన్ తరపున కొత్త డీలర్సును నియమిస్తామని ప్రభుత్వం నియమించింది. కోర్టుకు పోయారు. అది ఏమి అయింది ? ఇచ్చినటువంటి స్టాక్‌లో 50 పర్సంట్ యివ్వ వచ్చునంటున్నారు. పర్మిట్ యిస్తే వారు యివ్వడం లేదు. ఈ విషయాలన్నీ తెలివిస్తారా ?

Sri P. Ganga Reddy:—Sir, there has been general shortage of petroleum products in the State for the last couple of months. It is a well known fact that the shortage of petroleum products is not peculiar to this State but to the entire country. Entire country is facing similar difficulties for want of adequate supply of petroleum products from refinaries.

This august House knows that the Government of India allots all these commodities to the States and I need not say who were in power at Delhi till recently and for that we should not be blamed.

Sri M. Venkaiah Naidu:—His Government was in power at Delhi yesterday, day before yesterday and to-day.

re : Shortage of Kerosene, diesel and cement in the districts.

Sri P. Ganga Reddy:—The Government of India has been requesting the State Governments to devise appropriate system of distribution in view of lesser availability of petroleum products in international markets. The Government of India has made the following allocations of diesel and kerosene to the State for the last seven months : —

	Diesel in KLS	Kerosene in KLS
August 1979	...	33,758
September 1979	..	31,200
October 1979	63,915	30,536
November 1979	54,815	32,142
December 1979	73,008	33,384
January 1980	71,634	33,250
February 1980	71,238	33,250

The allocation of diesel and kerosene for the State is less by about 10 to 15% than its actual requirement. The available quantity of kerosene is being distributed to consumers through fair price shops. But in view of the fact that supplies are not sufficient to meet the actual demand, the scarcity is felt from time to time. There is no distribution control on High Speed Diesel for the present in the State except some informal quantitative restriction on sale of High Speed Diesel. The Government have been contemplating to introduce a system of regulated distribution of High Speed Diesel to agriculture and transport sectors. Instructions were already issued to the Collectors to issue supply cards to all the agriculturists for drawing High Speed Diesel from the nearest retail outlet. However, in view of the reported statements of Union Minister for Petroleum that Government of India is making arrangements to supply adequate quantity of High Speed Diesel, the situation is being watched closely. We will ask the Collectors to meet the requirements of the agriculturists in full and I will assure you that I will ask the Collector, Medak to see the supply position personally. I share the sentiments of the hon. Members and I am doing my best to see that the agriculturists are given the full requirement.

We received only 10,000 tonnes of sugar in December and 6,000 tonnes in January against 24.000 monthly allocation from the Government of India. The Government of India introduced revised policy of levy sugar only from 17th December 1979. Although levy order was issued on the 17th of December 1979, the mill-wise allotment of sugar

was not received by the Food Corporation of India, which was entrusted with the responsibility of distribution, till the end of December 1979. The Food Corporation of India could not make necessary arrangement for the transportation of sugar in time from mills located within and outside the State immediately, because there was shortage of transport due to Parliamentary election during January 80. After watching this, the state Government has since decided to entrus the responsibility of distribution of sugar to the State Civil Supplies Corporation and the Government of India has also agreed with the State Government's proposals. The Civil Supplies Corporation is taking steps to procure and distribute sugar through fair price shops. Recently we have received 25,000 tonnes of sugar for the State. Cement is being distributed by State Trading Corporation under the Industries Department. It is not done by the Civil Supplies Department. So, I do not have the necessary information.

Revenue, Civil Supplies and Vigilance Cell Officers are keeping a strict watch whenever the cases of black market is reported and promt action is being taken and many cases have been booked.

The State Government have requested the Government of India for additional quantity of 40,000 KLs of Kerosene and 90,000 of KL. Diesel for the State.

శ్రీ ఎం. ఓంకార్ — అధ్యక్షా, వారు ఇచ్చిన ప్రకటనను బట్టి, నాలుగు ముఖ్యమైన విషయాలు మన దృష్టికి తీసుకు స్తాను. కొన్ని సరుకుల కొరత 10 పర్సెంట్ మాత్రమే వున్నది తక్కిన 90 పర్సెంట్ సరుకులు సప్లయ్ చేయడం జరుగుతున్నదని వారంటున్నారు. కాని మాకు, ప్రాక్టికల్‌గా 50 పర్సెంట్ కొరత కనబడుతున్నది ఈ మిగతా మార్జిన్ ఆఫ్ 8ు పర్సెంట్ సరుకుల నిల్వలు ఎక్కడ వుంటారు? బ్లాకు మార్కెట్ మా దృష్టికి వస్తే అంటారేమిటి? బ్లాక్ మార్కెట్ ఎక్కడ లేదు? ఇది సర్వాంతర్యామి ఎక్కడబడితే అక్కడ వున్నది.

రెండవది:— సిమెంటు విషయంలో ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు బాధ్యత అని, ఎవ్ టి. సిబాధ్యత అని, హైకోర్టు ఏదో తీర్పు ఇచ్చిందని ఏమేమో చెబుతారు ఎక్కడ లేమి చేశారో అదంతా మాకెందుకు? జనానికి యీ సరుకులు సప్లయ్ చేసే బాధ్యత ప్రభుత్వంపై వుందా, లేదా?

మూడవది — ఈ సరుకులు బ్లాక్ మార్కెట్లోకి పోకుండా, పాపర్ సూపర్ విజన్ కోసం తీసుకున్న చర్యలేమిటి? ప్రజా కమిటీలు ఏర్పాటు చెయ్యాలని మీకు అధికారం లేకపోతే దీని కొరకు ఆర్డినెన్స్ తీసుకురావాలి. యూ టిగుండా ఆర్డినెన్స్ తీచ్చారుగదా? దీనికొరకు ఎందుకుఆర్డినెన్స్ తీసుకురారు? ఇప్పటి కయినా వీటి సప్లయ్‌ను క్రమబద్ధం చేయడం కొరకు దేశ లో కొరత, ఇంప్లిమెంటేషన్ లెవెల్‌లో వున్న కొరత ఆ విషయాలు మాకు అనవసరం, ఆ కొరతను

తీర్చడం కొరకు గవర్నమెంట్ లెవెల్‌లో చేయవలసినదంతా మీరు చేయండి. ప్రతివిషయంనుంచి మేము సహకారం యిస్తాము, వున్నవారుకును పూర్తిగా డిస్ట్రిబ్యూట్ చేస్తే ఇంత కొరకు ఉండదు. నూరు లీటర్లు దొరికేచోట 90 లీటర్లు అన్నారు, 80 లీటర్లు సక్రమంగా యిచ్చినా సంతోషపెట్టుకుంటాము. కాని 100 లీటర్లు యివ్వవలసినచోట 10 లీటర్లు మాత్రమే యిస్తున్నారు పూర్తి డిస్ట్రిబ్యూషన్ కొరకు ప్రజా కమిటీలను చెయ్యండి. ఇతర మార్గాంతరమైనా వుంటే చెప్పండి మన షుగర్ గుజరాత్‌కు పంపించడము, మహారాష్ట్ర నుంచి మనం తెప్పించుకోవడం యీ తలనొప్పుల పద్ధతి ఎందుకు ? వీటి విషయంలో చాలా కఠినమైన చర్యలు తీసుకోవలసివుంది. ఇటువంటి స్వీపింగ్ స్టేట్‌మెంట్స్ వలన ఉపయోగం లేదు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—అధ్యక్షా, మేము సపోర్ట్ చేయమని అడిగితే మైండ్ అప్లయ్ చేయకుండా సప్లయ్ ఇస్తారేమిటండీ ? రాష్ట్రంలో వున్న కొరతను నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో స్పష్టంగా చెప్పాలి. పాత దాని మీద పది పర్సంట్ కట్ అన్నారు తక్కిన 90 పర్సెంట్ వుండాలి గదా. అందులో పది, పదిహేను పర్సెంట్ తప్పతక్కినదంతా కూడా సక్రమంగా డిస్ట్రిబ్యూట్ కావడం లేదని మేము చెబుతున్నాము. ఇంతమంది కాసన ఖర్చులం యీ పరిస్థితి గురించి ఇంతగా చెబుతుంటే రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా వుందో ప్రజలెంత బాధపడుతున్నారో గమనించకపోతే ఎట్లా, ఇది అవతలి వారిని ద్వేషించడం కాకుండా సహకారం అందుకునేటట్లు తీసుకురావాలో మాకు తెలుసు. దీనిని వాళ్ళు తేలిగ్గా తీసుకుంటున్నట్లుగా కనబడుతున్నది. మేము సపోర్ట్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. రిప్లయ్ కాదు. మా దృష్టికి వస్తే-అని అంటున్నారు మీ చేతికింద నిఘా విభాగం వుంది. మీ చేతికింద పోలీసు డిపార్టుమెంటు వుంది. డి ఐ. జి వున్నారు. మీకు చాతకాకపోతే నన్ను నాలుగు రోజులు ఉద్యోగంలోకి తీసుకోండి, నేను చూపిస్తాను యివన్ని ఎక్కడ వున్నాయో ఈ పెట్రోల్, డీసెలు, కిరసనాయిల్, సిమెంటు, షుగర్ యివన్ని ఎక్కడవున్నాయో ఏమిటిచేస్తున్నారో నేను చూపిస్తాను. నిన్న చీఫ్ ఇంజనీరు మైనర్ ఇరిగేషన్‌కు ఇవ్వాలని యాభై సిమెంటు కావాలని అడిగితే వారు డబ్బు కట్టలేదు. మేము చెప్పినప్పుడు కట్టండి అన్నాము. ఎందుకంటే, ఏ రేటు ఎప్పుడు ఎంత ఉంటుందో తెలియదు కాబట్టి, మేము అడిగినప్పుడు, మేము యిస్తున్నప్పుడు కట్టండి అన్నారు. అంటే సిమెంటు రేటును కంట్రోలు చేయడం యీ ప్రభుత్వానికి చేతకాదన్నమాట యాభై సిమెంటు సక్రమంగా పంపిణీ చేయడం లేదని రాష్ట్రంలో అందరికితెలుసు. ఈ సరుకును సక్రమంగా పంపిణీ కావడంకోసం మీరు తీసుకుంటున్న ఎఫెక్టివ్ స్టెప్స్ ఏమిటో ఒకటి, రెండు, మూడు అని స్పష్టంగా చెప్పాలి. మాకు మెజారిటీ వుంది. మా యిష్టం వచ్చినట్లు చేస్తామనడానికి వీల్లేదు మీరు తీసుకుంటున్న ఎఫెక్టివ్ స్టెప్స్ ఏమిటో స్పష్టంగా చెప్పాలి. ఆ బాధ్యత మీపై వుంది If you think that you have finished your responsibility, then the people will finish you at a later stage.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, ఇందులో కిరోసిన్ షార్టేజ్ కూడా ఉంది ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను గట్టిగా తయారు చేసుకోవలసి ఉంది. ఈ సిమెంటు పంపిణీకి తహసిల్దారుల ఆధ్వర్యంలో కమిటీలు వేశారు. లోకల్ లెజిస్లేటర్సును కూడా అందులో పెట్టారు. నెల్లూరు జిల్లాలో వేశారు. బహుశా, ఇతర జిల్లాలలో వేశారో, లేదో, కాని, వాటి మీటింగ్సు మాత్రం జరగడం లేదు. ఒక బస్తా పంచినట్లుగాని ఎలక్ట్రిక్ మోటార్సుకుగాని కాటల్ ఫెడ్స్ వేసుకోవడానికిగాని రైతులకు ఒక బస్తా సిమెంటు యిచ్చినట్లు లేదు ఆయిల్ షార్టేజ్ వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇరిగేషన్‌కు సదుపాయం లేక, వాటర్ లిఫ్ట్ చేయడానికి ఆయిల్ ఇంజన్స్ పనిచెయ్యడం లేదు. ట్రాక్టర్సు మూవ్ కావడం లేదు. ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టంను మెరుగుపరచి, కిరోసిన్ షార్టేజ్‌కి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. గంగారెడ్డి:—అధ్యక్షా, చాలా దయతో మాట్లాడి వెంకయ్య నాయుడు గారు ఇవాళ చాలా ఉద్రేకంగా మాట్లాడుతున్నారు, కారణమేమిటో నాకు తెలియడం లేదు. కొరతకు మరొక కారణం కూడా ఏమిటంటే—ఎక్కడయినా కొంచెం కొరత వుందనుకుంటే ప్రజలు రేపు దొరకదేమోనని కొంచెం స్టోరుఎక్కువ చేసుకునే అలవాటున్నది. అవసరానికి మించి కొన్ని చోట్ల కొన్ని వుంచుకుంటారు దానివలన కొంత ఇబ్బంది అవుతుంటుంది. ఇంక, అగ్రికల్చరిస్టుకు ఇంత పర్సెంట్ ఇవ్వాలని కేటాయించి. దానిని గట్టిగా అమలు జరుపాలని కలెక్టర్సుకు ఆదేశాలు యిచ్చాము. చాలా చోట్ల ఆ విధంగా జరుగుతున్నది. ఎక్కడయినా అవకతవకలు వుంటే సరిదిద్దుకోడానికి ప్రయత్నిస్తాము. అగ్రికల్చరిస్టు సఫర్ కాకూడదనే నా అభిప్రాయం కూడా. ఇందుకుగాను, ఎఫ్ సి.ఐ. ప్రాపర్‌గా ట్రాన్స్‌పోర్టేషన్ నిర్వహించడం లేదని సెంట్రల్ గవర్నమెంటుకు రిప్రజెంట్ చేశాము. ట్రాన్స్‌పోర్టేషన్ మా చేతుల్లో పెట్టుకున్నాము. కాబోయే రోజుల్లో ఇటువంటి అవకతవకలు వుండవని హామీ యిస్తున్నాను.

(శ్రీ ఎన్ నరసింహా రెడ్డి (ముషీరాబాద్):—తహసిల్దారుల ద్వారా సిమెంటు సప్లయి చేయడానికి ప్రభుత్వం ఏదైనా పథకం వేసారా?

(శ్రీ పి గంగారెడ్డి:— ఆ విషయం నాకు తెలియదు.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— కొంతం సారి కొన్ని ప్రశ్నలకు సంబంధించి వచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్సును మధ్యలో ఆపివేయడం జరిగింది వాటిని ఈ సెషన్‌లో ఎలాట్ చేస్తాం అన్నారు. రేపో ఎల్లుండో వాటి విషయమై ఇప్పించాలని కోరుతున్నాను.

PAPERS LAID ON THE TABLE

1. Copies of rules required under sub-section (2) of section 69 of the A. P. Panchayat Samithis and ZPs., Act. 1959.

Minister for Wakfs (Sri Ahmed Shareef):— Sir, with your kind permission, on behalf of Sri M. Baga Reddy, Minister for Panchayati Raj, I beg to lay on the Table copies of the following notifications in which certain Rules and Amendments to Rules have been made as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1969.

S. No.	reference to the G. O. and Date with which the notification has been published in A. P. Gazette.	Reference to the Gazettee and Date.
1.	G. O. Ms. No. 220, P. R. (Sam. L) Dept., dated 9-3-1979.	
2.	G. O. Ms. No. 228, P. R. (Sam. I)., Dept., dated. 12-3-1979.	Published at pages 103-110 c. f. part-I
3.	G. O. Ms. No.. 163/P. R. (Sam. I) Dept., dated. 26-2-1979.	of the A. P. Gazette issue No. 10, dt. 29-3-1979.

2. Rules under sub-section (1) of Sec. 46 of the T.T.D.Act, 1979.

Minister for Wakfs (Sri Ahmed Shareef) :—Sir, with your kind permission, on behalf of Sri P. V.Chowdary, Minister for Endowments, I beg to lay on the Table a copy of the Rules made under sub-section (1) of section 46 of the Tirumala Tirupathi Devasthanams Act, 1979 and issued in G. O. Ms. No. 1238 Revenue (Endowments. III) Department dated. 11-10-1979 as required by sub-section (2) of section 46 of the said Act.

3. Annual Accounts and Audit Report of A. P. Agricultural University for 75-76.

Minister for Agriculture (Sri Y. Venkat Rao):- Sir, I beg to lay on the Table a copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University for the year 1975-76, as required under sub-sectian (2) of section 37 of the Andhra Pradesh Agricultural University Act, 1963.

Mr. Speaker:—Papers laid.

GOVERNMENT BILLS

1. The Andhra Pradesh Payment of Salareis & Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1980.

Sri Ahmed Shareef (On behalf of the Chief Minister):— Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1980.

Mr. Speaker:—Motion moved.

The question is:—

That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1980.

The Motion was adopted and the Bill was introduced.

2. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1980.

Smt. B. Sarojini Pulla Reddy:—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1980.

Mr. Speaker:— Motion moved.

The question is:-

That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1980.

The motion was adopted and the Bill was introduced.

3. The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1980.

Smt. B. Sarojini Pulla Reddy:— Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1980,

Mr. Speaker:—Motion moved.

The question is:—

That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1980.

The Motion was adopted and the Bill was introduced.

4. The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1980.

Smt. B. Sarojini Pulla Reddy:— Sir, I beg to move for leave to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1980.

Mr. Speaker:—Motion moved.

The question is:—

That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1980.

The Motion was adopted and the Bill was introduced.

5. The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1980.

Smt. B. Sarojini Pulla Reddy:—Sir, I beg to move for leave to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1980.

Mr Speaker:—Motion moved.

The question is:—

That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1980.

The Motion was adopted and the Bill was introduced.

MOTION OF THANKS TO THE GOVERNOR'S ADDRESS.

(Sri A. Eswara Reddy in the Chair).

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి):— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం నిస్సార గా నిరాశాజనకంగా నిస్పృహ. నిర్లిప్తత కలిగించే విధంగా ఉన్నందుకు నేను చాలా విచారిస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో ఇటీవల లోక్‌సభకు జరిగిన ఎన్నికలు గురించి ప్రస్తావిస్తూ హేమంత దినాలు గడచి పోయాయట, క్రొత్త వసంతాలు వచ్చినవట-చాలా కవితా ధోరణిలో చేప్పారు. నిజానికి మనం ఆలోచిస్తే, ఇటీవల ఎన్నికల తరువాత భారత ప్రజాస్వామ్య అంతరిక్షం వినూతనమైన నియంతృత్వ ధోరణుల-చేత మేఘాచ్ఛాదితమైనది. ఈ నాడు తిరిగి భారత దేశంలో ప్రజాస్వామ్యానికి భవితవ్యం ఉందా అని భయాందోళనలు కలుగుతున్నాయి. 1977 ఎన్నికలలో జయప్రకాశ్ నారాయణ్ నారధ్యాన జనతా పార్టీ విప్లవాత్మకమైన విజయం సాధించినప్పుడు ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి ఇక ప్రమాదం లేదని స్వేచ్ఛా స్వాతంత్రాలకు, ఢోకా లేదని అనుకున్నాము. కాని లోక్ నాయక్ జయప్రకాశ్ చెప్పినట్లు ఈ స్వేచ్ఛా స్వాతంత్రాలు అనేవి ఒక పూటతో ఐపోయేవి కావు Freedom is not won for ever. It has to be won everyday. స్వేచ్ఛా స్వాతంత్రాలు అనేవి ఒక సారి సాధిస్తే అయేవి కావు. వాటిని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి దినం ఉంటుంది. ఈ ఎన్నికలలో ఇందిరా గాంధీ గారికి ఇందిరా కాంగ్రేసుకు అఖండ విజయం వచ్చిందని గవర్నరుగారు చెప్పారు. నాకు అఖండ విజయం ఏమి కనపడడం లేదు. మొత్తం భారత దేశంలో ఇందిరా గాంధీకి వచ్చినవి పాప్యులర్ వోటులో 42 శాతం మాత్రమే. అంటే 58 శాతం వోటు వ్యతిరేకం దేశంలో 58 శాతం వోట్లర్లకు ఇందిరా కాంగ్రేసుపైన ఇందిరా గాంధీపైన

ఎటువంటి విశ్వాసం, అభిమానం లేదని ఎన్నికలే చెబుతున్నాయి. ఉత్తర రాష్ట్రాలలో పరిశీలిస్తే సీట్లు వచ్చినప్పటికి యుపిలో 85 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. హర్యానాలో 88 శాతం కూడా లేవు. బీహారులో 85 శాతం కంటే లేవు. ఇది మన ఎన్నికల విధానంలోని లోపం వల్ల వచ్చిన విజయం తప్ప ప్రజలు విశ్వాసం చూపినందువల్ల వచ్చింది కాదు. It is only a technical victory and not a moral and a political victory. ఈ ఓట్లు అయినా ఎట్లా వచ్చాము, దానికి కారణం ఏమిటి అని పరిశీలించవలసి ఉంది. జనతా పార్టీ వైఫల్యం పొందిందనే అభిప్రాయం, వాతావరణం, ఒక ప్రతిమ కలిగిమాట నిజమే. ఇందిరా కాంగ్రేసు వారి కుతంత్రాల వల్ల దుష్ప్రచారం వల్ల ఆ అభిప్రాయం కలిగించారు. Image and Record are two different things. జనతా పార్టీ నాయకులలో తగాదాలు వచ్చిన మాట నిజం. ఆ తగాదాల వల్ల జనతా పార్టీ ప్రభుత్వం సాధించిన ఘన విజయాలు ప్రజలు చూడలేకపోయారు. ఇందిరా కాంగ్రెసు ప్రజలను చూడనివ్వలేదనే విషయాన్ని ఘంటాపథంగా మనవి చేస్తున్నాను. ఒక సారి జనతా పార్టీ, ప్రభుత్వం యొక్క పని గురించి రికార్డు గురించి మనం పరిశీలించవలసి ఉంది ఎన్నికలలో ఇందిరా గాంధీ ప్రధాన నినాదం ఏమిటి? రాజకీయ స్థిరత్వం, సుస్థిరమైన పరిపాలన, పటిష్టమైన పరిపాలన. ఇందిరా గాంధీ క్రొత్తగా ప్రధాన మంత్రి కాలేదు. ఇప్పుడున్న నాయకులెవ్వరూ క్రొత్తగా అధికారంలోనికి వచ్చిన వారు కాదు. ఇదివరకున్న వారే.

(శ్రీ జి.వెంకట నారాయణ (మదనపల్లి):—ఇదేమైనా ఎలక్షన్ పాట్ల గాండానా?

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి: —గవర్నరు చెప్పిన దానిపై చెబుతున్నాను, గవర్నరు ప్రసంగంపై చర్చలో దేనిని గురించి ఐనా చేప్పే హక్కు నాకు ఉంది.

ఈ సభలో ఇందిరా కాంగ్రెస్ పార్టీ పరిపాలన గురించి, ఇందిరాగాంధి గారి గురించి తప్పకుండా మాట్లాడుతాను. మాట్లాడే హక్కు నాకు వుందని మనవిచేస్తున్నాను. గవర్నరు వారి ప్రసంగములో పేర్కొన్నారు. కనుక నా హక్కును ఎవ్వరూ తీసివేయలేరు.

10-30 a.m. (శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడ్):—వారి వెంబడి యిప్పుడు వున్నవారు ఎంతమంది అట్లా వుంటారో, ఎన్ని రోజులలో మా పార్టీలో చేరుతారో ఆలోచించాలని చెబుతున్నాను.

(శ్రీ యస్. జయపాల్ రెడ్డి:—నేను ప్రియ మిత్రులు గోవర్ధనరెడ్డిగారి మంద బలము మీద ఆధారపడలేదు. ఆత్మ బలము పైన ఆధారపడివున్నాను. మాపార్టీకి వచ్చేది ఎలుకల బలము కాదు. ఒక్కడు నిలబడినా నైతికమైన బలం వుంది. రాజకీయ స్థిరత్వము గురించి వారు ప్రచారం చేస్తున్నారు. 11 సంవత్సరాల ఇందిరా పాలనలో కాంగ్రెస్ పార్టీ మూడు సార్లు చీలిపోయింది. జనతాపార్టీ చీలిక గురించి మాట్లాడే హక్కు వారికి ఏమి వుంది?

Sri B.T.L.N. Choudary (Anantapur) :—Is this Hon'ble Hous or a public platform ; This cannot be used as public plat form. Mr. JaipalReddy is using it.

Sri S. Jaipal Reddy:—I have also come to doubt about the honour of this House with so many members of that calibre being elected to this House.

(Interruptions from Treasury Benches)

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, రాజకీయ స్థిరత్వం గురించి మాట్లాడుతున్నారు. 11 సంవత్సరాల ఇందిరా కాంగ్రెస్ పరిపాలనలో 28 సార్లు రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టి అధ్యక్ష పాలన పెట్టిన మాట నిజము కాదా ? ఇదేనా రాజకీయ స్థిరత్వము ?

(శ్రీ) కె. బాపిరాజు (కైకలూర్) :—దేశములో చాల ముఖ్యమైన యిస్యూలు వున్నాయి దీన్ని గురించి ఎందుకు మాట్లాడుతారు అధ్యక్షా, He was himself a member of the Congress previously.

Sri S. Jaipal Reddy:—I am proud I once b. longed to the Congress of Gandhi and Nehru and, not of Indira and Sanjay.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—It is the privilege of the Congress (I) members to speak lies and to speak through their hats since they have no heads.

(Interruptions)

Chairman:—Let no member interrupt. Sri Jaipal Reddy will continue.

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి:—ధరల స్థిరీకరణ గురించి మాట్లాడుతున్నారు. ప్రచారానికీ సరిపోతుంది. అబద్దాల ప్రచారం లో మా కంటే వారే గొప్ప వారని నేను ఒప్పుకొంటున్నాను. Let us refer to facts and figures. I am referrimg to the facts and figures presented by the Government of Indira Gandhi during Emergency.

(Interruption by Sri Venkatanarayana Reddy)

చైర్మన్:—వెంకటనారాయణరెడ్డిగారూ, వారి అభిప్రాయమును తెలియ చేస్తున్నారు. మీరు అభ్యంతరం తెలియచేయకూడదు.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి:—మేము పెట్టే అల్లరి కంటె వారి సభ్యులే ఎక్కువ అల్లరి చెడుతున్నారు.

(కేకలు)

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మా కంటె వారి సభ్యులే ఎక్కువ అల్లరి పెట్టి వారిని మాట్లాడనివ్వడం లేదు, వారు కూడా అల్లరి చేస్తామని చెబుతున్నారు.

చైర్మన్:—దీనిలో పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమీ లేదు. వ్యక్తిగత ద్వేషం లేకుండా వారి వారి అభిప్రాయాలను తెలియచేయవచ్చు. ఏమైన మాట్లాడడానికి అవకాశం వుంది. ఆయనను మాట్లాడనివ్వండి.

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి: - నిన్న వారు డబ్బాలు కొడితే విన్నాం. ఇవాళ దెబ్బలు కొడితే వారు పినాలి.

Dr. R.M. Manohar (Achampet):—I want him to accept one fact I would ask Mr. Jaipal Reddy whether he was not appointed as Commander of the Indira Brigade of the Andhra Pradesh Congress Committee Let him tell whether it is a fact or a lie.

Sri S. Jaipal Reddy:—Mr. Manohar did have the privilege of working with me and I am only sorry that, having worked with me, he should have degenerated so much.

Sri P. Govardhan Reddy:—This is personal abuse.

Chairman: —I appeal to the House not to interrupt the hon. Member.

(శ్రీ) పి. వెంకటరావు (నూజీవీడు):— మా పార్టీని విమర్శిస్తూ వారి పార్టీ పొగడుకొంటూ ఇంకొక అరగంట పైము మీరు యిస్తే మాట్లాడమనండి. ఇక్కడ హౌస్‌లో వున్న మెంబర్లను బీలిటిల్ చేస్తు కాని, అవమాన పరిచే మాటలు కాని మాట్లాడకుండా యిష్టము వచ్చినంత సేపు వారి మాట్లాడమనండి. మాట్లాడడానికి మాకు కూడ అవకాశం వస్తుంది. బీలిటిల్ చేయకుండా మాట్లాడమనండి. Don't belittle the House or the members.

Sri S. Jaipal Reddy :—I am also anxious that the dignity of the House should not be belittled through a silly behaviour.

10-40 A.M. ధరల స్థిరీకరణ గురించి చెబుతున్నారు. జనతా పార్టీ కాలములో ధరలు పెరిగాయని ప్రచారం చేశారు. Now I am speaking from figures of the Government of India-The wholesale price index during the period of Indira Gandhi from 1971-77 rose by 13 points every year. During second year of Emergency the wholesale price index went up by 20 points and as against this dismal record of Indira Congress, 'regime, let us examine the record of Janatha Party Government. During the two years of Janatha Party Government the prices went up, only by 1. 7% per annum as against 13 points of Indira Congress' regime. శాంతి భద్రతలు కొరతబడినవి, హరిజనులపైన అత్యాచారాలు జరిగాయని ప్రచారం చేశారు. మేము తగాదాలలో వుండి ఆ ప్రచారాన్ని బ్రేక్ చేయలేదు. కాని మీ 11 సంవత్సరాల పరిపాలనా కాలములో ఏమి జరిగిందనేది మనకి చేస్తున్నాను. I am again speaking from the figures of Government of India. హరిజనులపైన 11న వత్సరాలలో ఒక లక్ష అత్యాచారాలు-ఎగ్జాక్టీ-కాటా ఫిగరు కాదు

Sri N. Amaranath Reddy:—Are we referring to the performance of the 11-year rule of Indira Gandhi? You talk about the Governor's Address. Why do you talk other things.

Sri S. Jaipal Reddy:—Mr. Amarnatha Reddy was a member of the Cabinet which was a party to the draft of the Governors Address which contained a reference to Indira Gandhi. It was you who provoked me to speak about her and it is to your disadvantage.

Sri N. Amaranath Reddy:—We talked about 20-point formula; we never mentioned about performance of 11 years.

Sri S. Jaipal Reddy:—We know the 20-point formula; there is only one-point formula and that is remaining in power and getting into it. 11 సంవత్సరాల పరిపాలనా కాలములో ఒక లక్ష అఘాయిత్యాల ఉదంతాల గురించి మనవి చేస్తాను. మతసంబంధ ఘర్షణల గురించి చెబుతున్నారు ఈ 11సంవత్సరాల కాలములో మూడు వేల మతసంబంధ ఘర్షణలు దేశములో జరిగాయనేది మరిచిపోవడానికి వీలు లేదు సాలీనా లెక్క వేసుకుంటే 11 సంవత్సరాల కాలములో ఎమర్జన్సీని డైనమిక్ డికేడ్‌గా అభివర్ణించారు–సరాసరిగా 181 మంది చనిపోయినారు మత సంబంధ ఘర్షణలలో. 1477 మంది మత సంబంధ ఘర్షణలలో గాయపడ్డారు ప్రతి సంవత్సరం. ఇక ఆర్థిక ప్రగతి గురించి పరిశీలన చేద్దాము. జనతా పార్టీ రెండు సంవత్సరాల కాలములోనే Real national income rose by 5.5%per annum as against 2.8%of Indiras. rule. These are facts and figures-I am not trying to mount any propaganda. Per capita income during the two-year rule of Janatha party rose by an annual average of 4% as against 0.6% of the 6 year rule of Indira Gandhi-i.e., 7 times more than the period of Indira Gandhi- I am submitting with all the humility I can command ఇక అసెంప్లాయిమెంటు గురించి ఆలోచన చేద్దాం.

Mrs. Indira Gandhi's regime was adding 42 lakhs. of unemployed people every year to an already existing backlog of 22 crores of unemployed people. But I am proud to tell you during the 2-year rule of Janatha Party not a sirgle unemployed person was added to that back-log. If this is not achivement Mr. Speaker you may kindly consider. జాగారెడ్డిగారు ఎప్పుడు లేచినా ముఖ్యమంత్రిగారు ఎప్పుడు లేచినా ఫుడ్ వర్క్ వర్క్ గురించి చెబుతారు. 11 సంవత్సరాలలో ఏనాడూ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం పెట్టలేదు. జనతా ప్రభుత్వం పెట్టగలిగిందని ఎప్పుడైనా మీరు నిజాయితీతో ఒప్పుకున్నారా ?

Sri N. Amarnatha Reddy:—It was during Indira Gandhi's regime that the Food for work programme was commenced; it was approved by the then Cabinet.

Sri P. Govardhan Reddy:—It was started by Indira Gandhi but not properly implemented by Janatha Party.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—Your Government has not utilised and distributed even a single tonne of foodgrains.

(Interruptions)

Sri M. Srinivas Rao:—This is a discussion on Governor's Address ; he has to speak on that. That is the subject matter of discussion. He can make references. But the entire trend is that he is trying to speak about the performance of the Janatha Government. This is out of context and should not be allowed.

Chairman:—He is making a comparative study of the Janatha Government and the Indira Congress Government.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—The Governor's Address referred to the Janatha rule as a "winter of discontent and despair. I am trying to show that Janatha rule was in fact a heaven in which milk and honey over lowed ఫుడ్ ఫర్ వర్క్-ప్రోగ్రాం గురించి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఆలోచన ఉంది. 11 సంవత్సరాలు పరమ రహస్యంగా వుంచారు ఆ రహస్యాన్ని జనతా ప్రభుత్వం బయట పెట్టి దని చెబుతున్నారు మనవారు. రెండు సంవత్సరాల జనతా ప్రభుత్వకాలములో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద 40 crore man-days were generated. It is a result of this no back-log of unemployment was added to 2.2 crores of unemployed people bequeathed to us by the regime of Indira Gandhi

(Interruptions)

ఇందిరా కాంగ్రెస్ యొక్క మూలధనం ఏమంటే ప్రజలలో వున్న నిరక్షరాస్యత, అజ్ఞానం. అందుచేత జనతా ప్రభుత్వం అడల్ట్ ఎడ్యుకేషను ప్రోగ్రాం చేపట్టింది; రెండు సంవత్సరాలలో 56 లక్షల.....

(ఇంటరప్షన్స్)

శ్రీ జ్ఞానప్రకాశం (దర్శి):—అన్ని అబద్ధాలు చెబుతున్నారు. జనతా పార్టీ గురించి మాట్లాడుతున్నారు, చేతకాని ప్రభుత్వం మూలపడిపోయిన ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారు.

Sri S. Jaipal Reddy:—If the members do not know what can be spoken on the Governors Address, the Speaker can hold a class in which they can be taught some lessons.

శ్రీ జ్ఞానప్రకాశం:—ఎమర్జెన్సీని ఆనాడు ఆయన సమర్థించారు.

శ్రీ ఎన్ నరసింహారెడ్డి:—అధ్యక్షా, మమ్మల్ను మాట్లాడనివ్వడం లేదు, మేము కూడ వారిని మాట్లాడనివ్వము.

(ఇంటరప్షన్స్)

Sri S. Jaipal Reddy:—During the two-year rule of Janatha party 56 lakhs of people were benefited by the scheme of adult education as against 5 lakhs of Emergency rule of 2 years. This, I just want to bring to yournotice. 65,000 wells were sunk during the two years while 13,000 of the emergency rule. In 1966 people living below the poverty line were twenty four crores. They rose to 42 crores duirng the eleven year rule of Indira Gandhi. ఇప్పుడు మేము పోషలిజం తెస్తామని చెబుతున్నారు. పోషలిజం గురించి చెప్పనివారు ఎవరూలేరు. పోషలిజం గురించి మనం చరిత్రలోకి చాలా దూరం పోవలసిన అవసరం లేదు. ముసోలిని, హిట్లర్ కూడా పోషలిస్టులే. ఈ పోషలిజం పదాన్ని ప్రయోగించి ప్రజలను మోసగించే నాయకుల గురించిజాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు మేము తిరిగివచ్చామని చెబుతున్నారు. మీకుఉత్తరప్రదేశ్‌లో 51సీట్లు వస్తే 1976లో మాకు 85 సీట్లు వచ్చాయి అదేవిధంగా మీకు బీహారులో 81 సీట్లు వస్తే ఆనాడు మాకు 54 సీట్లు వచ్చాయి. ఆనాడు మాకు అన్ని సీట్లు వచ్చి మేము పోతే తక్కువ సీట్లు వచ్చిన మీరు ఎన్ని రోజులు ఉంటారు ? 10.50 A.M

శ్రీ కె. వెంకటరామయ్య:— అధ్యక్షా పాయింటు ఆఫ్ ఆర్డరు. మొన్నటి ఎలక్షన్సులో శ్రీ జైపాల్ రెడ్డిగారు మెదక్‌లో నిలబడి చిత్తుచిత్తుగా ఓడిపోయాడు. కాని ఆయన ఏ విధంగా రిజైన్ చేయకుండా ఉన్నాడు ? ప్రజలు ఆయనను రిజక్టు చేసారు. He ought to have resigned. He should not have been in the seat.

Sri S. Jaipal Reddy:—Mrs. Gandhi herself was trounced in Rai-Bareli in 1977. She won in 1979. I thought I had a chance of trouncing Mrs Gandhi in Medak and then expose. I am going on record. I will contest against Mrs. Gandhi in Medak again and trounce her. చరిత్రలో అటువంటి ఘట్టాలు చాలా వచ్చాయి. అవి మనకందరికీ తెలుసు. బ్రిటన్‌లోని ప్రజలు ఒకసారి చార్లెస్ 1 చక్రవర్తి తలను నరికివేసారు. ఆ తరువాత క్రామ్‌వెల్ పరిపాలనకు విసుగెత్తి చార్లెస్ 2 ను రాజ్యానికి తీసుకొని వచ్చారు. It is known as restoration period in British history ఆ కాలంలో జరిగిందేమిటి ? ఆ రెస్టొరేషన్ పీరియడ్‌లో న్యాయం అన్యాయంగా, స్వాతంత్ర్యం అవసరం లేని వస్తువుగా All the values of Republicanism in Cromwell's period were topsy turvied. తిరిగి ఇందిరాగాంధి అధికారంలోకి వచ్చింది కనుక మన దేశంలో సరిగా అదే జరుగనున్నది. స్వేచ్ఛను అవసరం లేని వస్తువుగా, భారత దేశాన్ని సంజయగాంధీ సామ్రాజ్యంగాతయారు చేసే ప్రయత్నం ఇప్పుడు జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈనాడు సంజయగాంధీ రంగస్థలం మీదకు

వచ్చాడు. ఆయన వెంట భావన్ వచ్చాడు. ఆయన వెంట యశపాల్ కపూర్ వచ్చాడు. ఆయన వెంట జగన్ మోహన్ వచ్చాడు. కనుక ఎమర్జన్సీ పరిపాలన చక్కగా తిరిగి వచ్చిందని నేను మనవిచేస్తున్నాను. (చాలామంది సభ్యులు లేచిరి)

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమయత్‌నగర్):—అధ్యక్షా, పాయంటు ఆఫ్ ఆర్డరు. He cannot bring the name of somebody who is not in this House to defend himself or herself, whoever it is.

(Interuptions)

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—ఎమర్జన్సీలో జైపాల్ రెడ్డి వారిని భుజాన వేసుకొని ఇప్పుడు వారిని విమర్శ చేస్తున్నాడు. ఎమర్జన్సీలో జైపాల్ రెడ్డి ఎక్కడున్నాడు ?

(చాలామంది సభ్యులు లేచిరి)

శ్రీ ఎన్ ఎస్.ఎన్. రెడ్డి:—చెన్నారెడ్డిగారి కొంగు దొరికింది.

Sri P. Venkat Rao:—We are taking objection to the words of Mr. N.S.N. Reddy. He has got every right to speak, but he has no right to cast aspersions of this kind. He has to withdraw his words, otherwise we will move for his expulsion from this House.

Chairman :—It will go out of record.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:—గౌరవనీయులైన శాసనసభ్యులు ఒక సభ్యురాలు గురించి ఆ విధంగా అసభ్యకరంగా మాట్లాడడం అభ్యంతరకరం. ఇది సాంప్రదాయం కాదు అది ఎక్స్‌పంజ్ చేయాలి. ఆయనమీద యాక్షను తీసుకోవాలి, ఇది ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయాలి,

Chairman:—It will be expunged if necessary.

(Interruptions)

శ్రీ కె.గోవిందరావు:—దీనిపైన ఎక్కువ చర్చ జరగడం భావ్యం కాదని నేను అనుకొంటున్నాను. అటువంటి మాటలు వారు అని ఉంటే వాటిని వెంటనే ఎక్స్‌పంజ్ చేయాలని, దానిమీద ఇక డిస్కషన్ను చేయవద్దని కోరుతున్నాను.

Sri P.Venkat Rao: —Expunging it is all right. It is the right of the Chair. With all honour to this House, let him withdraw.

శ్రీ ఎన్.ఎస్.ఎన్ రెడ్డి:— అధ్యక్షా చెన్నారెడ్డిగారు మగవాడు. చెన్నారెడ్డిగారి కొంగు దొరికింది అన్నాను. మా భాషలో కొంగు దొరికింది అంటే అండ దొరికింది అని అర్థము. మీరు తెలుగు నిఘంటువు చూడండి, మా జిల్లాలో కొంగు దొరికింది అంటే అండ దొరికింది అని అర్థము. అది తప్ప నాకు వేరే దురుద్దేశము లేదు.

చైర్మన్:—గౌరవ సభ్యులు దానికి అభ్యంతరం చెప్పినప్పుడు మీరు ఆ మాట విత్‌డ్రా చేసుకోవడం మంచిది.

శ్రీ ఎన్.ఎస్.ఎన్ రెడ్డి:—మా జిల్లాలో ఎవ్వరికైనా కొంగు దొరికింది అంటే అండ దొరికింది అని అర్థము. దానికి అభ్యంతరం ఉంటే దానిని విత్‌డ్రా చేసుకోవడానికి నాకు అభ్యంతరము లేదు.

(Interruptions)

Chairman:— In deference to the wishes and sentiments of the House, he has withdrawn it.

శ్రీమతి కె. పద్మావతమ్మ (రాజంపేట): —ఇక్కడ స్త్రీ సభ్యులు ఉన్నారని వారు కూడా మీతోటి సభ్యులు అని తెలుసుకొని కొంచెం సెన్సెస్‌లో మాట్లాడితే బాగుంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జి.నాగేశ్వరరావు(పొన్నూరు):—ఈ హౌసులో లేని వారిని గురించి మాట్లాడడం మంచిది కాదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—అధ్యక్షా నేను పాయింటు ఆఫ్ ఆర్డర్ రైజు చేశాను. నాకు రూలింగు కావాలి. నేను పార్లమెంటు మెంబరుగా ఉన్నాను. నేను ఎప్పుడూ ఎవ్వరినీ విమర్శించ లేదు. వారికి స్త్రీ పైన ఉన్న గౌరవము చూసే మేమంతా ఇటు రావలసి వస్తున్నది.As far are as the other comments I am too thick-skinned. I dont care. I am used to such things . . .

(Interruptions)

చైర్మన్:—అవి స్పీకరుగారు చూస్తారు.

Sri S.Jaipal Reddy:—Karl Marx said" workers of the world uniet you have nothing to lose except chains. On the periodical lines Defectors of the world prostrate, you have nothing to lose except shame and honour".

Sri G.Rajaram:—Was not Mr.Jaipal Reddy a defector at some time ?

Sri S. Jaipal Reddy:—I was expelled from the Congress Party. So, I joined the Opposition Party. I was suspended. I am not a defector and I will never defect.

Sri A.Veerappa:—Mr. Jaipal Reddy argues suspension is better than defection.

Sri S. Jaipal Reddy :—Suspension befalls on a hero.

Chairman:—Your time is over, Mr.Jaipal Reddy.

Sri S. Jaipal Reddy:—I did not speak for 15 minutes. If they do not allow me to speak, what can I do? As Opposition Leader, I should have at least one hour.

Sri M. Srinivasa Rao:—Mr. Jaipal Reddy claims to be the Leader of the Opposition. It is not a fact. Ruling may be given on this.

Chairman:—He is initiating the debate from the Opposition side.

Sri M. Venkaiah Naidu:—He is the leader of the single largest Opposition Party in the Assembly.

Chairman:—That will be looked into.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—తిరిగి భారత దేశంలో ఎమర్జన్సీ పరిస్థితులు వచ్చినవి. Today we are already experiencing undeclared emergency with the arrest of honest Police Officers like Mr. K. N. Singh. ఢిల్లీలో తిరిగి ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చేపట్టిన తరువాత రేట్లు పెరిగాయి, ఢిల్లీ లో మిట్టమధ్యాహ్నము డెకాయిటీలు జరుగుతున్నాయి. ప్రయిస్ లైను పెరుగుతూ ఉంది, ఆగడం లేదు. కాబట్టి ప్రజలలో మాత్రం ప్రతిక్రియ తప్పదు. మీకు అనతి కాలంలోనే పరాజయము, పరాభవము తప్పదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ దోణంరాజు సత్యనారాయణ:—గవర్నరు ప్రసంగం ఈ రాష్ట్రానికి సంబంధించింది. కాని ఇంతవరకుఇక్కడ మాట్లాడినదంతా కేంద్రానికి సంబంధించిన విషయం. దీనిని దయచేసి క్లారిఫై చేయాలి.

Sri S. Jaipal Reddy:—Mr. Speaker, Sir, you kindly arrange a class for them.

11.10 am.

Sri M. Venkaiah Naidu:—Sir, He is saying that the issues within the purview of the State should be covered. Shall I remind the House that the same Hon'ble Member yesterday raised an issue concerning the Parliament?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ఇంత విజయం మీకు వచ్చినా, మాకు పరాజయం వచ్చినా, మీ పార్టీలో ఒక అపరమహానుభావుడు ఉన్నాడు. ఎమర్జన్సీలో ఉన్నాడు. అతడు సంజయ్‌గాంధి. ప్రతిపక్షాలకు, ప్రజాస్వామ్యానికి ఆయన అపరమహానుభావుడు. I am wishing with all my heart all strength to belbow? Sanjay Gandhi so that he can destroy Indira Congress and restore demoracy in this country. ఈనాడు ఏదో నారాయణపూరులో సంఘటన జరిగితే, ఆ సంఘటనవల్ల యు. పి. ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయాలని ఒక వాదం ఉంది. If Narainpur incident is the norm, the Government of Mr. Channa Reddy should have been dismissed thousand times by now. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఏవిధంగా ఆరంభమయిందో మనవిచేస్తాను. It started with the killing of a Harijan in Chaderghat police station and proceeded with the raping of Rameeza Bee a Muslim woman in Police Station. The rape of Rameeza Bee was proved through judicia inquiry. ఈకీలా సంఘటన మీకు తెలుసు, ఒక ఆర్. టీ. సి బొర్టరును చంపారు. అప్పుడు మొత్తం ఆంధ్రదేశంలో లా అండ్ ఆర్డరు లేకు డా ఎన్నో సంఘటనలు జరిగాయి. కమ్యూనల్ సంఘటనలు నల్లగొండలో, బోధన్‌లో, హోల్డు సిటీలో ఇంకా అనేకచోట్ల జరిగాయి. In the last two years, the old city, has been under curfew formally and informally. లా అండ్ ఆర్డరు విషయంలో రెండు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం రికార్డు గురించి చెపుతాను 1977లో 1029 మర్డర్సు అయితే 1978లో 1116 మర్డర్సు, 1979లో ఎక్కు.

ప్రగతిలో 1917, జనవరి 121 మర్డర్లు జరిగాయి. ఇందిరాగాంధీగారి సిద్ధాంతపర్యం మెదక్‌లో ఆ పార్టీవారు ఫిబ్రవరి 1వ తేదీన ఒక మర్డరు చేయడం జరిగింది. February was inaugurated with a murder in Medak. Riots, In 1977, 2400. In 1978, 3835. In 1979, 4491 and in January 1980 300. They were provided to me by the Addl. I.G. of Police (Crimes). Of course, he does not provide them to you, because you are not interested in them. కనుక లా అండ్ ఆర్డరు గురించి కాంగ్రెసు-ఐ పార్టీ వారికి చెప్పే అర్హత లేదు. ఇందిరా కాంగ్రెసు అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఎంతటి అధికార దుర్వినియోగం జరిగిందో ఎన్నిక ముందు ఎంతటి కలెక్షన్లు జరిగాయో ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఎక్కడా జరగలేదు 1978లో ఆంధ్రా కాంగ్రెసు ఓటు చేసిన పాపానికి Andhra Pradesh was turned into a hunting and looting ground for the collection of election funds for the only congress government in the country నాదెండ్ల భాస్కరరావుగారి నుంచి ఎక్కెజు. కమర్షియల్ టేక్సెస్ పోలియోలు తీసివేసారు.

In 3 months' we witnesse the rise and fall of Nadendla Bhaskara Rao as we witnessed the rise and fall of the Third Reich and the riseand fall of the Roman Empire. ఎక్సైజు కంట్రాక్టర్లనుంచి, షావుకారి నుంచి, పర్మిట్ల నుంచి రూమారు ఒక కోటి రూపాయలకంటే ఎక్కువే వసూలు చేశారు. ఎక్కడికి పోయింది అదంతా? ఆడిట్ వేసి నిరూపిస్తాము. ఇప్పుడు ఢిల్లీలో ఉన్నవారికి గాని హైదరాబాదులో ఉన్నవారికి గాని అంటి సిద్ధాంతాలు లేవు. పరిశ్రమల డిపార్టుమెంటులోను, కమర్షియల్ టేక్స్ డిపార్టుమెంట్‌లోను. ఇంకా ఉన్న వన్ని డిపార్టుమెంట్స్‌లోనూ ఈ కలెక్షన్లు జరిగాయి. ఏ మంత్రి అయినా చెప్పగలడా ఈ కలెక్షన్లు జరగలేదని.

Sri N. Amarnath Reddy:- Mr. Jaipal Reddy is levelling personal charges. It is not good. We have not collected funds. We take a challenge.

Sri S. Jaipal Reddy:— I will give it in writing' Will you agree for an enquiry. If I do not prove the charges, I will face the legal consequences.

Sri N. Amarnath Reddy:—He is not the marshall for an enquiry It is not a Military Government.

Sri S. Jaipal Reddy:— I am a responsible Member of the opposition. I am levelling specific allegations, If you prepared to appoint a Judicial Enquiry, I am prepared to give my charges in writing. I am prepared to take the legal consequences.

Sri N. Amarnath Reddy:— We have seen the Vidyalingam Report. Why do you talk about the Commissions?

Sri S. Jaipal Reddy:— What about the Shaw Commission, Guptha Commission? Are you prepared to take the challenge?

(Interruptions)

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—సింగరేణి కాలరీస్‌లో కలెక్షన్ చేశారు. హోటల్ సెట్స్ విషయంలో కలెక్షను చేశారు. కమిషన్లు కాలం పోయింది. కలెక్షను కాలం వచ్చింది. ఈ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో, కలెక్షన్ల సందర్భంలో, సెలక్షన్ల సందర్భంలో డ్రివుట్ గురించి మరిచిపోయింది. రాష్ట్రపభుత్వం 200 కోట్ల రూపాయల పరిణామిక కేంద్రప్రభుత్వానికి ఇచ్చింది. వచ్చిందా లేదు. అది మీ అసమర్థత కాదా? గవర్నర్ పరిధంలో డ్రివుటును ఇన్ని కోట్లు ఇచ్చాము, అన్ని కోట్లు ఇచ్చాము అని చెప్పుకున్నారు కానీ మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటివరకు డ్రివుట్ ఏ ఒక్కరికైనా ఇచ్చాడా ఖర్చు కాలేదు. అప్పుడు ఒక కొత్త ఉత్పాదక కార్యక్రమం ఒకటి మొదలు పెట్టారు. అది కొత్త తాలూకాలు ఉత్పత్తి చేయడం. పిల్లలు టాయిన్ కావాలని అడుగుతున్నట్లుగా వారికి కావాల్సిన తాలూకాలు పిల్లందరూ అడగడం, ముఖ్యమంత్రిగారు వాళ్లందరికి ఆ టాయిన్ ఇస్తూండటం జరుగుతున్నది. I never asked Collector made the recommendation for me. But you are asking the Chief Minister. In my case Collector made recommendation and Chief Minister conceded because he has no alternative.

శ్రీ కె. వెంకటాస్వామయ్య:—మనిషి మనిషికి ఒకే న్యాయం ఉండదు, పరిస్థితివారికి ఒకే న్యాయం ఉంటుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— ఇప్పటికి 90 తాలూకాలు అయిపోయాయి. గవర్నరుగారి ఎడ్రిసులో ఉంది. అవి ఏమిటి? ఎక్కడ పెట్టారు? యమ్.యల్ ఏ లు మా పూరులో తాలూకాలు పెట్టాలంటే మా వూరులో అంటున్నారు. ముఖ్యమంత్రిగారి వూరులో మరెక్కడలేదో—15 వేల పాపులేషన్ కూడా లేదు అక్కడ కూడా ఒక తాలూకా అంటే? వాకాడులో ఒక తాలూకా—రెవెన్యూ మినిష్టరుగార్కి ఒక తాలూకా. ఈ విధంగా తాలూకాలు తయారై పోతున్నాయి.

11. 20 am. ఇంక పంచాయతీ రాజ్ వ్యవస్థలో రెండు సంవత్సరాల నుంచి ఎలక్షన్లు పెడతామని అంటూనే ఉన్నారు. మాకు వమ్మకం లేదు. మీరు పెడితే మీకు స్వాగతం. ఎన్నికలు రెండు దఫాలుగా పెట్టి ప్రజల డబ్బును దుబారాగా ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఒకే దినం పెట్టండి. మీరు పార్టీ పద్ధతిని అన్నింటికి పెడితే మాకు అభ్యంతరము లేదు. కాని ఈ పార్టీ పద్ధతి కేవలం పంచాయతీ సమితుల పదవుల వరకే పరిమితం చేయడం అనేది కుటిల రాజకీయ పద్ధతితో జరుగుతున్నదని నేను మనవి చేస్తున్నాను. మీకు ధైర్యము ఉంటే పార్టీ పద్ధతిని పంచాయతీ రాజ్ వ్యవస్థలో అన్ని దశలలో పెట్టమని నేను సభాముఖంగా మనవి చేస్తున్నాను.

లాండు మార్కెట్ సెస్—మాకు అభ్యంతరం లేదు. కానీ దాని రూపురేఖలు ఏమిటి? ఈ విధంగా ముఖ్యమంత్రిగారి పరిపోజల్సు ఏన్నో—అధ్యక్షా, దానికి చరిత్ర కావాలి, పెద్ద కథ కావాలి. పాస్ బుక్స్ గురించి పరిశీలన గవర్నరు గారి ప్రసంగములో ఉంటూనే ఉంటుంది. ఇంక విలేజి టార్గెట్ పోర్టు స్కీము. ఈ స్కీము 20 వేల గ్రామాలకు అన్నారు, నేను

దీనిపైన ఛాలెంజి చేస్తున్నాను. This is a patent falsehood Mr. Speaker Sir. ఇప్పుడు లో కాస్టు హావుసెస్. 3,50,000 ఇల్లు కట్టా మన్నారు. ఏమిటి కాన్‌సెప్ట్? అవి ఇళ్లు కాదు, మురికివాడలు, అవి యిళ్లని చెప్పుకోడానికి మీకు ఏమాత్రం బిడియం లేకపోతే నేను ఏమి చేయాలి? 1979లో గవర్నరు గారి ఎడ్రసులో—ఆయన చాలా పెద్దమనిషి—ఆయనచే ఎన్ని అబద్దాలు చెప్పించారో చెప్పడానికి వీలులేదు. I am quoting from 1979 Governor's Address and I am not speaking from my memory: "Efforts are being made to mobilise maximum land from different agencies like the Housing and Urban Development Corporation, the General Assurance Corporation and Life Insurance Corporation and take up construction of 50,000 permanent houses in rural areas and another 50,000 in urban areas". You are referring to 3500 slums which are constructed with the funds given by the Janatha Government under the Food-for-Work Programme. ఇది ఏమి ఘనతని మనవి చేస్తున్నాను.

ఈ గవర్నరుగారి పర్సనంగములో 2 నెలల డాక్టర్సు స్ట్రయిక్ జరిగి లక్షలాది కోట్లాది పేషంట్సు నష్టపడితే దాని గురించి రిఫరెన్సు లేదు టీచర్సు స్ట్రయిక్ వారు ఏమి అడుగుతున్నారు? డైరక్ట్ పేమెంటు అడుగుతున్నారు. వై షుడ్ ది గవర్నమెంటు ఎగిరి. ఈ ప్రభుత్వం మేనేజిమెంట్లతో తొత్తయిపోయింది ఈ ప్రభుత్వంలో ఉండే మంత్రులు మేనేజమెంట్లకు తాబేదార్లు అయ్యారు. వారు అడిగిన కోర్కె ఈ ప్రభుత్వం ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను.

వీరు రెండు సంవత్సరాలలో చేసినవి ఏమిటంలేదు— బీబీనగర్ —నడిగూడెం లైను, స్టీలు ప్లాంటు, రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్, ఫుడ్ ఫర్ వర్క్ పొగాకు—ఈ నాలుగు మంచి పనులు చేశారు. దీనికి కూడా కేంద్ర జనతా ప్రభుత్వమే కారణభూతం కాబట్టి ఈ గవర్నరు గారి పర్సనంగానికి ధన్యవాదాలు తెలుపలేక దుకు విచారిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

* Dr. R. M. Manohar : —I am standing before you as a Legislator belonging to the Scheduled Caste Community. I have finished my 53 years and I have entered my 54th year. As a boy from a thatched hut, I have had the good fortune not only to travel all over India but all over the world. When I go back to may childhood days, I would like to recollect as to how an untouchable in a small village is treated. I would like to inform this House, in those days, untouchables were kept far away from the main village. We were not allowed to draw water from the common well. We had to go about 5 miles to fetch drinking water. I am a living example of Mahathma Gandhi, Pandit Jawahalal Nehru, Motilal Nehru Indira Gandhi and almost all leaders of the country. I am living example today because today an untouchable is speaking before you. Therefore, I would like to pay in my tributes to those leaders who had made the untouchables to live like human beings.

అధ్యక్షా, మా మాత, మహంకాళి, మా శక్తి- ఎదురులేని ఇందిరా గాంధీ గారికి, పూజ్యులు, పెద్దలు అయిన డాక్టరు సీలం సంజీవరెడ్డి గారికి మా పూజ్యులు పెద్దలు ఆయిన డాక్టరు చెన్నారెడ్డిగారికి ఈ రాష్ట్రంలో, ఈ దేశం రుణపడి ఉన్నదని చెప్పి నేను మనవిచేస్తున్నాను.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు:— మొన్నటివరకు సంజీవరెడ్డిగారిని నానా మాటలు అన్నారు.

* Dr. R. M. Manohar:— I have always stood on one platform. I hope my friends will respect the voice of harijans in this country. I am not going to be like Jaipal Reddy. I will not involve myself in any sort of criticism. I beg of you to listen to me. This is the voice of the harijans of India.

అరే హరిజనా ఇక్కడికి రారా అంటే అరే అంటే తురే అంటాడు హరిజనుడు. ఆ రకమైన బలము, అధికారం, శక్తి శ్రీమతి ఇందిరా గాంధీ తప్ప ఎవ్వరు ఇవ్వలేరని మనవిచేస్తున్నాను.

The frontiers of this country were in danger. The unity of this country was in peril. The lives of millions of poor people were in danger but for the bold stand taken by our beloved President of India Dr. Neelam Sanjeeva Reddy. This country has once again established, and because of the bold and courageous action taken by our beloved President of India Dr. Neelam Sanjeeva Reddy, the Parliament has been dissolved and fresh elections have been ordered. The fate of this country was hanging in the air.

As you know, I as an ordinary man, have spoken to Ayathulla Komeini in Iran. I told them that Mahatma Gaadhi, through non-violence, had brought revolutionary changes in India. He asked me to which religion I belong, I said I am a Hindu but I told him that I do have faith in Islam and Christianity because we are children of one God and asked him to restrain from violence likewise I spoke to President Carter also just for the sake of a few Americans we should not go to war and create confusion and conflict among different races. At that time, our country did not have a Prime Minister who could speak to the world. To-day, you see thousands of leaders from all over the world are looking at India, and to-day India is going to play a vital role in shaping the destinies of not only Indian human race but of the entire world

I would like to tell you that I do not want to criticise anybody, though Mr. Jaipal Reddy was instrumental in building me up. unfortunately his talents and energies are not used properly, I think so.

Anyway, our Governor, with whom I have got a link was a Scout Master and I had the good fortune to do my Scout-hood Badge in London. The Governor in his humble Address has correctly mentioned the name of Indira Gandhi. What is Indira Gandhi? She ma

not be able to give us everything that we want. She has given the harijans to live a life with dignity and equality. We are proud of her and of our own leaders All of those sitting on the Treasury benches are members having principles.

Particularly the food-for-work programme was actually started by Indira Gandhi during the time of Sri. Vengala Rao. We had to surrender foodgrains. To day in my own constituency I have to get 1, 100 tonns of foodgrains for the work which has been completed. We have constructed school buildings and we have constructed roads. If you go to Achampet where here were no roads once it is now humming with activity It was once a land of criminals. Now it is progressing To-day people are very happy. This was a neglected area of Telangana where there was dearth of drinking water, When the question of providing protected water for Vatwarlapalli came, our Government was able to sanction the money just on a telephone.

There is the Dindi Right Canal, On accout of it, lot of area of Achampet was submerged. Water overflows there for three months. It enters the Nagarjunasagar and then to Krishna. People living in this area don't get a glass of water. Some people are trying to sabotage. I am sure that our Chief Minister will do justice.

On your way to the Begumpet Air Port there is one Railway Crossing. People are made to wait at Begumpet Railway Crossing for a number of hours.. In this State we don't have one over bridge even. refferred this matter to the Railway authorities. They say that the State Government is not able to sponsor or provide necessary funds. Since the Finance Minister Sri Rajaram is here I would appeal to him to see that this is taken up.

About communal distrubances in Hyderabad I would like to say one thing.

میں اپنے بھائیوں سے یہ کہونگا کہ ہم ہر مسلمان سے محبت کرتے ہیں ان کا آدر کرتے ہیں ہندو بھائی بھی مسجدوں میں جاتے ہیں میں خود بھی محبوب سبحانی کے چلہ کو جاتا ہوں خود ہندو دھرم کی بنیاد ہر مذہب سے محبت ہے۔ یہاں ایسے حرکتیں نہیں ہو سکتیں نہ پاکستان ایران یا عراق نہیں ہے ۔ مجھے افسوس ہیکہ پاکستان میں مسٹر بھٹو کو سولی پر چڑھا دیا گیا ۔ یہ ہندوستان ہے جہاں ہر مذہب اور ہر قسم کے لوگوں کا چاہے وہ ہندو ہوں ۔ کرسچنس ہوں مسلمان ہوں احترام کیا جاتا ہے۔ یہاں ہندو اور مسلمان کا فرق نہیں کیا جاتا ۔

شری آمان اللہ خان :۔ چنا ریڈی صاحب کی حکومت میں ایک مہینے میں (۹۴) مسجدوں کو جلا دیا گیا ۔

ڈاکٹر منوھر :۔ میں اس پر افسوس کرتا ہوں ۔ چاہے وہ ھندو ہوں یا مسلمان میں ان کی ایسی حرکتوں کو کنڈم کرتا ہوں ۔

I condemn any activity which is against secularism of our

country. Ours is a democratic and secular country. Whether one is a Hindu or a Muslim and if he indulges in looting or murder or desecrating temples or mosques, it should be condemned.

India is a great country in the world. It has got its own social, ethical and spiritual values which cannot be found in any other country of the world. I have travelled widely to European countries USA East European, the Asian and also some African countries. My friend, India is a great country which has great cultural heritage. As such I appeal that no one should indulge in criticism but they should work constructively and thereby build up a good India. I would like to see India of Mahatma Gandhi's dream, of Pandit Nehru's dream etc. We are Indians and we are proud of it. We should not indulge in, criticism.

STATEMENT BY THE MINISTER FOR LABOUR

re: Declaration of 16th Febbrary 1980 as a paid holiday to factories and establishments.

Chairman:—Now the Minister for Labour will make a statement.

(శ్రీ జి. వెంకటస్వామి (కార్మిక శాఖా మంత్రి):—అధ్యక్షా ఈనెల 16వ తేదీన సూర్య గ్రహణ సందర్భంగా ఆరోజు వర్కర్స్‌కు సెలవు ప్రకటించాలని రేగ్డ్ యూనియన్ నాయకులు రిప్రజంట్ చేసినందువల్ల ఈ విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. మీ అనుమతితో ఆ ఎనౌన్స్‌మెంట్ చేస్తున్నాను. 'I am glad to announce that the Government of Andhra Pradesh had declared Saturday, the 16th February, 1980 as a paid holiday to all employees in factories and establishments in view of the rare solar eclipse.

(శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:—అధ్యక్షా లేబర్ మినిస్టర్ గారికి మనవిచేసేది ఏమిటంటే హైదరాబాదులో కర్ఫ్యూ పీరియడ్‌లో వేజెస్ ఇంకా ఇవ్వలేదు. దయచేసి కర్ఫ్యూ పీరియడ్ వేజెస్ కూడా ఇప్పిస్తే బాగుంటుంది.

Chairman:—It is not a question of wages. It is a declaration of holiday.

(శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:—ఫ్యాక్టరీలకు ఇవ్వలేదు

(శ్రీ బి. మచ్చీందర్ రావు:—ప్రైవేటు షాప్స్‌కు కూడా హాలీడే వుంటుందా?

(శ్రీ జి. వెంకటస్వామి:—గవర్నమెంట్ హాలీడే డిక్లేర్ చేస్తే అది అందరికి లభిస్తుంది.

MOTION OF THANKS TO THE GOVERNOR'S ADDRESS

(Discussion continued)

11.40. a.m. (శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో మన రాష్ట్ర ప్రజలయొక్క ప్రధాన సమస్యలు, అనేక సంవత్సరాలుగా వేధిస్తున్నాయో వాటి గురించి మొన్న ఎన్నికలు అయిన తరువాత పెడుతున్నటువంటి శాసనసభ సమావేశంలో కనీసం కొన్ని ప్రధానమైన అంశాలను అందులో కలుపుతారని

వాటికి తగిన నివారణోపాయాలను సూచిస్తారని ప్రజలు ఆశించారు. పెద్ద ఫ్యూసివ్ మాన్ డిడేట్ వచ్చినదని, వారి పట్ల చేయవలసిన కార్యక్రమాలు చేస్తామని అనేక తాళ్ల నాయకులు చెపుతూ ఉండడం మనకందరకు తెలుసు. కాని గవర్నరుగారి ప్రసంగంలో వ్యవసాయక రాష్ట్రం అయిన మన రాష్ట్రంలో ఏ ప్రధాన సమస్య అయితే వున్నదని మనం అంగీకరిస్తున్నామో, ఏ ప్రధాన సమస్యలు అయితే మేము పరిష్కరిస్తామని 20 పాయింట్స్ కార్యక్రమం అని చెపుతున్నారో వాటిగురించి ఒక మాట గాని, దానికి తగిన చర్యలు గాని లేవు. ఇంతవరకు తప్పించుకున్న భూస్వాముల యొక్క భూములను ప్రజలకు పంచడం కోసం హరిజనులకు నిజమైన ఆర్థిక ప్రగతిని సమకూర్చడం కోసం తగిన చర్యలు ఏమి తీసుకున్నామని చూస్తే ఒక్క మాట కూడ లేకుండా ఇడిచి పెట్టారు. ధరలు పెరుగుదల, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ స్ట్రీమ్ లైన్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొని, కొంత కాకపోతే కొంత అయినా ధరల పెరుగుదల వల్ల కలుగుతున్నటువంటి యిబ్బంది తగ్గిస్తారేమోనని ప్రజలు ఆశిస్తున్నారు. దానికి కావలసినటువంటిది ఏమైనా సూచన పాక్షియంగా అయినా యిందులో చేశారా అంటే ఏమి కనబడడం లేదు. అనెంప్లాయిమెంట్ గురించి ఒక మాట చెప్పాలి. దీనంతటిలో జాగ్రత్తగా చదివితే ఒక చిన్న పేరా కలిపారు. అనెంప్లాయిమెంట్ సాల్వ్ చేయడానికి రెండు వేల మందికి ఉద్యోగాలు యిప్పించడానికి సెట్విన్ అనే కార్యక్రమం ఏర్పాటు చేశామని, అందులో ఏదో ప్రయత్నం చేస్తామని చెపుతున్నారు. ఇంత ప్రధానమైన సమస్య విషయంలో ఆలోచన గాని, ప్రజల ముందు ఉంచవలసిన కార్యక్రమంగాని గవర్నరుగారి ప్రసంగంలో కనిపించడం లేదు. నేను నాలుగుసార్లు శాసనసభకు ఎన్నిక అయ్యాను. ప్రతి సంవత్సరం గవర్నరుగారి ప్రసంగంలో ఏ మాటలు ఉన్నాయో, ఏ లైన్‌లో పోతున్నాయో ఆ స్టేటస్ కో మెయిన్‌టెయిన్ చేయడం తప్ప ఒక్క అంగుళం కూడ ముందుకు వెళ్లడం లేదని చెప్పడానికి విచారిస్తున్నాను ప్రజలందరు బ్రహ్మాండమైన ఆశలు పెట్టుకొని ఓట్లు యిచ్చిన సంగతి మనకందరకు తెలుసు. అయితే అటువంటిది ఏమీ యిందులో కనబడడం లేదు. లాండ్ రెవెన్యూ సిస్టమ్‌ను మార్పు చేసి మార్కెట్ ఎంట్రీ టాక్స్ పెట్టామని ప్రకటన చేశారు. అయితే సూత్రీ పాక్షియంగా మాకు అభ్యంతరం లేదు. పేదవారందరికి ఉపయోగపడుతుందనే మాట చెపుతున్నారు. అది ఎంతవరకు సరైనదో ఎంచెం ఆలోచించవలసిన అవసరం వున్నది. కమర్షియల్ క్రాప్స్ పండిస్తున్నటువంటివి—బెల్లంగాని, పసుపుగాని, పత్తిగాని — ధనిక రైతులే మార్కెటబుల్ సర్‌ప్లస్ తీసుకు వస్తారు. చిన్నవారికి బాధ లేదు, వారికే మిషను ఉండదు అని చెప్పిన మాట ఎంతవరకు సరైనది? ఆచరణలో రెండు ఎకరాలు కమర్షియల్ క్రాప్స్ పండించే వారే కాకుండా అన్ని రకాల ఆహార ధాన్యాలు పండించే వారిపైన

ఈ పన్ను అనేది లేనిపిస్తున్నది. ఏదో రకమైన మాస్పులు చేసి నిజమైన యిన్‌కం టరియంకెడ్‌గా -లోచనకేసి ఖతను ఎంత చెల్లించగలడు, పేద రైతులు, చెల్లించడానికి అవకాశం లేనటువంటివారు లోయస్ట్ గ్రూప్‌లో ఉన్నటువంటివారిని మినహాయించడానికి సైంటిఫిక్‌గా ఆలోచన చేసి సరైన పద్ధతి పెట్టాలి. దీని కోసం సోషల్ యాసెస్‌మెంట్ పెట్టమని ఎప్పటినుంచో కమ్యూనిస్టు పార్టీ చెపుతున్నది. ఇప్పుడు కూడా పునరుద్ఘాటిస్తున్నది లాండ్ రెవెన్యూ కలెక్షన్స్ గురించి ఒక మాట చెప్పాలి. మొన్ననే ఎలక్షన్స్ అయిపోయినాయి. ఎలక్షన్స్ ఉన్నంతకాలం దానిని గురించి ఎవరూ ఏమీ మాట్లాడ లేదు. పంట వచ్చిన తరుణంలో వసూలు చేయడానికి అప్పుడు చేతలేదు.. ఎలక్షన్స్ అయిపోయినవి. ఇప్పుడు కంటనే వసూళ్లు మొదలు పెట్టినారు. వసూలు మొదలు పెట్టిన దానిలో కొన్ని గ్రామాలకు వెళ్లినప్పుడు వారు ఏమి అడుగుతున్నారు? మొన్ననే గదా ప్రభుత్వం వారు రెండున్నర ఎకరం పల్లం, 5 ఎకరాలు మెరక లోపు భూమి ఉన్నటువంటి వారికి ఎగ్జంప్షన్ యిచ్చాము అన్నారు. ఏది ఎగ్జంప్షన్? గ్రామసునసబు కరణాలు మా దగ్గరకు వస్తున్నారు వసూళ్లకోసం. అసెంబ్లీ పూర్తి అయ్యేలోగా జవులు మొదలు పెడతారని అనుమానంగా వున్నదని తెలియజేశారు. ప్రభుత్వం చేస్తాము అని మోసం చేసినటువంటివి. ఆచరణలో అమలు జరపడానికి యిష్టం ఉంటేనే చేయగలిగినా ఉద్దేశ్యం. అది లేనప్పుడు ఒక చేత్తో యిచ్చి, ఒక చేత్తో తీసివేస్తాము అంటే లాభం ఏమిటి అని అడుగుతున్నాను. లాండ్ రెవెన్యూ కలెక్షన్స్‌లో జాయింట్ పట్టాలకు యిది వర్తించదు అని చెపుతున్నారు. ఆ ఒక్క మాటతో మొత్తం అంతా ఎగిరిపోతున్నది ఏకన్‌సెషన్ అయితే యిస్తాము అని చెప్పుతున్నారో, ఏకన్‌సెషన్ అనేది రైతులు వస్తుందని నమ్ముతున్నారో అటువంటి కన్‌సెషన్ అనేది లేకుండా జాయింట్ పట్టాలు విభజన చేయడానికి చూస్తున్నాను అంటే ఆచరణలో జరగడం లేదని చెపుతున్నాను. రెవెన్యూ మంత్రిగారికి ఒక మాట చెపుతున్నాను. చేయదలచుకుంటే పేదవాడికి ఏదో చేస్తాము అన్నప్పుడు దానికి కావలసిన స్టెప్స్ తీసుకోండి. ప్రకాశం పంతులుగారు ఉన్నప్పుడు 10 రూపాయలు లోపు శిస్తు మినహాయిస్తాము అన్నారు. ఏ పద్ధతిలో యిచ్చారు? 10 (1 ప్రకారం యిచ్చారా? లేదు. ఒక్కొక్క రైతు దగ్గర ఎంత అయితే శిస్తు వసూలు చేస్తున్నారో విలేజ్ ఎకౌంట్స్‌లో ఆ ఆసామి వరకు ఎంత అయితే వసూలు చేస్తున్నారో దానిని దృష్టిలో పెట్టుకొని 10 రూపాయల లోపు శిస్తు ఉన్నవారిని ఎగ్జంప్షన్ యివ్వమని చేశారు. అదే పద్ధతిలో యిప్పుడు ఎందుకు చేయకూడదు? చిన్న కన్‌సెషన్ అయినా ఏ వ్వదలచుకుంటే రైతులకు అందరికీ ఉన్నటువంటి భూమి అనుభవాన్ని బట్టి నిర్ణయం చేసి మినహాయింపు చేయాలని కోరుతున్నాను. ఆపరేటివ్ లోన్స్ గురించి ఒక మాట చెప్పాలి. ముఖ్యంగా సైక్లోన్ వచ్చినప్పుడు గాని, కరువు వచ్చినప్పుడు గాని రైతులు చెల్లించలేనటువంటి పరిస్థితులలో పీనల్ యింటరెస్టు వసూలు చేయము అని చెప్పారు. కాని ఆ సమయంలో వసూలు చేయవలసిన మొత్తం ఎమౌంట్స్‌ను రద్దు చేయడం అనేది లేదు. లార్జ్ యిండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు అనేక విధాలైన సబ్సిడీస్

యిస్తున్నాము. కనీసం మన రైతాంగాన్ని సైక్లోన్ వచ్చినప్పుడు, కరువు వచ్చినపుడు ప్రభుత్వమునకు యివ్వవలసిన చానిని రద్దు చేయడానికి ఎందుకు వెనకాడతారు? కనీసం యిలాంటి చిన్న చిన్నపనులు అయినా చేయడానికి ముందుకు రావాలి.

పట్టాదార్ పాస్ బుక్స్. 60 లక్షల బుక్స్ పంచిపెట్టాము అన్నారు. మా విశాఖపట్టణం జిల్లాలో పంచినవి చాల నామ మాత్రంగా ఉన్నాయి. పట్టాదార్ పాస్ బుక్స్‌కు బేసిక్ రికార్డ్ అనేది లేకుంటే ఏ రకంగా పట్టాదార్ పాస్ బుక్స్ యివ్వాలి? దేనిని ఆధారం చేసుకొని యిస్తారో నాకు తెలియదు. ఏదో రకమైనది యిచ్చాము అనుకుంటే చానివల్ల లోన్స్ సంపాదించడానికి అవకాశం ఉంటుందా? షెడ్యూల్డ్ బ్యాంకులో మనం యిచ్చిన పట్టాదార్ పాస్ బుక్స్ ఆధారం చేసుకొని వారు ఋణాలు యివ్వడానికి సంసిద్ధం అవుతారా లేదా అని ఆలోచన చేసి షెడ్యూల్డ్ బ్యాంక్స్‌కు తగినట్టువంటి యిన్‌స్ట్రక్షన్స్ యిస్తే తప్ప పట్టాదార్ పాస్ బుక్స్ వల్ల లాభం లేదు.

స్టీల్ ప్లాంట్ గురించి. ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి యొక్క పోరాటం వల్ల మొత్తం పైన స్టీల్ ప్లాంట్స్ వర్క్ ప్రారంభం అయింది. ఆవ్వాళ లెవెలింగ్ వర్క్ ఎంతో జోరుగా ప్రారంభం చేశారు. దానితో పాటు కొని సమస్యలు వచ్చినాయి. ముఖ్యంగా రిహాబిలిటేషన్ సమస్య. పెద్ద సమస్య. ఆంధ్ర ప్రదేశ్ అంతటి కోసం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసినప్పుడు దానికోసం త్యాగం చేసిన రైతులకు తగిన సౌకర్యం కల్పించకపోతే చాల అన్యాయం చేసిన వారంఅవుతాము. రు. 2,500 కోట్ల ప్రాజెక్ట్. ప్రభుత్వం కొంత డబ్బు యిచ్చి ఏ గ్రామాలు పోతున్నాయో ఎవరికి భూములు పోతున్నాయో, ఎవరి యిళ్లు పోతున్నాయోవారికి కావలసిన కాలనీస్ కట్టడానికి కావలసిన డబ్బు ఖర్చు పెట్టడానికి ఎందుకు వెనుదీయాలి ? సెంట్రల్ మినిస్టర్ గారు వచ్చినప్పుడు రెండు వేల రూపాయలు యిస్తాము అన్నారు. అదిచాలదు. ఇంత డబ్బు ఖర్చు పెట్టినప్పుడు, యింత బ్రిహ్మాండమైన ప్రాజెక్టు వస్తున్నప్పుడు దీనికోసం మరి కొంచెం ఖర్చు పెట్టి ఆ గ్రామాల నుంచి పోతున్న రైతులకు అవసరమైన పునరావాస సౌకర్యం కల్పించి వారిలో ఏ రకమైన హార్డు బర్నింగ్ లేకుండా చేయాలి. రేపో మాపో బుల్ డోజర్‌లతో తీసివేయవలసి ఉంటుంది. వారు ఎక్కడకు పోవాలి అనే సమస్య వస్తుంది. వారికి అక్కడ ఏ రకమైన హార్టు బర్నింగ్ లేకుండా వెంటనే రిహాబిలిటేషన్ చర్యలు చేపట్టమని కోరుతున్నాను.

రికూర్మెంట్ విషయంలో ఒక మాట చెప్పాలి. రికూర్మెంట్ విషయం అనేకసార్లు శాసనసభలో ప్రస్తావన వచ్చినది. ఆ ప్రాంతంలో పని చేస్తున్నవారు—సామాన్యంగా. లోకల్ పీపుల్‌కు అవకాశం కల్పిస్తాము తప్ప యితరరాష్ట్రాల నుండి తీసుకు రావడం జరుగదు అని చెపుతున్నారు. దేశం మొత్తం పైన యిటువంటి ప్రాజెక్టు పెట్టేటప్పుడు 500 రూపాయల పైన జీతం

ఉంటే కాడర్ లో ఉండే వారిని మాత్రమే ఓపెన్ కాంపిటిషన్‌లో దేశం మొత్తం తీసుకురావడంలో తప్పు లేదు. చిన్న చిన్న ఉద్యోగాలకు, మాన్యుయల్ లేబర్ ను కూడా ఒరిస్సా నుంచి, యితర రాష్ట్రాల నుంచి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే ఆందోళనకు దారి తీస్తుంది. ఇటువంటి పనులు చేయకుండా చేయవలసిన పూచీ మన రాష్ట్ర ప్రభుత్వం పైన వున్నది. కేంద్రప్రభుత్వం యిది seriousగా లేకవ్ చేయాలి. యిప్పటికి ఒరిస్సా నుంచి లేబరర్స్‌ను తీసుకువస్తున్నారు. ఆ కంపెనీ సబ్ కాంట్రాక్టర్స్ యిస్తున్నారు. ఆ సబ్ కాంట్రాక్టర్స్ యితర రాష్ట్రాల నుంచి మనుష్యులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల మనస్తాపం గొడవలు ప్రారంభం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఆ రకంగా చేయకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

11-50 a. m. ఇక, డ్రాట్ రిలీఫ్ గురించి ఒక మాట చెప్పాలి. కరువు పనుల గురించి మొదట చాలా ఆకర్షణీయమైన పద్ధతిలో చాలా మేరకు సహాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం అక్కడ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన డబ్బు వస్తుందని అనుకోవడం జరిగింది. విశాఖ జిల్లాకు సంబంధించినంతవరకు 2 కోట్ల 50 లక్షల రు లు డ్రాట్ గ్రాంటు యిస్తున్నామని అన్నారు. దానిని నమ్ముకుని మొత్తం జిల్లాలో వున్న అధికారులు వివిధ కరువు పనులు 1.50లక్షల మేరకు చేపట్టడం జరిగింది. రోడ్లు వగైరా పనులు జిల్లా మొత్తం పై ప్రారంభించారు. కాని, ఇవాళ కోటి యాభై లక్షలకు, 75 లక్షలు మాత్రమే మన గవర్నమెంటు రిలీజ్ చేసినది. దీనివలన రోడ్లు వగైరా ప్రారంభించిన పనులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఏర్పడుతున్నది. మనం ఖర్చు పెట్టినదంతా వృధా అయిపోయే పరిస్థితి వున్నది అందుచేత, దయచేసి, అయా జిల్లాలో మీరు కమిట్ అయిన మేరకు అయినా రిలీజ్ చేసి, ప్రారంభించిన పనులు పూర్తి చేయడానికి పూనుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

ఇంక, సమితి ఎలక్షన్స్ గురించి ప్రకటనలు చేస్తున్నారు. ఏప్రిల్ 16న చేస్తామని, దీనిలో చేస్తామని. దీనిలో రేషనల్ ఏమీ కనిపించడం లేదు సమితి ప్రెసిడెంటుకు ఒకసారి, పంచాయతి బోర్డు ప్రెసిడెంటుకు ఒకసారి, కౌన్సిల్ మెంబర్సుకు మరొకసారి, ఇన్నిసార్లు పెడితే యీ ఎక్స్‌ట్రా వగైరాన్స్ మనం ఎఫర్డు చెయ్యగలమా ? మునిసిపల్ చైర్మన్‌కు ఒకసారి, కౌన్సిల్ మెంబర్సుకు మరొకసారి ఎందుకు ఇన్ని సార్లు, ఇంత డబ్బు ఖర్చు పెట్టి చెయ్యడం. ఎందుకు యిట్లా చేస్తున్నారు ? వాకు అర్థం కావడం లేదు. టికెట్సు సమస్య అని, సింబల్సుతో చేస్తామంటున్నారు. ఇందులో ఎన్ని సమస్యలు వస్తాయో నేను చెప్పక్కర్లేదు. మీకే తెలుస్తుంది, ఇన్ని దఫాలుగా కాకుండా, ఒకేసారి అందరికీ పెట్టమని. సంవత్సరమంతా ఎలక్షన్సు జరపడం మంచిది కాదని, అందరికి ఒకేసారి పెట్టి పూర్తి చెయ్యమని నేను చెబుతున్నాను.

చివరిగా ఒక విషయం. మన వేస్ అండ్ మీన్స్ పొజిషన్ బాగుండలేదని ఒక ప్రక్కన అనుకుంటూ, అసెంబ్లీలో యింకొక టి కట్టబోతున్నారని విన్నాను.

గవర్నమెంటు ప్రపోజల్‌లో వున్నదని విన్నాను. ఇది కౌన్సిల్ హాల్‌గా మారుతుందని, వేరే అసెంబ్లీ హాల్ కట్టబోతున్నారని, పార్లమెంటులో చేసినట్లుగా మధ్యన కనెక్షన్ ఉంటుందని మిత్రులు చెప్పగా విన్నాను. దీనికి ఒక కోటి రు.లు ఖర్చు అవుతుందని అంటున్నారు. మనం ఇంత మొత్తం దీనిపై ఖర్చు పెట్టే స్థితిలో వున్నామా, మన వేస్ అండ్ మీన్స్ పొజిషన్ పర్మిట్ చేస్తుందా, మనం ఎఫర్డు చెయ్యగలమా ? అని అడుగుతున్నాను. ఆసుపత్రులలో మెడిసిన్స్ ఎక్కువగా యివ్వడానికి వెనుదీస్తున్నారు. స్కూల్స్‌లో ఫర్నిచర్ లేదు, మాస్టర్సుకు జీతాలు చాలడం లేదు ఇటువంటి పరిస్థితిలో యీ విధమైన ఎక్ స్ట్రా ఎక్సపెన్స్ మనం ఎఫర్డు చెయ్యగలమా ? ఇది మంచిది కాదని, దీనిని దృష్టిలో పెట్టుకోమని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు (పొన్నూరు):— అధ్యక్షా, ప్రతి సంవత్సరం మాదిరిగా కాకుండా, యీ సారి గవర్నరుగారి ప్రసంగంలో ఎన్నో రకాలైన మనం చేస్తున్న కార్యక్రమాలగురించి, తీసుకువస్తున్న విప్లవాత్మకమైన మార్పుల గురించి, చేయబోయే కార్యక్రమాల గురించి వారు తమ ప్రసంగములో మెన్షన్ చేసినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. దీనిలో, గత సంవత్సరం మన రాష్ట్రంలో సంభవించిన తుఫానులు, వరదల గురించి మెన్షన్ చేశారు. మన రాష్ట్రములో గత సంవత్సరమే కాదు, దాదాపు నాలుగేదు సంవత్సరాలుగా తుఫానులు, వరదల బెడద మనకు ఎక్కువగా వున్నది. ముఖ్యంగా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో యీ తుఫాను ఒక పర్మనెంట్ ఫీచర్ అయింది. ఈ తుఫానులొచ్చినప్పుడు, వరదలొచ్చినప్పుడు మనం స్పెషల్ సెషన్స్ పెట్టుకుని, దానికి కావలసిన మార్గాలు ఎన్నో సూచించాము. కాని, ఒకసారి సమీక్ష చేసుకుంటే దాని పై జరిగింది ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకెంతో ఎసిస్టెన్స్ వస్తుందని ఆశించాము. అప్పుడువున్న ప్రధానమంత్రి, తదితరులు యిక్కడకువచ్చి చూసి వెళ్లి ఎన్నో ప్రామిసెస్ చేశారు. చివరకు మీకు యిచ్చే దానిలో 25 పర్సెంట్ మీరు కడితే మిగతా డబ్బు ఇస్తామని వారు చెప్పడం జరిగింది. ఆ మాదిరిగా భరించలేమని మన రాష్ట్రప్రభుత్వం వారికి తెలియజేసింది. ఎందుకంటే, మన ఆర్థిక పరిస్థితి మెరుగ్గా లేదు కాబట్టి, వేజెస్ పెంచవలసి రావడం, ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ నిమిత్తం, బలహీనవర్గాల సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం డబ్బు కావలసివున్నది కాబట్టి, ఆ కార్యక్రమాలనుంచి డబ్బు మళ్లించి దీనికి కట్టడం కష్టం కాబట్టి సెంట్రల్ ఎసిస్టెన్స్ కోరడం జరిగింది. కాని, వారి ముందు యిస్తామని తరువాత ఇవ్వలేదు. అందువలన, నేను సూచించేదేమంటే—నేచురల్ కెలామిటీస్ ఫండు అని ఒకటి ప్రారంభించండి. మన గవర్నమెంటే దీనిలో మూవ్ తీసుకోవాలి. ఇదివరకు సెంట్రల్ గవర్నమెంటులో ఇతర పార్టీలతో కూడివున్నది. వారు సిరియస్‌గా ఇంటర్నల్ పార్టీ స్ట్రగుల్‌లో వుండడంవలన యిటువంటి వాటిని పట్టించుకోలేదు. ఇప్పుడు రాష్ట్రంలో వున్న పార్టీయే సెంటరులో కూడ వుండికాబట్టి నేచురల్ కెలామిటీస్ ఫండు నొకదానిని వరల్డ్ బ్యాంక్ ఎసిస్టెన్స్‌తోనో, లేక ఇతర ఏసిస్టెన్స్‌లతోనో, దేశం మొత్తంమీద వున్న

ఫిలాస్త్రఫిక్ ఎసోసిడేషన్స్ సహాయసహకారాలు తీసుకుని భూకంపాలుగాని, తుఫానులుగాని, సూర్యగ్రహణం వలన వచ్చే ఆపదలేమైనా ఏర్పడితే వాటిని అదుకోవడానికిగాని ఒక పర్మనెంట్ ఫీచర్‌తో ఫండును ఏర్పాటు చేయాలని నేను మనవిజేస్తున్నాను.

గతంలో విప్లవాత్మకమైన మార్పులనేకం జరిగినవి. గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేశారు కాబట్టి, నేను ఆ వివరాలలోకి పోవలసిన అవసరం లేదు.

ముఖ్యంగా పంచాయతీ సమితులలో 14 పర్సెంట్ రిజర్వేషన్ యస్. సి. యస్. టి. అభ్యర్థులకు యివ్వడం—యీ విషయంలో దేశం మొత్తమ్మీద మన రాష్ట్రం ఆదర్శప్రాయంగా నిలుస్తుందని, అందుకు మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, గవర్నరుగారు తమ ప్రసంగములో తగిన మార్పులు కూడా సూచించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

(శ్రీ బి. సమ్మయ్య (పర్కాల) :—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ తమ ద్వారా కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురా దలచుకున్నాను, గవర్నరు గారి ప్రసంగములో శాంతిభద్రతల గురించి కూడా చెప్పారు. శాంతిభద్రతలు చాలా బాగా వున్నవని, సంతృప్తికరంగా వున్నదని చెప్పారు. అయితే, అక్కడక్కడ కొన్ని సంఘటనలు-సంఘవ్యతిరేక శక్తులు, మత కలహాలను రెకెత్తించే శక్తులు వాటిద్వారా కొన్ని సంఘటనలు మన రాష్ట్రంలో జరిగినంతమాత్రంచేత, శాంతిభద్రతలను సరిగా లేవని విమర్శించడం సరిగాలేదని, మన ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీ నాయకులు తోడుగా వున్నంత వరకు శాంతిభద్రతలు సరిగా వుంటాయితప్ప, పరోక్షంగా సంఘవ్యతిరేక కార్యకలాపాలు రెకెత్తిస్తూ, శాంతిభద్రతలు బాగా లేవని అనడం సరికాదని నేను యీ సందర్భంలో మనవిజేస్తున్నాను.

12-00Noon. శాంతిభద్రతల గురించి జైపాల్ రెడ్డిగారు చెబుతూ, యింకా అనేక విషయాలు చెప్పారు. జైపాల్ రెడ్డిగారు చాలా పెద్దవారు. చాలా మంచి స్పీకరు, బాగా మాట్లాడగలిగిన వారు ఉద్రేకపరిచే విధంగా ఉపన్యసించగలిగిన వారు. అయితే, వారు యీ రాష్ట్రం గురించి, యీ రాష్ట్రంలో జరిగే సంఘటనల గురించి చెప్పకుండా భారత రాజకీయాల గురించి, భారత దేశంలో జరిగిన సంఘటన గురించి వారు ప్రస్తావన చేయ్యడం జరిగింది. వారు మరచి పోయినట్లు ఉంది. రెండున్నర సంవత్సరాల క్రితం జనతా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని దోపిడీలు, డెకాయిట్స్ జరిగాయో. చరిత్ర తిరగవేసి చూస్తే తెలుస్తుంది. కాంగ్రెసు ప్రభుత్వం పరిపాలనలో ఎప్పుడూ అన్ని సంఘటనలు జరగలేదు. ఢిల్లీలో జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. సాయంత్రం 6 గంటలు ఐతే రాజధాని నగరంలోనే ఏ పౌరుడు స్వేచ్ఛగా తిరిగే అవకాశం

లేకుండా ఉండేదన్న విషయం గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. పట్టపగలు డెకాయిట్స్ జరిగాయి. ఇందిరా గాంధీ అధికారంలోనికి వచ్చి నిండా నెల కాలేదు. ఆమె ప్రభుత్వంలో ఈ విధంగా జరుగుతున్నాయనడం సరైనది కాదు. హరిజనులపై అత్యాచారాల విషయం మనకు తెలియనిది కాదు. వారు బీహారు సంఘటనను మరచిపోయినట్లున్నారు. 12 మందిని సజీవ దహనం చేస్తే జనతా ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను. ఇందిరా గాంధీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంత తొందరలోనే దోపిడీలు జరుగుతున్నాయనే మాట సరైనది కాదని నిందారోపణ అని మనవిచేస్తున్నాను. శాంతి భద్రతల విషయమై లోతుగా పరిశీలన చేస్తే జనతా ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైనదని చేతకానితనంతో అసమర్థతతో ఐదు సంవత్సరాలు పరిపాలించ దగిన వారు రెండున్నర సంవత్సరాల లోపలనే దిగిపోవలసిన పరిస్థితి కలిగిందని చెబుతున్నాను. గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పుని బట్టి ఇప్పటికైనా అర్థం చేసుకుంటారేమో అంటే ఇప్పటికి నిందారోపణ చేయటం తప్ప ప్రజల నాడిని గురించి అర్థం చేసుకున్నట్లు లేదు. జయపాల్ రెడ్డిగారు సంజయగాంధీగారి గురించి చెబుతూ మరల ఎమర్జన్సీ వస్తుంది, మరల అధికారంలోనికి వస్తామనే ఆశ వెలిబుచ్చారు. అంతేకాని మేము చేసిన సేవ వల్ల కార్యక్రమాల వల్ల ప్రజల ఓట్లు వస్తాయని కాదు.

Sri B. Sivaramakrishnayya :—Point of order, Sir. He should talk on the Governor's address. He should not speak on the speech given by Sri Jaipal Reddy.

Sri N. Amarnath Reddy:—Why cannot you give the same advice to Mr. Jaipal Reddy.

Sri B. Sivaramakrishnayya:—Mr. Jaipal Reddy spoke on the Governor's address and you advise your friend to speak on Governor's address and not on Mr. Jaipal Reddy's speech.

Mr. Chairman :—There is no point of order. Let. Mr. Sammayya continue his speech.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకులు అనుసరించిన బాటనే అనుసరిస్తున్నాను. వారి విమర్శలకు సమాధానం చెప్పవలసిన విధి ఉంది కనుక చెప్పవలసి వస్తున్నది. సంజయ గాంధీ గారిని అడ్డు పెట్టుకుని ఆయన ఏవో అక్రమాలు చేస్తాడు, ఆయన చేత చేయించి మేము అధికారంలోనికి వస్తామనే ఆశ వారు చూపిస్తున్నారు తప్ప ప్రజల మధ్యకు పోయి కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొని మరల అధికారానికి వస్తామనే మాట వారి ఉపన్యాసంలో లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కాకతాళీయంగా ఎవరో తప్పులు చేస్తే మేము అధికారంలోకి వస్తాం తప్ప ప్రజల చేత ఎన్నుకోబడి అధికారంలోనికి వస్తామని చెప్పే ధైర్యం జయపాల్ రెడ్డి గారికి లేకపోయింది. వారు చాలా విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని గురించి మురుగుకాలువలను మురుగు ఇండ్లను ఎక్కువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇండ్లను కట్టిస్తున్నదని అన్నారు. ఇది కేవలం శుద్ధ తప్పు.

8–10 సంవత్సరాలుగా ఇండ్ల స్థలాలు ఇచ్చినప్పటికి ఇండ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న హరిజనులను పోర్చి దృలం చేసి రు. 400లు చొప్పున ఇచ్చి వారిని ఇన్ వాల్వ్ చేసి వారుడడానికి నీడ కలుగచేయడం అనేది ప్రభుత్వం తన భాధ్యతగా స్వీకరించి ప్రోత్సహిస్తుంటే మురుగు కాలువలను మురుగు నొడ్లను ఎక్కువ చేయడం అనడం సబబు కాదని చెబుతున్నాను ప్రజలే ముందుకు వచ్చి గృహ నిర్మాణం జరుపుకుంటుంటే సంతోషించాలి. అందుకు కావలసిన సలహాలు మనం అందించాలి. దీని ల్ల ఎంతమందికి లాభం కలుగుతున్నది అనేది ఆలోచించాలి తప్ప చేసే ప్రతి పని తప్పు అనడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. వారు ఎంత నేల మాట్లాడినా ఇందిరా గాంధీని ఇంది గా కాంగ్రెసును సంజయ గాంధీని విమర్శించేడమే తప్ప, వారే వారికి ఇన్ స్పైరింగ్ సబ్జెక్టు తప్ప వేరే సబ్జెక్టు లేకపోయింది. దేశంలోని ప్రజలచేత తిరస్కరించబడి తిరిగి రెండున్నర సంవత్సరాల కాలంలో, ఇంత అనతి కాలంలో, తిరిగి ప్రధాన మంత్రిగా అత్యధిక మెజార్టీతో వచ్చిన వారు ప్రపంచ చరిత్రలోనే అరుదు, మనకు కనిపించరు ఇందిరా గాంధీ గారికి ప్రత్యేకమైన గౌరవ స్థానం ఉందనడంలో సందేహం లేదు. స్వయంగా మెదక్ లో పోటీ చేసిన అనుభవం జయపాల్ రెడ్డి గారికి ఉంది. ప్రజాభిప్రాయాన్ని మన్నించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలతో మనం ముందుకు పోవాలి తప్ప దానికి విరుద్ధంగా పోతే రాజకీయాలలో ప్రజా ప్రతినిధులుగా మనలేమని మొన్నటి ఎన్నికలు సంపూర్ణంగా రుజువు చేస్తాయి. రాష్ట్రంలో గత సంవత్సరం నేను తుపాను వచ్చి నష్టం కలిగించిన విషయం గవర్నరు గారు చెప్పారు. చాలా ఆస్థి నష్టం, ప్రాణ నష్టం కలిగింది. అందుకు తగిన సంపూర్ణమైన సహకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రకృతి వల్ల జరిగిన నష్టం కనుక కేంద్ర ప్రభుత్వం భరించవలసి ఉంది. ఆ నాడు అధికారంలో ఉన్న జనతా పార్టీ 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని సూచించారు. మన ముఖ్య మంత్రిగారు 25 శాతం భరించడానికి వీలు లేదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని కేంద్రమే స్వయంగా చేయాలంటే ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వం ఉందనే దృష్టితో సంపూర్ణంగా సహాయం చేయడానికి నిరాకరించడం జరిగింది. జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అడుగకున్నా సహాయం చేసిన సందర్భాలున్నాయి. అదే విధంగా జనతా ప్రభుత్వం ఉన్న రోజులలో వచ్చిన వరదలకి–ఆహారం పథకం క్రింద మన రాష్ట్రంలో పనులు చురుకుగా జరుగుతుంటే దానివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు వెరుగుతాయేమో అన్న భయంతో గోధుమలు, బియ్యం సప్లయిని ఆపుచేసి ఇక్కడ పనులు కాకుండా చేశారు. అనాటి జనతాప్రభుత్వం ఇదే విధమైన విధానాన్ని అనుసరించారు. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినట్లు, పే కమీషను సిఫార్సుల ప్రకారం 81 కోట్ల ఖర్చుతో ఐదులక్షల మందిఉద్యోగులకు లాభం కలిగేట్లు చేయబడింది, మరొకకొత్త రంగమైన మార్పు ఏడెడ్ స్కూల్స్‌లో టీచర్లు సరైన విధంగా జీతాలు అందకుండా బాధపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వమే వారికి నూటికి చెక్స్ ద్వారా జీతాలు ఇచ్చే

కార్యక్రమం తీసుకున్నారు. ఇంకా ఎన్నో మార్పులు ఆలోచనలో ఉన్నట్లు ఇక్కడ చెప్పారు.

ఈ నాడు 2.50 లక్షల కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నిర్మాణమయ్యే 12-10 p.m.
ఇళ్లను చేపట్టడం జరిగింది. 2.50 లక్షల కుటుంబాలకే కాకుండా ఆశ్రయము లేక బాధపడే వారికి యింకా ఎక్కువ సంఖ్యలో నిర్మాణమును చేపట్టాలని మనవి చేస్తున్నాను. ప్రతి బ్లాకులోను 2.8 గ్రామాలను తీసుకొని పక్కా యిళ్లు నిర్మాణమును ప్రారంభించాలి. హాస్టల్స్‌లో విద్యార్థుల ప్రవేశము, స్కాలర్‌షిప్స్. హాస్టల్స్‌లో వుండి చదువుకొనే హరిజన, గిరిజన విద్యార్థుల సంఖ్య పెరిగిపోతున్నది. తిమిరెడ్డిగా కొంత మంది హరిజన, గిరిజన విద్యార్థులకే అడ్మిషన్స్ యిస్తే మిగతా విద్యార్థులు అడ్మిషన్స్ దొరకక చాల అవస్థలు పడుతున్నారు. వారు తమ చదువును మానుకొనే పరిస్థితి వుంటున్నది కనుక హాస్టల్స్‌లో అడ్మిషన్ కావాలని దరఖాస్తు పెట్టుకున్న ప్రతి హరిజన, గిరిజన విద్యార్థికి అవకాశం కల్పిస్తామనే నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను అస్పృశ్యతా నివారణలో భారత దేశములోని యితర రాష్ట్రాల కన్న మనము ఒక అడుగు ముందుకు పోయి మొబైల్ కోర్టులను స్థాపించడం జరిగింది. వీటిని 6 జిల్లాలో ఏర్పాటు చేశారు. తూర్పు పశ్చిమ గోదావరి మహబూబ్‌నగర్, కడప, చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసారు. అంతటితో సరిపోదు. మిగతా అన్ని జిల్లాలలో ఈ మొబైల్ కోర్టులను స్థాపించాలి. మరొక 10 సంవత్సరాల పాటు హరిజన, గిరిజనులకు రిజర్వేషన్స్‌ని పొడగించడం జరిగింది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారి అధ్యక్షములో తీసుకున్న ఈ చర్య ఆంధ్రదేశములోని హరిజన, గిరిజనులే కాకుండా యావత్తు భారదేశములోని హరిజనులు తమ కృతజ్ఞతలు తెల్పుకొనడం జరుగుతున్నది. ఆదివాసి క్రీడల హాస్టల్ ఒకదానిని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదన వున్నవి. గవర్నరు గారి ప్రసంగములో చెప్పారు, దానితోపాటు హరిజన క్రీడల హాస్టల్ ఒక దాని స్థాపించడానికి ప్రతిపాదన చేయడానికి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. రవాణా సౌకర్యం. విలేజి లింక్ సర్వీస్ అని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీము చాలా చక్కటిది. దానిని అంతటితో ఆపకుండా మిగతా గ్రామాలన్నింటికి విస్తరింపచేయాలి జంటనగరాలలో సెట్విన్ సర్వీస్‌ని ప్రవేశపెట్టారు. అలాంటి సర్వీస్‌ని జిల్లా స్థాయిలో కూడా ప్రవేశపెడితే కొంతమందికి ఉపాధి కల్పన జరిగే అవకాశం వుంటుంది. సెట్విన్ సర్వీస్ వల్ల జంట నగరాలలో రెండు వేలమందికి ఉపాధి కల్పన జరిగింది. ఆ విధమైన సదుపాయమును జిల్లా స్థాయిలో కూడా చేయాలని మనవిచేస్తున్నాను. జంటనగరాలలోనే స్పెషలైజ్డ్ హాస్పటల్స్ వున్నవి. జిల్లా, తాలూకా లెవెల్‌లో వున్న హాస్పటల్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. వాటికి కూడా అకామొడేషన్, ఎక్విప్‌మెంట్ యిచ్చి గ్రామ ప్రజలకు సరిపోయిన వైద్య సౌకర్యాలను అందే చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి యస్. స్వరాజ్యం —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగములో కొత్త ఏమీ కానరాలేదు. పోయినసారి గవర్నరుగారి ప్రసంగములో కనీసము మూల

సమస్యల తడమడం జరిగింది. కాని ప్రస్తుతము ప్రజలను ఎదుర్కొంటున్న మూల సమస్యల బోలికి పోకుండా భజన కార్యక్రమమును మొదలుపెట్టినట్లుగా వుంది. ఈ అసెంబ్లీ వాతావరణం అట్లా వున్నట్లు వుంది. అందుకని ఈ స్తుతిని ఇక్కడ కూడా కొనసాగించారు. నిత్య జీవితములో గ్రామాలలో వున్న ప్రజల జీవితాలలో సంబంధము వున్న వాస్తవ సమస్యలను మ చిపోయి అంతా బాగుంది అనుకొనడంతో చాలా పొరపాటు ధోరణిలో పడి వున్న పరిస్థితులను చెడగొట్టి కొన్న వారమవుతామని హెచ్చరిస్తున్నాను వాస్తవ దృష్టికి పోవాలి. సమస్యలను ఎత్తి చూపించినపుడు వాటి పరిష్కార మార్గము వైపు వెళ్లడం మంచిదని మనవిచేస్తున్నాను. రాష్ట్రము పెద్ద పరిమాదమును ఎదుర్కొంటున్నది దానిని మరిపించడానికి చిన్న పిల్లలకు చెప్పినట్లు శాంతిభద్రతలు సంతృప్తికరంగా వున్నాయి అని ఈ ప్రసంగములో వారిశారు. సంతృప్తిని మనం సడదలచుకొన్నామా లేక వాస్తవముగా వున్నదా? శాంతి భద్రతలలో రెండు రకాలు వున్నాయి. ప్రజలకు మనము స్వేచ్ఛ యిచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సమయంలో వున్న శాంతిభద్రతలు ఒకటి. మీరు ఏమీ అడగడానికి వీలులేదు. మాయిష్టంవచ్చినప్పుడు యిస్తాము. అడగకండి, అని చెప్పే శాంతిభద్రతలు. ఇపుడు యిక్కడ రెండవరకం శాంతిభద్రతలు వున్నాయి. మాయిష్టము వచ్చినట్లుచేస్తాము వచ్చినపుడు సమస్యలయి పరిష్కరిస్తాము, మేము యిచ్చే వరకు మీరు చూస్తూ ఊరుకోవాలి, అడగడానికి వీలులేదని శాసించే శాంతి భద్రతలు వున్నాయి. నా నియోజకవర్గములో కొన్ని పాఠశాలలో మంచినీటి సౌకర్యము కూడ లేదని ముఖ్యమ త్రి గారికి దరఖాస్తు రెండు సంవత్సరాల క్రితము యిచ్చాను. దానికి వారు సమాధానమిచ్చారు. తొందరగా చర్య తీసుకొంటామని వట్టి కాగితము అందించబడింది తప్ప మరేమీ జరగలేదు. సమితిలో 10,15 బోరింగ్స్ అయినా వేయించాలని కలెక్టరు చుట్టూ, మంత్రిగారి చుట్టూ తిరుగుతూనే వున్నాను. సహకార శాఖ మంత్రిగారికి ఒక విన్నపము యిచ్చాను. గవర్నరుగారి ప్రసంగం పైన సమీక్ష కాబట్టి ఇవన్నీ తెలియజేయ వలసివుంటుంది. ఆడవారి నగలు, యితర ఆభరణాలు జప్తు చేసి సూర్యపేట బ్యాంకులో పెట్టారు, విచారణ చేయించాలని కాగితం యిస్తే వివరణ చేస్తామని అన్నారు వారి నాయకురాలు శ్రీ కనుక మాటలు తీయగా మాట్లాడడం నేర్చుకున్నారు కాని ప్రజల సమస్యలను పరిష్కరించడం నేర్చుకొనలేదు. మాతృ స్వభావముతో సమస్యలను పరిష్కరించడానికి ఎక్కడా వూనుకోలేదు. అంతాబాగుంది అని భజన చేయాలంటే నా మట్టుకు నేను అంగీకరించడానికి సిద్ధముగా లేను. అదనపు సౌకర్యాలను చేయకపోతే చేయకపోయిరి, బ్రహ్మాండంగా శేస్తున్నామని చెబితే బలవిరచలేము, వున్న ఎదుర్కొనే పరిమాదానానికి నివారణ సాధ్యమవుతుందేమో అని నా సాయశక్తులా కృషి చేశాను. దానికి సంబంధించిన అధికారుల వద్దకు వెళ్లాను. పౌరసత్వమును కోల్పోయే ప్రమాదం నా నియోజకవర్గములో ఏర్పడినది. పరిష్కార మార్గము తెలుకొకుండా వుండలేను. ఇందిరాగాంధీ పరిపాలన ఇపుడు రావడమే తాము. ఇది కొత్త ఏమీ కాదు. పాలకులు కొత్త ఉత్సాహమును పొందినట్లు వున్నారు. గ్రామా

లలో పౌరసత్వమును తుడిచిపెట్టి పోలీసులు రాజ్యాన్ని పాలిస్తున్నారు. పోలీసులు తమ యిష్టము వచ్చినట్లు దోపిడీలు, లూటీలను ప్రోత్సహించి రాజ్యము చేస్తున్నారు. వేరే రాజకీయాలు పునుముతున్నారు. తిరిగి భూస్వాములు వెనుకటి తార్కాణాలు దృష్టికి తెచ్చేట్లు చేస్తున్నారు. ఉదాహరణకు చెబుతాను. తాటి పాముల భూస్వామి రామిరెడ్డి, సర్పంచు నరసింహారెడ్డి, వీరిద్దరు కాంగ్రెస్ వారు. వారు మొన్న 10వ తేదీనాడు చాకలి నర్సయ్య, మంగలి రామయ్య వేర్లు అందరివి వున్నవి, కావాలంటే చదువుతాను-అన్నీ కులాల వారిని తమకు వెట్టి చాకిరి చేయడం లేదని యీసారి సి.పి.యం కు ఓట్లు చేశారని గడిలోకి పిలిచి కొట్టారు. ఇది యీ రాష్ట్రములో జరుగవచ్చా? ఇందిరా గాంధి నాయకత్వములో వెట్టి వారికి వ్యతిరేక చట్టాలు చేశామని చెప్పే మీరు యీనాడు 12-20 P.M
వెట్టి చాకిరి జరుగుతూ వుంటే చూస్తున్నారు. కనీసం సి.పి.యం గెలిస్తే యీ బాధలు పోతాయని ఓట్లు వేసినందుకు వారిని పిలిచి విపరీతంగా కొట్టారు. వారి యిండ్ల మధ్యన వున్న మంచినీటి బావిని పూడ్చారు, ఎవరికైనా చెప్పుకుంటే బ్రతుకనివ్వమని వేస్తామని యిండ్ల మీద దాడులు చేస్తున్నారు. పౌరసత్వం వున్నట్లా ? శాంతి భద్రతలు అంటే యివేనా ? అట్లాగే గోరింటా అనే చోట 6వ తేదీ రాత్రి బాంబులు చేత పట్టుకొనినలుగురు రౌడీలు ఇందిరా కాంగ్రెస్ పేరుతో వున్న సర్పంచు నాయకత్వాన దాడి చేయడానికి పూనుకున్నారు. ఇందిరా గాంధి అంటే మీకు కోపం వచ్చి అసలు సంగతి వినకుండా ఆవేశపడుతారు. నేను కోరేది ఆ గూండాల దాడిని ఆపుమని. వారు దాడి చేయడానికి పూనుకుంటే బాంబుల చప్పుడు విన్న ఆడవారు బయటకు వచ్చి యిదేమిటి ఎవరిని చంపడానికి చేస్తున్నారు ఎవరైనా చచ్చిపోతారు పాపం అన్నందుకు ఆ స్త్రీలను ఎదురించలేని వారు పారిపోయి, మరనాడు క్యాంప్ వారిని తీసుకువచ్చి యింటి మీద పడి చాకలి ఆమె యింటి మీద పడి తడికలు తీసిపోసి కొట్టారు. బహుశః ఆమెకు సకీలా ఉదంతం గుర్తుకు వచ్చి వుంటుంది. భోనగిరిలో చేసినట్లు చేయదలచుకున్నారా పోలీసులు అర్ధ రాత్రి వచ్చే ఖానూను లేదు, మీరు పోతారా పోరా అని లొల్లి పెడితే పది మంది వచ్చి లొల్లి పెట్టారు. తెల్లవారి తుంగతుర్తి ఎస్ ఐ అక్కడికి వెళ్ళి పదముగ్గురిని ఆడవారి మీద పి టి కేసులు పెట్టి వారిని పూరులో లేకుండా చేశారు. అది నా నియోజకవర్గం, నాకు తెలిసి నేను వారికి పూరట కలిగించడానికి ఆ పూరు వెళ్ళి అడవుల్లో వండుకు తింటున్న వారిని మాచి కోర్టులో హాజరుపరచవచ్చని ఆ ఆడవారిని తీసుకురావడం జరిగింది. ప్రశాంత పరిస్థితులు, మాక్కులు ఎక్కడ వున్నట్లు ? వారు పూరు విడిచి బయటకు పారిపోయే పరిస్థితి వర్ణడితే నేను ఎస్ ఐ వద్దకు వెళ్ళడితే నాకు తుంగతుర్తి ఎస్. ఐ ఇచ్చిన సమాధానం ఏమిటి ? ఇందిరా గాంధీకి ఓట్లు పడితే పోలీసులకు ఓట్లు పడినట్లే లెక్క, మేము గెలిచాము, ఎమర్జన్సీ వచ్చినట్లే, మీరు మీ హద్దుల్లో వుంటే తప్ప ప్రజలను కదలనీయము అన్నాడు ఇందిరా గాంధీ రాజ్యం వస్తే పోలీసుల రాజ్యం వచ్చినట్లె లెక్క అని వారు బాహాటంగా చెబుతున్నారు. మాటలే గాకుండా ఆచరణలో చూపిస్తున్నారు. అంతేగాదు, ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతి సందర్భములోను దరఖాస్తులు పెట్టుకుంటే పోలీసు స్టేషనులో కేసులు నమోదు చేయడం లేదు.

కాని వెత్తందార్లు అర్థరాత్రి ఎవరిని పట్టుకోమంటే వారిని పట్టుకోడానికి అవకాశం యిస్తున్నారు. ఎల్చాల్‌లో ఒక పద్మశాలి కుటుంబం, మామూలు కార్మిక కుటుంబం. అర్థరాత్రి వెళ్ళి వారి మూడు పుట్ల కుప్పను తగలబెట్టారు. మరునాడు నా సమక్షములోనే యాక్షను తీసుకోవలసిందిగా దరఖాస్తు యిస్తే ఆ సంఘటన 8 నెలలు గడిచింది కాని యింతవరకు ఆ కేసును ఫుటప్ చేయడం గాని వారి మీద యాక్షను తీసుకోవడం గాని జరుగలేదు. ఆ తరువాత వారి యింటి మీద పడి ఆడవారిని కూడ కొట్టారు. చానికి కేసు లేదు. అలాగే బండరామారంలో 7 ఎకరాల చలకను ఒక భూస్వామి దురాక్రమణ చేసి తప్పుడు సీలింగులో పెట్టుకున్నాడు. దాని గురించి విచారణ చేయమని సంవత్సరము క్రింద రెవిన్యూ మినిష్టరుగారు చెప్పిన ప్రకారము కమీషనరుకు యివ్వమంటే యిచ్చాను. అది విచారణకు రానున్నదో లేదో తెలియదు. కాని ఆ గొల్లాయన కోర్టులో నుండి స్టే తెచ్చుకొని అందులో జొన్న చేను వేసుకున్నాడు. అయితే ఆ బండరామారం భూస్వామి శ్రీనివాసులురెడ్డి స్వయంగా పోలీసులను తీసుకువెళ్లి ఆ పంటను కోయించుకొని గదిలో వేసుకున్నాడు. నేను వెళ్ళి డి.ఎస్.పి. గారిని అడిగాను వేదవాడి చేను కోసుకోవడం మంచిది గాదు. మీరైన ఆ పంటను హ్యాండోవర్ చేసుకోండి, కోర్టులో ఎట్లా తీర్పు అయితే అట్లా యివ్వండి అని చెబితే మేమే హ్యాండోవరు చేసుకున్నాము గడిలో క్యాంప్ వుంది అనే పేరుతో తీసుకొని మొత్తం మూడు పుట్ల ధాన్యంను వారికి అప్పజెప్పడం జరిగింది. కుంటపల్లిలో కలాలి కుటుంబాన్ని పోలీసు పహేలు కొడితే సర్వసామాన్యం అనుకుంటాను కాని క్యాంప్ ఎస్ ఐ అర్థ రాత్రి వారి యింటి మీద కొట్టాడు. చిలకకుంట్లలో 11 యింజన్లను ధ్వంసం చేశారు అరాచికులు, ఉగ్రవాదుల పేరుతో 200 మంది దొంగలు. డి.ఐ.జి. కిటర్ కి కాల్ చేసి పిలిపించి అక్కడే విచారణ జరిపించాము. వాస్తవమే అని వ్రాసుకున్నాడు. కాని ఆరు నెలలు అయినా యీ రోజువరకు ఒకరిని పట్టుకోలేదు. ఉగ్రవాదుల పేరు పెట్టుకున్నవారు ఆ వూరులోని కొంత మంది బయటివారు కొంత మంది ఉన్నారు. సూర్యాపేటలో బహిరంగంగా తిరుగుతున్నారు. అయినా యి తవరకు అరెస్టు చేయలేదు. అరెస్టు చేయన దువ్వల కత్తులు కటార్లు తీసుకొని హత్యలు చేస్తామని సూర్యాపేట బజార్లలో తిరుగుతూ వుంటే ఒక రోజు అర్థరాత్రి నేను బస్సు దిగి వూళ్ళోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ అన్ని సందర్భాలలో ఎం.ఎల్.ఎ. కు వున్న ప్రివిలేజెస్, హక్కులు ఏమిటో నాకు బోధపడని పరిస్థితులలో మనవి చేస్తున్నాను. ఎలక్షన్ల సందర్భములో నేను ఒక గ్రామం ప్రచారం కొరకు పెడితే నన్ను దిగ్బంధం చేసి ఆ వూరు నుండి బయటకు వెళ్లకుండా చేశారు కాంగ్రెస్ (ఐ) వారు. ఆ భూస్వామి వీరెల్లి గోపాలరెడ్డి. ఆయన చరిత్ర నలుగురిని హత్య చేసిన చరిత్ర. నేను బయటకు వెడితే హత్య కూడ జరుగుతుందేమోనని లోపలనే వుండి పోలీసు యినస్పెక్టరు జీపులో అక్కడికి వచ్చినప్పుడు, యిలా నాకు ప్రమాదం వుంది, నీవు రక్షణ యివ్వాలి అంటే ఎం. ఎల్. ఎలకు రక్షణ యివ్వాలని ప్రత్యేకంగా ఎక్కడ రూల్సు ఏమీ పంపలేదని అన్నాడు. ఇదివరకే రూలు వుంది అంటే నాకు యిదే పని నేను చాలా పూర్లు తిరిగి రావాలని నిర్లక్ష్యం చేసి వెళ్ళిపోయాడు. నేను ఒక

స్త్రీని అని నిర్లక్ష్యం చేశాడా ? అయితే ఇందిరా గాంధీ గెచి పోలీసులకు అధికారాలు వస్తే స్త్రీ రాజ్యములో స్త్రీ ఎమ్ ఎల్.ఎ. గా వున్నప్పటికి ఏమైనా రక్ష యివ్వవలసిన అవసరం వుందో లేదో తమరు తెలియజేయాలని మనవి చేస్తున్నాను. ఈ రూల్సు ఎక్కడ పాడై పోతున్నవి? శాసనసభ్యుల హక్కుల పుస్తకంలో స్పష్టంగా వ్రాశారు. మీకు ఎక్కడైనా ప్రమాదం వుంటే పోలీసు పోస్టు తెరుచుకోవచ్చని. ఎందుకు అమలు జరగడం లేదు ? ఒక ఎం.ఎల్.ఎ విషయములో ఎందుకు అమలు జరగకూడదు ? పోలీసులు తమ యిష్టం వచ్చినట్లు రాజ్యం చేస్తున్నారు. ఇష్టం వున్నవారిని కాపాడుతున్నారు యిష్టం లే వారిని ప్రోసిపారవేస్తున్నారు. వేద ప్రజల పాలిట భక్షకులుగా రాక్షసులుగా తయారు అయినారు. పోలీసులను బలపరిచి సపోర్టు చేసే పద్ధతిని ప్రభుత్వం తీసుకుంటున్నది. ఏ మాత్రం వెనక్కు కొట్టే పద్ధతి యీ రెండు సంవత్సరాలలో కనబడడం లేదు. ఎంతో కాలందూరం లేదు. కొద్ది రోజుల్లో పోలీసు రాజ్యం విలయతాండవం అయి ఎమర్జన్సీ వచ్చేలాగ యీ రాష్ట్రానికి పరిస్థితి ఏర్పడి వుంది. ఇప్పటికే ఎమర్జన్సీ అనుభవాన్ని చూస్తున్నాము. ఇది సత్యదూరము కాదని చెబుతున్నాను. గ్రామాల్లో మామూలు స్త్రీలు అడుగుతున్నారు. అన్యాయాలు చేసేవారిని పట్టుకోవడం లేదు, దొంగతనం చేసేవారిని పట్టుకోవడం లేదు, యింజన్లు పగల కొట్టినవారిని పట్టుకోవడం లేదు వూరకనే మనలను పట్టుకుపోతున్నారు ఏ కారణం మామూలు ప్రజలను జైల్లలోకి తీసుకు పోతున్నారు. అని స్త్రీలు అడుగుతున్నారు. పోలీసులు అర్ధరాత్రి యిండ్ల మీద పడి మమ్ములను కొడితే న్యాయం జరగడానికి దిక్కు లేదా యీ దేశములో అని ఆ పదిముగ్గురు స్త్రీలు అడుగుతున్నారు. ఇంకా ఎవరిదగ్గరైనా వెళ్లి అడిగితే ప్రయోజనం వుందా అని అడుగుతున్నారు. ఆ సమయములో ఎం.ఎల్.ఎ. గా నేను ఆ స్త్రీలకు ఏమి చెప్పాలో యీ సభను సమాధానం యివ్వమని కోరుతున్నాను. మామూలు పౌరసత్వాలు అమలు జరగడం లేదు సమస్యలను పరిష్కరించలేక పోలీసు రాజ్యాన్ని అమలు చేస్తే ప్రజలు సహించడం కష్టం అవుతుంది. ఇప్పుడే బహుశా: అర్థం అయి వుండదు. అర్థం చేయించే రోజులు ప్రజలకు వస్తే అందరం సంతోషిస్తాము. అడవుల్లో పాశ్విణ భయముతో వున్న నలుగురిని చంపడం జరిగింది. పది కుటుంబాలను బయటకు వెళ్ళగొట్టడం జరిగింది. ఎక్కడికక్కడ భూస్వాములు గబగబా కాంగ్రెస్‌లోకి దూరిపోతున్నారు. దానివల్ల భూస్వామ్య సంస్థగా కాంగ్రెస్ (ఐ) పరిణతచెందుతుంది. గతములో ఎంత వున్నా లేకపోయినా యీ రోజు మొత్తం అధికార పార్టీ దౌర్జన్యం పాశ్విక భించింది. ఎవరు అందులో దూరుతున్నారు? దౌర్జన్యం కొనసాగించేవారు, హంతకులు, లుచ్చాలు దొంగలు, భూస్వాములు యీ కాంగ్రెస్ సంస్థలో చేరి పోలీసులను అసరాగా తీసుకొని దౌర్జన్యాలు గ్రామాల్లో కొనసాగిస్తున్నారు దానివల్ల మేము సంచరించడం కూడా కష్టమైన పరిస్థితిగా ఏర్పడింది. తాటిపాములకు, అక్కడ చాకలి మంగలి కొట్టిన స్నానం తిని నేను వెంటనే వెళ్లి, యివి భూస్వాముల రోజులు కావు యిలాంటి

పనులు చేస్తే వూరుకొము అని హెచ్చరిక చేసినందుకు యీరోజు వూరుబయట ఒక హెచ్చరిక చేస్తూ బోర్డు కట్టారు—మీరు వస్తే పరాభవించి పంపుతామని. అయినా సరే జనాన్ని తీసుకొని నేను అక్కడికి పోదలచుకున్నాను. నాకు పరాభవం జరిగితే ప్రభుత్వం తమదిగా భావించవలసి వుంటుంది. ఎం ఎల్ ఎ. కైనా పరాభవం జరిగితే ప్రజల తరపున పని చేసే ఎం ఎల్ ఎ. కు పరాభవం జరిగితే ప్రభుత్వం తమదిగా భావించవలసిన అవసరం వు ది. ఈ దౌర్జన్యాలను అరికట్టక పోతే బహుళ. కాంగ్రెస్‌లోని హరిజన ఎం. ఎల్ ఎ. లకు యివే పరిస్థితులు భూస్వాములద్వారా ఎదురు అవుతాయి. వార్టీ క్రమశిక్షణకు భయపడి వారు బయటపడడం లేదు ఏ ఒక్క భూస్వామి అయినా కూడ తన స్వంత రాజ్యాన్ని నిలబెట్టుకోవడం కొరకు తిరిగి గత పెత్తందారీ భూస్వామ్య రాజ్యాన్ని ఎలడం కొరకు ప్రయత్నం చేస్తాడు జాగ్రత్త కాంగ్రెస్ ప్రభుత్వం మీరు కనిపెట్టి వుండకపోతే మీరు చేసిన వాగ్దానాలు మొత్తం బటాపంచలై ప్రజలు మీ మీద వుండే భ్రమలు కొద్ది రోజుల్లోనే వదులుకొని నిజంగా ఏ పరిస్థితులు అయినా రావచ్చు, మీ సంగతి మేము ఆలోచించము. కనీసం ప్రజలకు పౌరసత్వ హక్కులు వుంచుతారా? ఊడగొడుతారా? యీ గవర్నరు ప్రసంగం వాస్తవ పరిస్థితులను ఏమాత్రం చూపించడం లేదు. కర్ఫ్యూను పెట్టి బయటకు వెళ్లకుండా ఆరు నెలలు హైదరాబాదులో కూర్చున్నారు. ఏ శాంతిభద్రతలు వున్నాయని అలా సంతృప్తి పడుతున్నారు?

12-30 P.m. అంతేకాదు, ముస్లిం శాసన సభ్యులను కూడా జైలులో పెట్టారని తెలిసింది. ఇక్కడినుండి బహిష్కరించారని తెలిసింది. ఇక్కడ మీకు వ్యతిరేకమైన ప్రతి వారిని బహిష్కరించే పరిస్థితి ఏర్పడితే రేపు వేరే శాసన సభ్యులను అణచిపారవేసి, ప్రతి పక్షం బలహీనమైందని అణచివారవేసినారు. మీ ఇష్టారాజ్యం కొనసాగిస్తే మీ పోలీసు రాజ్యం కొనసాగిస్తే ఎందుకు భరిస్తాం? పౌరసత్వాలు కాపాడుకోవడం కోసం పోరాడాలని తప్పకుండా ఇక్కడినుంచి ప్రజలకు పిలుపు ఇవ్వక తప్పదు కాబట్టి పౌరసత్వాలతో కూడిన శాంతిభద్రతలను ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం తీవ్రంగా పూనుకోవాలి. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో, మా ప్రాంతంలో తీవ్రమైన నిర్బంధ విధానం కొనసాగుతున్నది. హత్యలు, లూటీలు కొనసాగుతున్నాయి. శా న సభ్యులు కూడా హక్కులుళోల్పోయి నిబడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఈనాడు అక్కడ 700 మంది సామాన్య ప్రజలమీద కేసులు ఉన్నాయి. దీని జీవితను మీరు గమనించాలని కోరుతున్నాను. పోలీసులు అక్కడ ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో హోం మినిస్టరుగారికి తెలియదు. అక్కడి పోలీసులు ఐ. జి గారి చేతులలో ఉన్నారో, ఎస్ ఐ. గారి చేతులలో ఉన్నారో తెలియడం లేదు ఈ సందర్భంలో నేను అనేకసార్లు ఐ. జి. గారికి రిపోర్టు చేయమన్ను ఇస్తే చూస్తాము అన్న మాటే కాని చేసినది ఒక్కటి కూడా లేదు. అన్ని కేసులూ నమోదుచేశారు. 700 మంది మీద ఏ నేరం చేయకుండా ఉన్న వారిమీద కేసులు ఉన్నాయి, అత్యాచారాలు, అక్రమాలు చేసిన కొద్ది మందిమీద మీద ఈనాటి ఒక్క కేసు లేదు. కాబట్టి ఎక్కడికక్కడ ఐ. జి. చేత విచారణ జరిపి న్యాయం

చేకూర్చాలని మనవి చేస్తున్నాను. అక్కడి ప్రజలమీద ఉన్న కేసులను ముఖ్యంగా స్త్రీల మీద ఉన్న కేసులను రద్దు చేయాలని కోరుతున్నాను. నేను రజాకారు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్నాను ఆ రోజులలో స్త్రీల మీద కేసులు పెట్టుటకు రజాకారు ప్రభుత్వం జంకింది. కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం జంకేట్లు లేదు. ఇది చాలా విచిత్రమైన విషయం, పోలీసులు ప్రత్యేకంగా స్త్రీలమీద కేసులు పెడుతున్నారు. కనీసం ఆ కేసులు అయినా ఈ ప్రభుత్వం ఎత్తి వేయాలని మనవిచేస్తున్నాను. పౌరసత్వాలతో కూడిన శాంతి భద్రతలను కనీస హక్కుగా చేయాలని. మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పరిష్కరించిన సమస్యలను పరిష్కరించామని తెలియజేస్తూ పరిష్కరించలేని సమస్యలలో మేము విఫలం అయ్యామని చేబితే మేము సంతోషిస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి శోభనాద్రీశ్వరరావు:— అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈనాడు నిరుద్యోగులు విపరీతంగా పెరిగిపోయారు. దాదాపు 6 లక్షల మంది నిరుద్యోగులుగా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో రిజిస్టరు చేయించుకున్నవారు ఉంటే ఈ నిరుద్యోగసమస్యను ఏ విధంగా ఈ ప్రభుత్వం పరిష్కారం చేయడానికి ఆలోచన చేస్తున్నదో గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేయలేదు. అట్లాగే మన రాష్ట్రంలో దాదాపు 2కోట్ల మంది ప్రజలు దారిద్రయ రేఖకు క్రింద ఉంటే ఏరకంగా వారి ఆదాయ పరిస్థితి మెరుగుపరచి వారి దారిద్రయాన్ని పోగొట్టడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదో ఆ విషయాలేమీ గవర్నరుగారి ప్రసంగంలో లేవు. దాదాపు ఒక రాజకీయ ఉపన్యాసంగా మాత్రం గవర్నరు గారి ప్రసంగం ఉందని చెప్పడానికి నాకు చాలా విచారకరంగా ఉంది. పంచాయతీ రాజ్ సంస్థలను పునరుజ్జీవింపచేసి పటిష్టవంతంచేసే కార్యక్రమం పట్ల మన ప్రభుత్వం ఎంతో ఆసక్తిని చూపుతున్నదని గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేసారు. కాని ఈ రోజుకు మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించినటువంటి పద్ధతి చూస్తే దానికి పూర్తి విరుద్ధంగా ప్రభుత్వం చేయబోతున్నదని అనిపిస్తున్నది. నిన్నగాక మొన్న లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. రేపు పంచాయతీ సమితులకు ఎలక్షన్లు పెడతామని అంటున్నారు. పంచాయతీ సమితి కౌన్సిలర్లకు సమితి ప్రెసిడెంట్సుతో ఎలక్షన్లు పెట్టరట. వేరే పంచాయతీ ప్రెసిడెంట్సు, పంచాయతీ మెంబర్సు ఎలక్షన్లుతో బాటు పంచాయతీ సమితి కౌన్సిలర్లకు పెడతారట. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉండి మన శాసనసభలో 284 మంది సభ్యులలో దాదాపు 220 మంది సభ్యులు కలిగి ఉన్నది ఈ ప్రభుత్వం, ఈ పార్టీ, నిన్న గాక మొన్న జరిగిన పార్లమెంటు ఎలక్షన్సులో 41 సీట్లు గెలిచి ఈ రకమైనటువంటి మానసిక స్థైర్యాన్నికి ఎందుకు గురి అవుతున్నదో నాకు అర్థం కావడం లేదు. ఒకసారి పంచాయతీ ప్రెసిడెంటు, పంచాయతీ మెంబర్సు, పంచాయతీ సమితి కౌన్సిలర్సు ఈ మూడింటికి పెట్టాలన్నప్పుడు మిగిలిన ఒక్కటి—పంచాయతీ సమితి ప్రెసిడెంట్సుకు కూడా ఆ రోజునే ఎందుకు ఎన్నికలు పెట్టకూడదనో మీ చేతా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రెండున్నరేండ్లు ఆగమన్నప్పుడు ఎన్ని నోట్లు

రూపాయలు ఖర్చు అవుతుంది? పంచాయతీ సమితి ప్రెసిడెంట్సుకు ఒకసారి ఎలక్షన్సు జరిపి మళ్ళీ 20 రోజుల తరువాత పంచాయతీలకు ఎలక్షన్సు జరిపితే దాదాపు అన్ని రోజులపాటు గ్రామాలలో తీవ్రమైన వైరుధ్యాలు, ఉద్రిక్తతలు పెరిగి అల్లకల్లోలం అయ్యే పరిస్థితులు ఉంటాయని తమకు తెలియనిది కాదు. ప్రజలమీద మీకు విశ్వాసం ఉంటే, నిజంగా మీ పరిపాలన బాగుందని, ప్రజలలో అభిమానం కాని విశ్వాసం కాని ఉందని మీకు ఉంటే మీరు నాల్గింటికీ ఒకే రోజు ఎలక్షన్సును పెట్టమని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కోఆపరేటివ్ సంస్థలకు ఎన్నికలు జరుపుతామని మన కోఆపరేటివ్ మినిస్టరుగారు దాదాపు సంవత్సరంనుంచి చెబుతున్నారు. ఆ కోఆపరేటీవ్ యాక్టుకు కావలసినటువంటి మార్పులు లోగడ సవరణ చేశాము, ఇదిగో పెడుతున్నాము ఎలక్షన్సు అన్నారు. కాని ఇంతవరకు ఎలక్షన్సు లేవు. ఇందులో ఇప్పుడు తిరిగి పెట్టే ఆలోచన చేస్తున్నాము అంటున్నారు తప్ప ఫలానా నెలలో మేము కోఆపరేటీవ్ సంస్థలన్నింటికి ఎలక్షన్సు పెడుతున్నామని ఎక్కడా ఇందులో చెప్పలేదు.

(శ్రీ) ఎన్. అమరనాధరెడ్డి :—గవర్నరుగారి ప్రసంగంలో పంచాయతీ అధ్యక్షుల ఎన్నికలు అయిన తరువాత సహకార సంస్థలకు ఎన్నికలు జరపడానికి నా ప్రభుత్వం నిర్ణయించిందని గవర్నరు చెప్పారు. నేను మరల చెబుతున్నాను. గవర్నరు ప్రసంగం క్యాబినెట్ అప్రూవ్ చేసింది. 1980వ సంవత్సరం ఆఖరులోగా సహకార సంస్థల ఎన్నికలు జరిపి తీరుతాము.

(శ్రీ) పి. శోభనాద్రీశ్వర రావు :—అధ్యక్షా, వారినోటి ద్వారా ఈ మాటలు చాలా సార్లు విన్నాము, ఇది మొదటిసారి కాదు, ఇదిగో ఎలక్షన్సు పెడుతున్నామని అన్నారు. కాని ఈనాటికి లేదు. వారికి ఏమి అడ్డం వచ్చిందో నాకు అర్థం కావడం లేదు.

చైర్మన్ :—లోకల్ బాడీస్ ఎలక్షన్సు అయిన తరువాత వాటికి ఎలక్షన్సు పెడతామని గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. కాని ఈ సంవత్సరం ఆఖరులోగా పూర్తి చేస్తామని మంత్రిగారు అంటున్నారు.

(శ్రీ) ఎన్. అమరనాధ రెడ్డి :—సమితి ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు అయిన తరువాత పెడతామని అందులో అన్నారు. అంటే నేను 1980 ఆఖరిలోగా అన్నాను. ఆ రెండూ ఒక్కటే.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వర రావు :—కనీసం 1980లో అయినా పెడతామని చెప్పారు. ధన్యవాదాలు. మన రాష్ట్రంలో ఈ ప్రజాస్వామిక వ్యవస్థ పటిష్టవంతంగా పనిచేయడానికి ఈ పంచాయతీ సమితులకు, పంచాయతీలకు ఒకేసారి ఎలక్షన్సు పెట్టమని మనవిచేస్తున్నాను. ఒకవేళ ఈ ఎన్నికలలో మళ్ళీ ఇందిరా గాంధీగారి ఫోటో చూపించి ఆ గుర్తు పెట్టుకుంటే తప్ప మళ్ళీ గెలవమనే అభిప్రాయం ఉంటే తప్ప ప్రభుత్వం ఈ ఆలోచనకు దిగజారవలసిన పరిస్థితి లేదు.

(శ్రీ) కె. వెంకటరామయ్య :—ఆ విషయం మీకెందుకు?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:—నిజం మీకు ప్రజలమీద విశ్వాసం ఉంది అనుకుంటే 1978 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగమైన పనులు చేసింది, చక్కగా పరిపాలన చేసింది, మన పరిపాలన ప్రజలు హర్షిస్తున్నారు అని నమ్మకం. విశ్వాసం ఉంటే దీనిని ఒక సవాలుగా తీసుకొని పంచాయతీ సమితి, పంచాయతీ ప్రెసిడెంట్సుకు, పంచాయతీ మెంబర్సుకు, కౌన్సిలర్లకు ఒకేసారి పార్టీ సింబల్ లేకుండా ఎలక్షన్సు 12-40 p.m జరపమని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. తరువాత ఇందులో భూమి శిస్తు విషయం వేళ్కొన్నారు. నన్నకారు రైతులు తమ అవసరం మేరకు మాత్రమే పండించుకుటున్నారు కాబట్టి వారికి ఈ భూమి శిస్తును రద్దు చేసేసి మార్కెట్ యార్డులకి రైతు తీసుకువచ్చిన సరుకుమీద పన్ను వేస్తాము అన్నారు. ఇది నీ ఎడమ చెయ్యి తియ్యి నా పురచెయ్యి పెడతాను అన్నట్లు ఉంది. ఇప్పటికే చెక్ పోస్టు దగ్గర ఎంతో కరప్షన్స్ జరుగుతూ ఉంది. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఎంతో నష్టం వస్తోంది. పండించేవారికి కూడా నష్టము కలుగుతూ ఉంది. కొన్ని రాష్ట్రాలలో 6 1/2 ఎకరాల వరకు భూమి శిస్తు తీసివేశారు. మన రాష్ట్రంలో ఇప్పటికి 2 1/2 ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్టవరకు మాత్రమే భూమిశిస్తు రద్దు చేశారు గాని అది కూడా అమలులోనికి వచ్చేప్పటికి నిజంగా రైతుకి పూర్తిగా రద్దు కాకుండా లేదు వేట ఎసెస్ మెంటు కొంత పెర్సంటేజి మాత్రమే రద్దు చేశారు. ఒకే పట్టాలో ఉన్న రైతులు అందరు కలసి డిక్లరేషను దాఖలు చేస్తేనే 2 1/2 లోపుకి మినహాయింపు చేస్తారు అందుచేత 2 1/2 ఎకరాల లోపు వారికి భూమిశిస్తు రద్దు చేశాము అని చెప్పే మాట మోసము. నిజంగా మీరు భూమిశిస్తు రద్దు చేయాలి అనుకుంటే 5 ఎకరాల లోపు మాగాణి 10 ఎకరాల లోపు మెట్టకు పూర్తిగా ఎసెస్ మెంటు రద్దు చేయండి. ఈ మార్కెట్ యార్డుల దగ్గర పన్ను పెడితే కొంత మంది ఉద్యోగస్తులను బాగు చేయడానికి ఉపయోగ పడుతుందే తప్ప లాభంలేదు తరువాత పాస్ పుస్తకాల విషయం ప్రస్తావించారు. 60 లక్షల పాస్ పుస్తకాలు సరఫరా చేయడం జరిగింది అన్నారు. కాని వీటిలో ఎన్ని పుస్తకాలు రైతులకు పంపిణీ అయ్యాయో సభకు తెలిపి ఉంటే ఆనందించి ఉండేవారము. కొన్ని లక్షల ఖర్చుపెట్టి దాదాపు అలుగు పేపర్లలోను ఇంగ్లీషు పేపర్లలోను ప్రచార మాత్రం బ్రహ్మాండంగా జరిగింది. పుస్తకాలు మాతం ఇచ్చినచోట ఉన్న రైతులకు అందరికి అందలేదు. ఒక ఊరిలో 40,50 పుస్తకాలు ఇచ్చారు. ఈ పాస్ పుస్తకాలను రైతులకు ఇవ్వడానికి రెవెన్యూ యంత్రాంగానికి ఆసక్తి లేదు. పాస్ పుస్తకం ఇచ్చినట్లయితే ఎంత శిస్తు కట్టాలో రైతుకు తెలిసి పోతుంది. కరణం దగ్గరకు వెళ్ళి తెలుసుకోవసరం ఉండదు. ఇంటికో బల్బు అని ఒక నినాదం ఇచ్చారు. ఇంతకు ముందు గ్రామానికో బస్సు అన్నారు. ఎన్ని బస్సులు వేశారో మనకు తెలియనిది కాదు. కుటుంబానికో పాడిగేదె అంటున్నారు. పాడిగేదె తోబాటు దానిని గట్టిగా కట్టుకోడానికి ఆ రైతుకి ఒక ప్లాటు కూడా ఇవ్వమని అడుగుతున్నాను. లేకపోతే అవి అన్ని కూడా మళ్ళీ హైదరాబాదుకి వచ్చే ప్రమాదం ఉంది. శ్రీ సమ్మయ్యగారు కేంద్ర

ప్రభుత్వం పాకి ధోరణి అవలంబించింది అన్నారు. దానికి నేను చాల విచారిస్తున్నాను. అది సరి అయినది కాదు. కేంద్ర ప్రభుత్వము లోగడ 4 కోట్ల ఖర్చు పెట్టి మూడు సంవత్సరాల వయస్సుకి పైబడ్డ ప్రతివారికి 5 కిలోల బియ్యము 5 కిలోల గోధుమ పంచిపెట్టడం జరిగింది. లోగడ ఎన్ని సార్లు తుఫాను వచ్చినా కాంగ్రెస్ పరిపాలనలో ఇంత సహాయం రాలేదు. నెల్లూరు జిల్లాలో, ప్రకాశం జిల్లాలో 1979 లో తుఫాను వస్తే 20 కోట్ల సహాయం ఇస్తే దానిని సక్రమంగా ఉపయోగించుకోలేక నామినేషను మీద వర్కు ఇచ్చి కంట్రాక్టర్ల జేబులలోనికి వారి ద్వారా ప్రభుత్వానికి పైసం చేజి ఫ్లేట్లు చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో కనుక చలామణి అయింది. .....

(శ్రీ బి. రామారావు :—పాయింటాఫ్ ఆర్డర్ ఆధారం లేకుండా అటు వంటి ఆరోపణలు వేయడం తప్పు.

మిస్టర్ చైర్మన్ :—పాయింటాఫ్ ఆర్డర్ లేదు.

(శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి :— అటువంటివి చెప్పేప్పుడు ముందు ప్రభుత్వానికి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి తరువాత చెప్పాలి.

మిస్టర్ చైర్మన్ :—మీరు తరువాత కాంట్రడిక్ట్ చేయవచ్చు.

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— నేను ముందు చెబుతాను, తరువాత వారు కాంట్రడిక్ట్ చేయవచ్చు అని అనడం కాదండి. ముందు స్పీకరుకి ఇన్‌ఫర్మేషను ఇచ్చి ఎలగేషన చేస్తే బాగుంటుంది. Before they do that, we should be given an opportunity.

Mr. Chairman :— There are rulings in the House ; when there are grave allegations, the member has to obtain permission of the Chair and substantiate it on the floor of the House.

Sri S. Jaipal Reddy :—I submit that if members through substantive motions level allegations, the Government also should establish a convention of being prepared to have enquiry conducted into them.

Sri N. Janaradhn Reddy:- Meteril should be given to the Chairman.

Mr.Chairman :—No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned ; provided that the Speaker may at any time prohibit any member from making such an allegation if he is of the opnion that such allegation is derogatory to the dignity of the House and no public purpose is served. That is the rule position.

Sri M. Venkaiah Naidu :—Even according to that rule nowhere it is mentioned that no allegation should be made against the Government.

Mr. Chairman :—The rule is very clear. Let us go strictly according to the rule position.

శ్రీ. వి. శోభనాద్రీశ్వరరావు:— విశాఖపట్టణం స్టీలు ప్లాంటుకి లోగడ ఎప్పుడో 1970లో కేవలం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి దానికి శంకుస్థాపన చేసి వెళ్ళిపోయింది ఆనాడు. తరువాత చాలా కాలం దానికి అతీగతీ లేకుండా పోయింది. అటువంటి దానిని కేంద్ర ప్రభుత్వం మారిన తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అనే బేషజానికి పోకుండా జనతా ప్రభుత్వం విశాఖపట్టణంలో స్టీలు ప్లాంటు శాంతును చేసింది. మొన్న ఎన్నికలలో సుస్థిరత్వం నినాదంతో ఇందిరాగాంధీ అధికారంలోకి వచ్చింది. ప్రజలు విశ్వసించారు, మేధావులు కూడా అంతకు ముందు రెండు సంవత్సరాలలో ప్రభుత్వం సుస్థిరంగా లేకపోవడంవల్ల సుస్థిరత్వం రావడం మంచిదనే ఉద్దేశంతో ఆవిడ విధానాలతో ఏకీభవించలేక పోయినా బలపరిచారు. గెలిపించారు. అక్కడ ప్రభుత్వం ఏర్పడిన మరుసటిరోజు నుంచి ఇందిరాకాంగ్రేసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో ఎట్లా అస్థిరత్వం ఏర్పరచాలా అనే చూస్తున్నారు. గవర్నర్ ప్రసంగంలో దేశంలో సుస్థిరత్వం నెలకొని ఉన్నదని అన్నాము. దానికి నేను అభ్యంతరం చెబుతున్నాను. ఆవిడ సుస్థిరత్వాన్ని వ్యతిరేకంగా పనిచేస్తున్నది. జనతా పార్టీ అప్పుడు రాష్ట్రప్రభుత్వాలను రద్దు సింది కాబట్టి ప్పుడు మేము రద్దు చేస్తాము అనడం సరైంది కాదు, అప్పుడు ఆ శాసనసభలకు అయిదేళ్ళ కాలపరిమితి ఆయిపోయింది కనుక రద్దు చేశారు. ఎమర్జెన్సీలో దేశంలో ఏమి జరుగుతున్నదో ఎవరికి తెలియనీయకుండా, పార్లమెంట్‌లో ఏమి జరుగుతున్నదో ఎవరికి తెలియనీయకుండా ఉన్న పరిస్థితులలో చేసిన రాజ్యాంగ సవరణ ద్వారా ఆరేళ్ళ వైము వచ్చింది గానీ నిజానికి ఆ శాసనసభల కాలపరిమితి ముగిసినందుననే 12-50 p. m.
వాటిని రద్దు చేయడం జరిగింది. అది కూడా ఉత్తరప్రదేశ్ రాజస్థాన్, బీహార్, హరియానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో జనతా పార్టీ పూర్తిగా గెలిచిన చోట్ల మాత్రమే రద్దు చేశారు. తిరిగి ఎన్నికలు పెట్టారు. కాని ఈ రోజు యు.పి లో చరణసింగ్‌గారికి 80 సీట్లు వచ్చాయి. ఇందిరాకాంగ్రేసుకు 50 సీట్లు వచ్చాయి. వారికి వచ్చింది 82 శాతం ఓట్లు మాత్రమే బీహార్‌లో కూడా అంతే. దేశంలో ఇందిరాకాంగ్రేసు అస్థిరత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని ఈ సభా వేదిక ద్వారా మనవి చేస్తున్నాను. ఆ రాష్ట్రాలలో శాంతిభద్రతలను పురస్కరించుకొని అక్కడి ప్రభుత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నది. కాని మన రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎంతో భంగం వాటిల్లినా, రమీజాబీ, షకీలా కేసు లాంటివి జరిగినా, హరిజనులపై హత్యాకాండ జరిగినా కూడా ఇందిరాగాంధీ రాలేదు. సానుభూతి అయినా తెలియజేయలేదు. ఇటీవలనే ఈ రాష్ట్రాలలో వేదవారి గుడిసెలను పీకివేస్తే ఇందిరాగాంధీ గానీ, సంజయ్‌గాంధీ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మాస్ మార్డరింగ్ జరిగినా కూడా వారు ఏమీ పట్టించుకోలేదు. మన రాజ్యాంగంలో ఫెడరల్ సెటప్ ఏర్పరచబడి ఉంది. మనదేశంలో వివిధ సంస్కృతులు, వివిధ మతాలు, వివిధ ఆచారాలు ఉన్నాయి. అటువంటి దేశంలో కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది కాబట్టి రాష్ట్రప్రభుత్వాలన్నిటిని కేంద్రానికి బూట్ పాలిష్ చేయాలని భావించడం సరైంది కాదని. అలాంటి పరిస్థితికి దారి తీయవద్దని మీ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.వి. శివరామకృష్ణారావు:— అధ్యక్షా, ఇప్పుడు గవర్నర్ ప్రసంగం పైన చర్చ జరుగుతున్నది. మాంట్లో కాంగ్రెసు—ఐ సభ్యులు అది చాలా బ్రహ్మాండంగా ఉందని, ఈ రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలు చాలా చురుకుగా సాగుతున్నాయని, కేంద్రంలో మా ప్రభుత్వం వచ్చింది కాబట్టి మాకు అడ్డు లేదు అన్న ధోరణిలో ఉపన్యాసాలు ఇవ్వడం ఈ శాసనసభలో మామూలే. గవర్నరు ప్రసంగం ఒక రాజకీయ ఉపన్యాసం మాదిరిగా ఉండడం ఆశ్చర్యకరంగా ఉంది. అందరూ చాలా తీవ్రంగా ఆలోచించవలసిన విషయం శాంతి భద్రతలు. మ్మాయ్యగారు జనతాపాలనలో శాంతి ద్రత లేదు, ఇప్పుడిప్పుడే మేము పరిభుత్వంలోకి వచ్చిన తరువాతనే వస్తున్నాయి అన్నారు. ఢిల్లీలో ఇప్పుడు శాంతి భద్రతలు గూటిం మూరు పాళ్ళు ఉన్నాయా? ఇంతకు ముందు రెండు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఇందిరాకాంగ్రెసు పరిభుత్వం ఉంటే ఎన్నో ఘోరాలు దోపిడీలు స్త్రీల మానభంగాలు జరిగింది వాటి సురచి పోగారేమో. గత రెండు సంవత్సరాలలో జరిగిన కేసులు ఎన్నో ఉన్నాయి. ఇటీవల జరుగుతున్న కేసులు చూడా ఉన్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగే వాతావరణం లేకుండా రాష్ట్రపతి పాలన పెట్టి చేశారు. శాంతిభద్రతలు మన రాష్ట్రంలో ఎలా ఉన్నాయో అని అడుగుతున్నాను. ఇందిరాకాంగ్రెసు ఏ రాష్ట్రంలో అయితే గత రెండు సంవత్సరాల నుంచి పరిపాలన చేస్తున్నదో ఆ రాష్ట్రరాజధాని పెదరాబాదులో శాంతిభద్రతలు ఎంత ఉన్నాయో గమనిస్తే అసలు ఈ ప్రభుత్వానికి ఇంక అధికారంలో ఉండే అర్హత లేదన్నది తెలతెల్లమవుతుంది. ఈ పరిభుత్వం మిగతా రాష్ట్ర పరిభుత్వాలతో కటసి నదీజలాల తగాదాను పరిష్కరించుకుంది అన్నారు. కానీ మాంట్లో కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చే విషయం ఏమీ లేదు. రాయలసీమకు కృష్ణా జలాలు కావాలనే వేదోళన ఉంది. కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలు దుర్భిక్ష పాంతాలు కాని వాటిని బాగుచేయడానికి శాశ్వత పాంతిపదిక మీద ఆలోచనలు జరుగుతున్నాయా అంటే అలాంటిది ఏమీ జరగడం లేదు. కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వాలనే విషయం గవర్నర్ పసంగంలో లేకపోవడం శోచనీయమైన విషయం. దాని విషయమై ఆలోచించి రాయలసీమకు కృష్ణా జలాలు ఎస్తామని కేటగారికల్‌గా ఎష్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను. నిత్యావసర వస్తువులు దొరకడం లేదు. బజారు నుంచి మాయమైపోయాయి. సిమెంటు దొరకడం లేదు. పర్మిట్ ఉన్న చానిని ఆనర్ చేయడం లేదు. కిరసనాయిలు దొరకడం లేదు, చెక్కర దొరకడం లేదు. గోధుమలు కొద్దిగా దొరుకుతున్నా ఎప్పుడు దొరక్కుండా పోతాయో తెలియదు. కరంటు రైతులకు కావసినంత ఇవ్వడం లేదు. ఇంత కరంటు షార్టేజి పెరుగుతుంది అంటున్నారు. దానిని మెరుగుపరచటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో గవర్నర్ పసంగంలో లేదు. ఎలక్ట్రిసిటీ బిల్లు పగతినెలా కట్టాలి. మూడు రెవెన్యూ పాంతాలలో ఆరు నెలలకు ఒకసారి కట్టుకుంటున్నారు అంటున్నారు. ఎష్యూరెన్సు ఇచ్చి రెండు సంవత్సరాలైనా రాష్ట్ర అమలుకి ఈ పద్ధతిని పవేశపెట్టకపోవడం శోచనీయం. పగతి సభ్యుడు ఎంతో ఆందోళన పడుతున్న విషయం అది. పగతినెలా రైతు కట్టలేడు. కట్ట

లేకపోయినా డన్కనక్టు చేయరు . ని ప్రభుత్వం ఎమ్యూరెన్సు ఇచ్చినా కూడా అక్కడ మాత్రం రైతులకు డిస్కనెక్షన్సు జరుగు తున్నాయి. మళ్లీ రికనక్షనుచార్జెస్ కట్టాలి. ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలని, తాలూకా స్థాయి వరకు అధికారులందరికి ఆదేశాలు పంపించి ప్రతి ఆరు 1-00 p. m
నెలలకుఒకసారి ఎలక్ట్రిసిటి బిల్లు కట్టించుకునేట్లు చూడాలని కోరుతున్నాను ఎలక్షన్సు తరువాత ముఖ్యమైన విషయం జరిగింది, మీకు తెలుసు. ఈ రాష్ట్రంలో ఈ నాటికి విలేజి ఆఫీసర్సు—రెవెన్యూ డిపార్టుమెంటుకు మూల స్థంభాలైన కరణాలు, రెడ్లు-అందరూ కూడా స్ట్రయిక్‌లో ఉన్నారు గవర్నరు గారి స్పీచ్‌లో వారికి రాయితీలు ఇచ్చామని చెప్పారు ఇచ్చిన వాటికి వారు ఒప్పుకున్నారో లేరో, ఇచ్చినవి ఏమిటో గాని వారు ఈ నాటికి స్ట్రయిక్‌లో ఉన్నారు. వారు నానా బాధలకు గురౌతున్నారు. వారికి ఎలాంటి సహాయము ఇవ్వడం గురించి పట్టించుకొన్నవారు లేరు. ఈ ప్రభుత్వములో ఉండే మంత్రులు కనీసం వారి ముఖం చూసి మాట్లాడడానికి సాహసించలేని పరిస్థితిలో గ్రామాధికారులు ఉన్నారు ముఖ్యమంత్రిగారు వారి ప్రతినిధులతో మాట్లాడారో లేదో నాకు తెలియదు గాని రెవెన్యూ మంత్రిగారు వారికి ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదనే వార్త పేపరో వచ్చింది. అది నిజమో అబద్దమో చెప్పడానికి రెవెన్యూ మంత్రిగారు ఇప్పుడు ఇక్కడ లేరు కనీసం ఆయన ఉంటే కేటగారికల్‌గా ఎస్యూరెన్సు ఇచ్చి ఉండేవారు. దీనికి తోడు డాక్టర్సు స్ట్రయిక్ ఇది మూడు నెలలు జరిగింది. పాపం వారిని పిలిచి మాట్లాడిన పాపాన పోలేదు. వానికి లేని బోనివి పెట్టి-ఈ రాష్ట్రములో ఎమర్జెన్సీ ఉందా అనునంతగా వారిని జైళ్ళలో పెడతామని భయపెడితే, వారు ఉద్యోగాలలో జాయిన్ అవడం జరిగింది. ఇటువంటి పరిస్థితులు లేకుండా ఎంతో సామాండ్సు పెడితే ప్రభుత్వం వారిని పిలిచి ఏదో ఒక రకంగా వారిని లొంగదీసుకోవాలి అనుకోవడం శోచనీయమైన విషయం. ఇది మళ్లీ జరక్కుండా చూడాలని నేనుకోరుతున్నాను.

ప్రతి తాలూకాలోను మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టు పెడతామని ఎంతో కాలం క్రితమే ఈ ప్రభుత్వం ఒక ఎస్యూరెన్సు ఇచ్చింది. దురదృష్టవశాత్తు ఇది అమలు జరగడం లేదు. పోయినసారి అసెంబ్లీలో లా మినిష్టరు భాస్కరరావు గారు 1979 పూర్తి కాకుండానే పెడతామన్నారు. 1979 అయిపోయింది. 1980 లో కూడా రెండు నెలలు పూర్తవుతున్నాయి. ఈ రాష్ట్రప్రభుత్వం దీని గురించి పట్టించుకోవడం లేదని చెప్పి ఎస్యూరెన్సు ఎయిచేసి ఇవ్వాలని కోరుతున్నాను.

ట్రాన్స్‌పోర్టు సర్వీసెస్ గురించి ఒక మాట చెప్పాలి. రూరల్ ఏరియాస్‌కి కారో బస్సులను వేశారు, ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. మొన్న పేపరో చూశాను. మంత్రులు కూడా చూసి వుంటారు అనుకుంటాను. ఆ బస్సులలో విధించే రేటు రైతులు ఇవ్వలేక లారీలలో తీసుకు పోతున్నారు. బస్సులు ఖాళీగా వస్తున్నాయి. ఇవి కేవలం నగుబాటుగా తయారయ్యాయి. ఇప్పటికైనా ఈ రేట్లు తగ్గించి ప్రజలకు అనుకూలంగా ఉండేటట్లు చేయాలని నేను కోరుకుంటున్నాను.

ప్రైవేటు డిగ్రీ కాలేజీలు పెట్టారు. వారు కేపిటేషన్ ఫీజు, ట్యూషను ఫీజు ప్రభుత్వ కాలేజీల కంటే కనీసం మూడు వంతులు ఎక్కువ వసూలు చేస్తున్నారు. కేపిటేషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు చెల్లించాలంటే కష్టం. ఈ కాలేజీలకు రికగ్నిషన్ తీసేస్తామని ఎడ్యుకేషన్ మినిష్టర్ గారన్నారు. కాని ఇంతవరకు వారు చేస్తారన్నది నిజం పెట్టకోలేదని మాధ్యమా మనవి చేస్తున్నాను. ఇటువంటి అనేక కార్యక్రమాలతో ఉన్న లోటుపాట్ల గురించి ఏమీ చెప్పకుండా కేవలం మీ గురించి చెప్పకుంటూ మీ భజన చేసుకుంటూ కాళ్లకు మీరే నమస్కారాలు చేసుకొని వెయ్యేళ్లు ఆయుస్సు అనుకోవడం బాగోలేదని గుర్తు చేస్తూ కొలపు తీసుకుంటున్నాను.

శ్రీ శ్రీనివాసరావు:— అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగాన్ని బలపరుస్తూ రాష్ట్రం ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం వాటిని పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తుందని ఆశిస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వము, కేంద్రప్రభుత్వము ఒక నిర్దిష్టమైన పాలసీని పద్ధతిని చెప్పేసాయి మనము అత్యవసరమైన వస్తువులను ప్రజానీకానికి పంపిణీ సిస్టమ్ ద్వారా అందిస్తామని, బది అందరూ అంగీకరించిన విషయమే. కిరోసిన్, డీసెల్ ఆయిల్‌ను సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేయడం గురించి ఆలోచిస్తామని ఇప్పటి మంత్రిగారు చెప్పినందుకు సంతోషం. సిమెంటును కూడా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా చేస్తే బాగుంటుంది. ప్రతి గ్రామానికి సప్లయిచేసేటట్లుగా ముఖ్యమైన పట్టణాలలోను, ప్రాంతాలలోను సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారి పాపులు పెట్టి వారి ద్వారా సప్లయిచేస్తే కరప్షన్, బ్లాక్ మార్కెటింగు అంతమవుతాయి. సిమెంటు బ్లాక్ మార్కెటులో దొరుకుతున్న దన్నది అందరికి తెలిసిన యథార్థమే 50 శాతం సప్లయి గురించి గవర్నమెంటు ఒక జి.వో కూడా తీసింది.యమ్. యల్. ఏ, తహసిల్దారు.ఇ.వో (ఇండస్ట్రీస్) అందులో వున్నారు. అందులో ఓ నిర్ణీతు రెవ్యూ అన్నారు. తహసిల్దారు ఇష్టము వచ్చినట్లు పర్మిట్లు ఇస్తున్నారు. అసలు అవసరము ఉన్నవారికి సిమెంటు పంపిణీ జరుగుతున్నదా లేదా అన్నది మాసి ఒక పొలిసీజరు లెయిడ్ డౌన్ చేసి ఈ కమిటీకి పవర్స్ ఇస్తే చాలా బాగుంటుంది. సిమెంటు దొరకక పోవడం వల్ల నమితుల లోను, జిల్లాపరిషత్తులలోను వర్క్సు దెబ్బతింటున్నాయి బ్రిడ్జిస్ కట్టలేక పోతున్నారు, ఫండ్సు యూజ్ చేసే పరిస్థితి లేదు. సైక్లోన్ వర్క్సుకి సిమెంటు పరిమితి లేకుండా చేసి పనులు జరిగేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను

విద్యుచ్ఛక్తి 30 శాతం కట్ అన్నారు అసలు కొన్ని రోజుల వరకు రోజుకు రెండు గంటలు కూడా కరెంట్ లేదు వచ్చినా ఎన్నో బ్రేక్స్ పంటలు పాడయిపోయాయి. 8 గంటలు ఇస్తున్నామని చెపుతున్నారు, కనీసం 8 గంటలైనా ఇస్తే వ్యవసాయదారులు, పారిశ్రామిక వారులు ఉపయోగించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను,

ఇళ్ళుకట్టించే కార్యక్రమంలో రు 400 ధాన్యం రూపేణా డబ్బు రూపేణా ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. చాలా చోట్ల కట్టారు కొద్దిగా డబ్బున్న వారు కట్టుకుంటే బాగున్నాయి చాలా వరకు పరిశీలన చేసిన తరువాత మన హౌసింగ్ కమిటీ పరిశీలన చేసి చాలా చోట్ల నివాసయోగ్యంగా లేవు ఈ రూ.400 సరిపోవు. కనీసం రు.1000 ఇస్తే వారు కప్పుకునా పెర్మనెంటు చేసుకొనే వసతి ఉంటుందని, అలా ఇమ్మని రికమెండు చేశారు. ఈ రు.400 ను రు.1000 కు పెంచి ఇస్తే శాశ్వతంగా నివాసయోగ్యంగా చేసుకోడానికి చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయం ఎవరూ ఎత్తలేదు. ప్రతి యం.యల్.ఏ ఇంటి ముందు కుంటివారు ముసలి వారు తమకు పెన్షన్ రాలేదని వచ్చి కూర్చుంటున్నారు. ఎందుకు నెల నెలా రావడం లేదో, లోపం ఎక్కడ ఉందో తెలియదు. అసలు ఫండ్సులేవా? ఒక్కొక్కసారి ఆరు నెలలకు ఇస్తున్నారట. ఈ పద్ధతి వల్ల వారికి చాలా ఇబ్బంది కలుగుతోంది వారికి మేలు చేయాలి

(Mr. Speaker in the Chair)

ఉపాధ్యాయుల సంగతి మీకు చెప్పవలసిన అవసరం లేదు, ప్రతళలేక బడిపంతులు అన్నారు. యన్.జీ.వోలు సమస్యలు పరిష్కారము చేసి వారికి జీతాలు పెంచారు. గవర్నరు గారి ప్రసంగములో ఎనామలీస్ పరిశీలన చేస్తే చిక్కులు వస్తాయని అన్నారు ఉపాధ్యాయుల గురించి ఈవేళ ప్రశ్న ఉంది, ఎడ్యుకేషన్ మినిష్టరు గారు లేరు, వారివి చాలా సౌమ్యమైన, న్యాయమైన కోర్కెలు.వాటిని అంగీకరించి యన్.జీ.వోలకు పరిష్కరించినట్లుగా చూడాలని ఉపాధ్యాయులు గౌరవప్రదమైన వృత్తి చేస్తున్నారని వారి సమస్యను పరిష్కారం చేస్తే బాగుంటుందని చెబుతు శెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, అసలు ఈ గవర్నరు గారి యొక్క ప్రసంగములో వాస్తవ సంగతులు కాని, ప్రధాన సమస్యలు గాని ప్రతిబింబించడము లేదు. మనము ప్రధానముగా ఆలోచించినట్లయితే 1972 తరువాత ఈనాడు దేశ వ్యాప్తముగా సాధారణ ఎన్నికలు జరిగినవి.

ఆ సాధారణ ఎన్నికలలో పరిధానమైంది అప్పుడు ఉన్న అత్యవసర పరిస్థితి ఆర్థిక సంక్షోభం ఆ ఎన్నికలలో ప్రతిబింబించడం జరిగింది, దాని పర్యవసానంగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెసును ప్రజలు ఓడించారు. జనతాపార్టీ పరిభుత్వాన్ని తెచ్చుకున్నారు. జనతా పార్టీ ఈ రెండున్నర సంవత్సరాలలో దేశంలోవున్న ప్రధాన సమస్యలను, ఆర్థిక సమస్యలను, నిరుద్యోగ సమస్యను, అవినీతినీ, ధరల పెరుగుదలనూ రైతులకు గిట్టుబాటు ధర,హరిజనులపై అత్యాచారాలూ, వీటన్నింటినీ పరిష్కరించలేకపోయింది. అంతకుముందు అధికారంలో ఉన్న బూర్జువా పార్టి అయిన కాంగ్రెసుపార్టీకి బదులుగా అనివార్య పరిస్థితులలో ప్రజలు మరొకబూర్జువా పార్టీని ఎన్నుకున్నారు. ఎందుకంటే దేశంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బలంగా లేకపోవడంవల్ల, వాళ్ళకు ఆల్టర్నేటివ్‌గా ప్రజలముందు లేకపోవడంవల్ల ప్రజలు ఒక బూర్జువా పార్టీని ఓడించి మరొక బూర్జువా పార్టీ పరిభుత్వాన్ని తెచ్చు

కున్నారు. తమ సమస్యలను పరిష్కరిస్తారనీ, దేశంలో ఉన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కారం చేస్తారనీ ప్రజలు ఆశించారు, ఆదేశాలు ఇచ్చారు. కాని వారి ఆశలు చివరకు నిరాశలయ్యాయి మళ్ళీ 1980 జనవరిలో మరొక బూర్జువాపార్టీ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం జరిగింది. కాని ఈనాడు మన ప్రభుత్వ పక్షానికి ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇది విజయం అని మీరు ఆశించకండి. ప్రజల ఆదేశాలను స్వీకరించండి. ప్రజలు మీకు ఆదేశాలు ఇచ్చారు ఈనాడు దేశ వ్యాప్తంగా నిరుద్యోగి సమస్య ఆర్థిక సంక్షోభం, ధరల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలు ఉన్నాయి. రైతుకు గిట్టుబాటు ధర లభించడంలేదు. దేశ వ్యాప్తంగా ఉన్న టువంటి ఈ ప్రధానమైన సమస్యలను మీరు పరిష్కారం చేయకుండా మేమింకా విజయ సంతోషంలో ఉన్నాం. మాకు ప్రజలు బ్రహ్మాండమైన ఓట్లు ఇచ్చారు, మేం 2.8 మెజారిటీ సంపాదించాం అంటే ఆ ప్రజలే మళ్ళీ మీకు గుణపాఠం నేర్పు తారని మీకు మనవిచేస్తున్నాను. దేశవ్యాప్తంగా వామ పక్ష ప్రజాతంత్ర శక్తులు బలంగా ఉన్న కేరళ పశ్చిమ బెంగాల్‌లాగా మీకు లేదే? ప్రజలు ఆల్టర్నేటివ్ ఆలోచించారు. ప్రజలు ఓటు ఇచ్చారు. ప్రజలు ఆదేశాలను మీరు స్వీకరించాలని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం భూసంస్కరణల సమస్యను పరిష్కారం చేస్తుందని మేం ఆశించాం. కాని గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా మాచిన భూసంస్కరణల ప్రస్తావనే లేదు ఈనాడు భూస్వాముల వద్దనుంచి లభించే 12లక్షల ఎకరాల భూముల విషయం కోర్టులలో వుంది. ఆ కోర్టుల విషయం ఏం చేద్దాం? ఎట్లా ఆర్డినెన్స్ ఇష్యూ చేయాలి? రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ క్రింద మన మన్నా ఆర్డినెన్స్ ఇష్యూచేసి కోర్టులకు వెళ్లకుండా చేసి, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా వాపసు తీసుకొనకపోతే లాభంలేదు. హరిజనులకు, బలహీన వర్గాల రైతులకూ భూములు వంచుతారనే ఆశించాం కాని ఆ ఆశలన్నీ నిరాశలై పోయాయి. భూస్వాముల భూములు మీరు తీసుకొనే పరిస్థితుల్లో లేరు. భూస్వాములు మీకు ఇచ్చే పరిస్థితిలో లేరు. ఎవరివి తీసుకొన్నారు 2 లక్షల ఎకరాలు? అమాయకులైన భూస్వాములు భూమిల్ని, పేద రైతుల భూముల్ని, చాకచక్యం లేని భూస్వాముల భూముల్ని మాత్రం తీసుకున్నారు. ఈనాడు వేల ఎకరాలు అన్యాక్రాంతం చేసారు. ఎవరు కలవారు ఉన్నారో, ఎవరు అధికార పక్షంలో ఎక్కువ సంఖ్యలో కూర్చున్నారో, వారి భూముల్ని మీరు లాక్కోలేదు. కాని ఇప్పుడు ఒక వదంతి మాత్రం రాష్ట్రం వ్యాప్తంగా వ్యాపించింది. నేను ప్రత్యేకంగా చెన్నారెడ్డి గారితో మనవిచేస్తున్నాను. అట్లాగే కేబినెట్ మంత్రులతో మనవి చేస్తున్నాను. ఇది భూస్వాములకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వం అనేది తెలుస్తుంది. మీరు భూస్వాముల భూములను రాబట్టడానికి ఏ చర్యలు తీసుకున్నా, రాజ్యాంగ పరమైన చర్యలు తీసుకొన్నా, నిష్పక్షపాత్మకమైన చర్యలు తీసుకొన్నా, మీరు ఏ మార్పులు తలపెట్టినా కమ్యూనిస్టు పార్టీ మీ వెనకాలే ఉంటుందని నేను మీకు హామీ ఇస్తున్నాను. కారణం, మీరు చర్యలు తీసుకొంటారా? తీసుకోరని మాకు తెలుసు. ఎందుకంటే మీది భూస్వాములున్న ప్రభుత్వం; పెట్టుబడిదారీ పద్ధతిలో దేశాన్ని

పరిపాలించే ప్రభుత్వం. కాబట్టి మీరు ఎన్ని ఆశలు పెట్టినా, ఎన్ని వాగ్దానాలు చేసినా మీరు అమలుజరపరని మాకు తెలుసు. ఈనాడు ప్రజలు విద్యావంతులు కాకపోయినా మనదేశంలో ఒక సాంప్రదాయం ఏర్పడింది. మన ప్రజలు చాలా తెలివితేటలున్నవాళ్లు, చాలా చైతన్యవంతులు. అందుకే వాళ్ళు ఏ ప్రభుత్వమైనా సరిగా పనిచేయనట్లయితే, ఏ బూర్జువా ప్రభుత్వమైనా సరిగా పనిచేయనట్లయితే ఆ ప్రభుత్వాలను తీసివేసి, వామపక్ష ప్రజాతంత్ర శక్తులను తీసుకువచ్చే శక్తి సామర్థ్యాలు ఈ భారతదేశ ప్రజలకు ఉన్నాయని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. ఇది మీరు గమనించి నిర్మాణాత్మకమైన, క్రియాశీలకమైన చర్యలు తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను. ఈనాడు ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి అధ్యక్షా, కాని మీ ఆదేశాల ప్రకారం నేను విరమించుకొంటున్నాను.

(శ్రీ ఎ. లక్ష్మినారాయణ (మిర్యాలగూడ) :—అధ్యక్షా, వ్యవధి చాలా తక్కువ కేటాయిస్తున్నందువల్ల నేను మిగతా సమస్యలలోకి పోకుండా ప్రస్తుతం మేము బాధపడుతున్నటువంటి విషయం గురించి చెబుతాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో శాంతిభద్రతలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అందుకు సంతోషిస్తున్నామని కూడా అన్నారు. కాని మిర్యాలగూడా, హుజూర్‌నగర్ తాలూకాలో చూస్తే పరిస్థితులు అట్లా లేవు. వాస్తవాలను మాత్రం మనం చెప్పుకొని దానిని నివారించడానికి మనం ప్రయత్నించాలే తప్ప ఉన్న దానిని ఎక్కువ అంచనావేసో, తక్కువ అంచనా వేసో చెప్పుకోవడంకాదు. వాస్తవంగా మిర్యాలగూడాలో వేంపాడు, జంగన్న గూడెం అనే గ్రామాలలో రామాంజరెడ్డి అనే దేశ్‌ముఖ్‌లు ఉన్నారు. ఆ దేశ్‌ముఖ్‌లు దాదాపు 80 మంది కౌలుదార్లను భూములనుంచి బేదఖలుచేసి, 88-ఇ క్రింద పట్టాలు వచ్చిన భూములన్నింటినీకూడా లాగేసుకొని, ఇతరుల పేరుతో మొన్న వారు ఈ భూ సంస్కరణల లిస్టులో వ్రాసి, దాదాపు 900 ఎకరాల భూమిని భౌతికంగా లేనటువంటి మనుషుల పేర్లతోపెట్టి ఆ భూములన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. ఆ రకంగా 900 ఎకరాల భూమి ఈ నాటికి వారి స్వాధీనంలో ఉంది. అవన్నీ కూడా పెసెంట్స్‌నుంచి లాక్కున్న భూములే. ఆ విషయాలన్నీ లెక్కలతో సహా ప్రజలు ఇచ్చిన మెమొరెండంలో ఉన్నాయి. ఈ విషయాలను కలెక్టరుగారికి, ప్రభుత్వానికి తెలిపినందుకు గాను అక్కడి రైతు సంఘ కార్యకర్తను ఎన్నికలకు ముందుగా వారు జీపులో వెంటాడి పట్టుకొని, ఆ కార్యకర్త కాళ్లూచేతులూ విరగ్గొట్టి ఎక్కడో చేలదగ్గర చచ్చిపోయాడని చెప్పి పారవేసారు. ఆ కార్యకర్త ఇప్పటికీ హాస్పిటల్లో ఉన్నాడు. అందుకు ఆ జమిందార్లను తాత్కాలికంగా అరెస్టు చేసామన్నారు, కాని అప్పటికప్పుడే వారు బెయిల్ మీద విడుదల కావడం జరిగింది. అంతటితో ఆగలేదు. దాని తరువాత ఆ జమిందారుగారు అక్కడ ఉన్న పాపిరెడ్డి అనే వేద రైతు ఇంటిని తాము, తమ గుండాలు ప్రత్యక్షంగా ఉండి తగలబెట్టారు. అప్పుడు ఆ గ్రామంలో పోలీసువారు కావలాలో ఉన్నారు. కాని వారు చూస్తు ఉన్నారే కాని, దానిని నివారించడానికి మాత్రం ప్రయత్నించలేదు. ఆ సందర్భంలో ప్రజలు దాని నివారణకోసం బయలుదేరి వస్తే, రెండు గొర్రెలు పోయాయని

జమిందారు గారు దరఖాస్తు ఇస్తే 20 మంది రైతులను పోలీసు స్టేషనులో చిత్ర హింసలపాలు చేసారు. నాన్‌బెయిలెబుల్ కేసు పెట్టి వారిని హింసించడం జరిగింది. జమీందారు ఇల్లు తగలబెట్టినప్పటికి ఏమీ లేదు. అదే విధంగా తమకు 38–ఇ క్రింద వచ్చిన పట్టా భూములనుకూడా జమీందారు తప్పుడు మార్గాలలో మరొకరి పేరుతోటి లాక్కున్నప్పటికి కూడా పోలీసు వాళ్లు సహాయపడ్డారు. చివరికి జరిగింది ఏమిటంటే దానికి నాయకుడుగా ఉండి పని చేసిన రైతు సంఘ కార్యకర్త ఈనాడు కాళ్లూ చేతులూ విరిగి హాస్పిటల్లో మ్రగ్గుతున్నాడు ఆ పరిస్థితులను మాత్రం చూడడం లేదు. జమిందారు వైపే ఈ పోలీసు మద్దతు ఉంది. అదే విధంగా 20వ తారీకునాడు, రామన్నపేటలో ఎన్నికలు అయిపోయిన తరువాత మా జిల్లా కమిటీ మెంబరు రంగారెడ్డి గారి పశువుల చావిడిని మధ్యరాత్రి 80 మంది గుండాలు తగుల బెట్టారు. ఆ పశువుల చావడిలో బొగాకు బేరన్లు, పశువులు, పాడిగేదెలు ఉన్నాయి. ఆ రకంగా పశువులు కూడా తగలబడిపోయాయి. గడ్డిలేని ఈ రోజులలో 45 మోపులుగల గడ్డివాము 15, 20 వేల ఆస్తిధ్వంసం ఐపోయింది. దీనిమీద ఫలానా వాళ్ళు తగలబెట్టారని చెప్పి డిపార్టుమెంటు వారికి, ఐ.జి.పి కి కూడా అప్లికేషన్సు ఇవ్వడం జరిగింది.

1-20 p. m.

పేపరులో యివ్వడం జరిగింది. దరఖాస్తులు యిచ్చుకోవడం జరిగింది. అఖిల పక్ష కమిటీగా వెళ్లి విచారించడం జరిగింది. కాంగ్రెస్ పెద్దలే కొందరు యిది చాల దుర్మార్గం అని నా ముందే చెప్పారు. కాంగ్రెస్ ఐ వారే రంగారెడ్డిగారికి వ్యతిరేకంగా పంచాయితీ ఎన్నికలు అలాగే ఈ విధంగా చేశారని, యిది చాల దుర్మార్గం అని నాముందరే చాల విచారాన్ని వెలిబుచ్చారు. కాని యింతవరకు పోలీసు కేసు పెట్టడం గాని, నిందితులను అరెస్టు చేయడం గాని లేదు. ఆ నిందితులందరు హైదరాబాద్‌లో మంత్రుల యిళ్ల వెంబడి తిరుగుతూ ఉన్నారు. ఇంత దారుణంగా జరుగుతూ ఉంటే పౌరహక్కులు ఉన్నాయంటే ఎట్లా నమ్మాలో తెలియడం లేదు. మిరియాలగూడెం కోర్టులో ఒన్నూరి వెంకటేశ్వర్లు అనే యువకుడు బజారులో పోతుంటే కొడితే రక్త పాతం అయితే మా కార్యకర్త రంగారెడ్డిగారే సి.ఐ.కి ఒప్పు జెప్పి రిపోర్టు యివ్వడం కోసం వెడితే తీసుకపోయి తలుపులు బిగించి రంగారెడ్డినే వివరీతంగా బాదడం జరిగింది. ఈ విషయాన్ని డి.ఐ.జి.కి వి.వి.పి.కి. తెలుపడం జరిగింది. కాని ఈ నాటి వరకు క్రూరంగా హింసించిన ఆ సి ఐ మీద యాక్షన్ తీసుకున్నారు అంటే లేదు. మిర్యాలగూడెం తాలూకాలో ఆరుగురి యిళ్లు దోచుకున్న విషయాలు ఉన్నాయి. దొంగతనాలు జరుగుతున్నాయి. నక్సలైట్స్ చేశారో, ఎవరు చేశారో తెలియడం లేదు. దీనిని ఆధారం చేసుకొని వాస్తవ గా దొంగలను పట్టుకొని శిక్షించడం పోయి దొంగలని అనుమానం ఉన్నప్పటికి వారి మీద కేసులు పెట్టకుండా ఎన్నికలలో పని చేసిన మా కార్యకర్తలు, శాఖా కార్యదర్శులను అనుమానిస్తున్నారు. మిరియాలగూడెం తాలూకాలో పంచాయితి ప్రెసిడెంట్ హరిజనుడు ఉన్నాడు. 20 ఏళ్లనుంచి ఆ గ్రామానికి ప్రెసిడెంట్‌గా ఉన్న అయనను నీవు దొంగవు అని తీసుకవచ్చి లాకప్‌లో పెట్టారు. ఆ తాలూకాలో కాకుండా మరొక తాలూకా

స్టేషన్‌లో పెట్టారు. నేను వెళ్లి యిదేమయ్యా అంటే విచారణ కోసం తెచ్చాం అన్నారు. మా వాళ్లు దొంగతనం చేసే వారా అంటే కాదు అంటూ చిత్రహింసపు పెట్టి ఆనక విడిచిపెట్టిన తరువాత విడిచిపెట్టాము అంటే పౌర హక్కులు ఉన్నాయ్యా? మార్క్సిస్ట్ పార్టీకి దొంగతనం చేసే అలవాటు ఉన్నదని ఈ ప్రభుత్వం అనుమానిస్తున్నదా అని ఆలోచించవలసి ఉన్నది. ఈ విధంగా పౌర హక్కులు రోజురోజుకు నశించి పోతున్నాయి. పోలీసులు తమ రాజ్యం వచ్చినట్లుగా అర్థం చేసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం తమ విజయంగా అర్థం చేసుకొని ఏమి చేసినా చెల్లిపోతున్నది అనుకుంటున్నారు. మిరియాలగూడెం తాలూకాలో యువకులను దెబ్బలు కొడితే దెబ్బలు తిన్నవారు నాకు వచ్చి చెపితే యింత లోవల ఎస్.ఐ.మీ ఎమ్.ఎల్.ఎ.కు చూపించారా అని తిట్టుకుంటూ వెడుతున్నారు. నేను బయటకు వెళ్లి ఏమి తిడుతున్నారు అంటే వినకుండా వెళ్లిపోయారు. పోలీసుల యొక్క నిర్బంధ విధానం ఎలా వున్నదో రోజురోజుకు పౌర హక్కులు ఎలా నశిస్తున్నాయో వాస్తవాన్ని చూడాలి. మిరియాలగూడెం తాలూకాలో సి.ఐ.ని. వెంటనే అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయాలి. ఏ కారణం లేకుండా ఆ జిల్లాలో యువజన నాయకుడిని పోలీసు స్టేషన్‌లో పెట్టి చిత్రహింస పాలు చేసినందుకు విచారించాలి అని అధ్యక్షుల వారి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—అధ్యక్షా, గవర్నరుగారి పరిసంగాన్ని బలపరుస్తూ కొన్ని మాటలు చెపుతున్నాను. పరిపక్ష సభ్యులు చేసినటువంటి విమర్శను చూసినట్లయితే వారు ఏదో ఆవేశంతో, ఆవేదనతో కొంత విమర్శ జరిపారు. ఈ పరిసంగాన్ని ఎవరైనా చూసినట్లయితే ఈ దేశం పరిగతి రస్తాలో పోతున్నదా లేదా అని యోచన చేసినట్లయితే వారు చేసిన నిందారోపణలకు ఏ మాత్రం అవకాశం లేదు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ విషయం తీసుకొన్నట్లయితే గత వెంగళరావుగారి ప్రభుత్వంలో విస్మరించి పనికి ఆహారం పథకాన్ని మూల పడవేసి ప్రజలకు ఏ మాత్రం సహాయం చేయకపోతే మనం రాష్ట్రంలో డాక్టర్. చెన్నారెడ్డిగారి నాయకత్వంలో పంచాయితిరాజ్ మంత్రి భాగారెడ్డిగారి ఆధ్వర్యంలో ఎన్నో రకాల కార్యక్రమం చేపట్టినది. రోడ్స్ వేసినది. బావులు తవ్వించినది. స్కూల్ బిల్డింగ్స్ కట్టించినది. గ్రామానికి పట్టణానికి లింక్ ఏర్పాటు చేసే దానికి అవకాశం ఏర్పడింది. పల్లెటూరి ప్రజలు పట్టణానికి వస్తున్నారు. వచ్చి కార్యక్రమాలు చూసుకొని వెడుతున్నారు. అది విస్మరించితే లాభం లేదు. శాంతి భద్రతలు లేవని, అరాచకాలు జరుగుతున్నాయని నిందారోపణలు చేస్తున్నారు యు.పి.లో నారాయణపురంలో జరిగిన అన్యాయం గురించి పార్లమెంట్ సభ్యుడు సంజయ్ గాంధి చెపితే ముఖ్యమంత్రిగారు ఆరోపణ చేశారు. ఇందిరాగాంధిగారు వెళ్లి చూస్తే అది లేదని ఆరోపణ చేశారు. వారు వెళ్లి ప్రజల బాధలను చూసిన తరువాత కూడ ఏమి లేదని జనతా ప్రభుత్వం మెప్పు పొందుతున్నారు. ఏమి లేదని చెప్పడం నిజంగా అర్థ రహితమైనది. ట్రిబ్ ఏజ్ పెన్షన్స్ గురించి చాల మంది దరఖాస్తులు చేసినారు. వారి అప్లికేషన్లు అన్నీ సిద్ధంగా ఉన్నప్పటికి కూడ ప్రభుత్వం కొంతవరకు చర్య తీసుకోకుండా ఉన్నందు

re : (1) Programme For Election Of The Deputy Speaker.

వల్ల ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయంలో బాధ పడుతున్నారు. పేద వారికి మునలి వారికి, అనాధలకు ఎలాంటి అవకాశం లేనటువంటి వారికి స్పెషల్ బడ్జెట్ ఓల్డ్ పెన్షన్స్ కింద కేటాయింపు చేస్తే బాగా ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను చాల విచిత్రమైన విషయం ఏమంటే ప్రకృతి వికృతంగా ఏదో తుఫాను వస్తున్నది. తుఫానురాగానే దేశంలో ఉన్న కలెక్టర్స్, తాసిల్దార్లను అక్కడికి తీసుకుపోతున్నారు. వారి సమయాన్ని రిసోర్సెస్ తీసుకువెళ్లి మంచి పని చేస్తున్నారు. చేయకూడదని కాదు. రొటీన్‌గా సైక్లోన్ వస్తున్నది. కాబట్టి సైక్లోన్ బోర్డు శాశ్వతంగా ఏర్పరచి, స్టాఫ్ వేసి ఎక్కడైనా ఏదైనా వస్తే వారు వెళ్లి చూసుకుంటే బాగా ఉంటుంది. ప్రతి జిల్లాలోని తాసిల్దార్లు, కలెక్టర్లు ఆర్. డి. ఓలు రిసోర్సెస్ స్పెషల్ కంటిన్జెన్సీ, పోలీసు అన్నీ వెళ్లి అక్కడ పని చేయడం మూలంగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడిపోతాయి కాబట్టి ప్రకృతి వికృతంగా మారడం మామూలుగా జరుగుతుంది కాబట్టి సైక్లోన్ బోర్డు లేకపోతే సైక్లోన్ అడ్మినిస్ట్రేషన్ పెట్టుకున్నట్లయితే బాగా ఉంటుంది.

ANNOUNCEMENT

re: (1) Resignation of Sri K. Prabhakar Reddy from the Office of the Deputy Speaker.

Mr. Speaker:—I have to make announcements. I have received the following letter from Sri. K. Prabhakar Reddy:

"In accordance with the provisions under Art. 179-B of the Constitution of India, I hereby submit my resignation to the Office of the Deputy Speaker.."

I received this letter stating that he has resigned from the office of the Deputy Speaker.

Sri K. Govinda Rao: —On what grounds ?

Mr. Speaker:—There are no grounds. I have also accepted his resignation.

(2) Programme for Election of the Deputy Speaker.

Mr. Speaker:—"I am to announce to the House that under Rule 8 of the Rules of Procedure and Conduct of Business inthe Andhra Pradesh Legislative Assembly, the election of the Deputy Speaker will held on Thursday, the 21st February, 1980. The nomination papers for the election of Deputy Speaker shall be delivered to the Secretary at any time between 10.30 A.M. and 5 P.M. on Wednesday the 20th February,1980 either by the proposer or the candidate nominated."

re: (3) Joining Three Members in Congress (I) Party and Resignation of one member from Janata Party

Mr. Speaker "I am also to announce to the House that I have letters from Sri D. Muniswamy, Sri M. Venkateswara Rao and received Sri P.V.S. Rama Rao M.L.As. informing me that they have joined the Congress-I Legislature Party.

I have also received letters from the Leader of the Congress- I Legislature Party informing me that Sri D. Muniswamy, Sri M.Venkateswara Rao and Sri P.V.S. Rama Rao, M.L.As. have been admitted into the Congress-I Legislature Party."

"I am also to announce to the House that I have received a letter from Sri M. B. Parankusam, M. L. A., informing that he has resigned from the Janata Legislature Party and he would sit as an independent Member in the Assembly".

(Pause)

The House now stands adjourned to meet again at 8-30 a.m. on the 18th February, 1980.

(The House then adjourned till 8.30 a.m. On 18th February, 1980.)

CONTENTS—(Contd.) PAGES

Statement by the Minister for Labour:

re: Declaration of 16th February, 1980 as a Paid Holiday to the Factories and Establishments. .. 180

Motion of Thanks to the Governor's Address—(Continued) .. 180

Announcements:

re: (1) Resignation of Sri K. Prabhakar Reddy, from the Office of the Deputy Speaker. .. 208

re: (2) Programme for Election of the Deputy Speaker. .. 208

re: (3) Joining of Three Members in Congress (I) Party and resignation of One Member from Janata Party. .. 209